అనుదినం... జనస్వరం
సమగ్ర తెలుగు దినపత్రిక
నవతెలంగాణ 9 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ప్రత్యేక సంచిక శనివారం/31/ఆగస్టు/2024/16 పేజీలు

ప్రగతి బాటలో మెతుకు సీమ

ఉమ్మడి మెదక్ జిల్లా ఒకప్పుడు 'మెతుకు సీమ మెదక్'గా పిలవబడేది. ఎంతో ఘనమైన చరిత్ర కల్గిన మెదక్ ఉమ్మడి జిల్లా నిజాం పాలనలో సుభాగా ఉన్నది. కాలక్రమేనా అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా 1948లో నిజాం సంస్థానం రద్దైంది. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో అంతర్భాగంగా కొనసాగింది. 1956లో ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాగా ఏర్పడింది. తొలుత శాతవాహనుల తర్వాత మహిషా రాజవంశం ఆధీనంలో ఉంది. 383 సంవత్సరాల పాటు పద్దెనిమిది మంది పాలకులు ఈ జిల్లాను పాలించారు. అనేక మంది పాలకుల పరిపాలనను చవిచూసిన మెదక్ ఉమ్మడి జిల్లా నాటి వీర తెలంగాణ విప్లవ సాయుధ రైతాంగ పోరాటంతో పాటు తెలంగాణ అస్తిత్వ ఉద్యమ ప్రస్తానంలోనూ తమదైన పాత్ర పోషించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర అన్యాయానికి గురైన తెలంగాణ పరగణలో మెతుకు సీమ మెదక్ సైతం తీవ్ర అన్యాయానికి గురైంది. మంజీరా లాంటి జీవనదులున్నా సాగునీటి వనరులు సద్వినియోగంలోకి రాలేదు. సకల వృత్తుల సహస్ర చిహ్నంగా ఉన్న మెదక్ జిల్లాలో వృత్తులన్నీ కూనరిల్లే పరిస్థితులు దాపురించాయి. తలాపున ఉన్న సింగూర్ జలాలను హైదరాబాద్ పట్నానికి తరలించేకుపోయి మెదక్ జిల్లా పల్లెల్ని తాగునీటి ఎద్దడికి గురి చేసిన పరిస్థితిని చూసింది. తాగు, సాగు నీరే కాదు ఇతర అన్ని రంగాల్లోనూ ఆశించిన ప్రగతి సాధించకపోవడంతో ఈ ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాలు పురుడుపోసుకున్నాయి. ముఖ్యంగా మెతుకు సీమ మెదక్ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సీపీఎం సుదీర్ఘ పాదయాత్ర సాగించింది. అలాగే ఇతర వామపక్ష, సామాజిక, అభ్యుదయ ఉద్యమాలు సైతం ఉవ్వెన సాగాయి. పోరాటాల ఫలితంగా మెదక్ జిల్లాలో తొలినాళ్లల్లో భారీ పరిశ్రమలు నెలకొల్పారు. బీహెచ్ఈఎల్, ఒడీఎఫ్, బీడీఎల్ వంటి భారీ ప్రభుత్వ రంగ సంస్థలు రావడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి. మెదక్ జిల్లా పారిశ్రామిక రంగంలో పురోగమిస్తూ వచ్చింది. పాలకులు తెచ్చిన ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకృత ఆర్థిక విధానాల ప్రభావంతో ప్రభుత్వ రంగ సంస్థలు కుప్పకూలిపోయాయి. దీంతో మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాది మంది ఉద్యోగ, ఉపాధికి భద్రతలేకుండా పోయింది. ప్రభుత్వ రంగ సంస్థలు బలహీన పడిన నేపథ్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో వేల సంఖ్యలో ప్రయివేట్ పరిశ్రమలు వచ్చాయి. జిల్లాల విభజన తర్వాత సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాలు ఏర్పడ్డాయి. సంగారెడ్డి జిల్లాలో జిల్లాలో 2536, సిద్దిపేట జిల్లాలో 646, మెదక్ జిల్లాలో 560 భారీ, మధ్యతరహా పరిశ్రమలొచ్చాయి. లక్షలాది మంది కార్మిక వర్గం లక్షల కోట్ల విలువ చేసే సంపదను సృష్టిస్తున్నారు. అయితే పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న మూడు జిల్లాల్లోనూ కనీస వేతనాల్లేక కార్మిక వర్గం ఇబ్బంది పడుతుంది. కాలుష్యం వల్ల ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారుతోంది. నిమ్జ్ పేరిట వేల ఎకరాల్ని సేకరించి పరిశ్రమలకు అప్పజెప్పే ప్రక్రియ కొనసాగుతుంది. తాజాగా కేంద్రం జహీరాబాద్ ప్రాంతంలో ఫార్మా సిటీని నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర

16లో..





పత్రికా రంగంలో నవతెలంగాణ ప్రత్యేక ఒరవడి



పత్రికా రంగంలో ప్రత్యేక ఒరవడి తో నవతెలంగాణ ప్రజల తరపున పనిచేస్తుంది. వ్యాపార ప్రయోజనాల కోసం పత్రికలు పెట్టి లాభాలతో నడిపే యాజమా న్యాలున్న పత్రికలు అనేకం ఉన్నాయి. యాజమా న్యం అనేది లేకుండా అంకిత భావంతో పనిచేసే సిబ్బంది, విలేకర్ల వ్యవస్థ కల్గిన నవతెలంగాణ కేవలం ప్రజల ప్రయోజనాల కోసం పత్రికను నడుపుతు న్నారు. ఖరీదైన వ్యాపార ప్రకటనలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వాల ప్రయోజనాలకు అనుకూలంగా నడుస్తున్న పత్రికలతో పోటీ పడి నవతెలంగాణ ప్రజల సహకారంతోనే నడవడం గొప్ప విషయం. కార్మికులు, రైతులు, సామాజిక తరగతులు, వృత్తిదారుల గొంతుకగా వార్తలు రాస్తుంది. సమాజం పట్ల శాస్త్రీయమైన దృక్పథం కల్గిన నవతెలంగాణ లాభాపేక్ష లేకుండా అట్టడుగు వర్గాల కోసమే పనిచేయడం కత్తిమీది సాములాంటిదే. అయినా నిబద్ధత కల్గిన సిబ్బంది, విలేకర్లు కష్టపడి పత్రికను ముందుకు నడుపుతున్నారు. 9వ వార్షికోవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు.

అతిమేల మాణిక్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

ప్రజల పక్షాన అక్షర పోరాటం



నవతెలంగాణ దిన పత్రిక ప్రజల పక్షాన అక్షర పోరాటం చేస్తుంది. పత్రికల కర్తవ్యం వ్యాపార ప్రకటనలు, పాలకులు, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం వార్తల్ని వండి వార్చడం కాదు. మెజార్టీ ప్రజల సమస్యల్ని వెలికి తీయడం, వాటి పరిష్కారం కోసం పోరాటేలా ప్రజల్ని చైతన్యం చేయాలి. అలాంటి పాత్రను నవతెలంగాణ పోషిస్తుంది. కార్మికులు, మహిళలు శ్రమ దోపిడికి గురవుతున్న పరిస్థితి ఉంది. వారి సమస్యలపై ప్రత్యేక దృష్టితో వార్తలు రాయడం, సంఘాలు చేసే పోరాటాల్ని బలపర్చేలా కథనాలు ఇవ్వడంలో మంచి కృషి చేస్తుంది. పత్రికా రంగంలో ప్రజాశక్తికి ప్రత్యేక స్థానముంది. అదే నిబద్ధతతో నవతెలంగాణ కొనసాగుతుంది. మహిళలు, శ్రామికుల తరపున గొంతుకై పనిచేస్తూ 9వ వార్షికోత్సవం జరుపుకుంటుంటున్న సందర్భంగా పత్రిక నిర్వహణ బాధ్యతలు చూస్తున్న వాళ్లందరికీ శుభాకాంక్షలు. మరింత మెరుగైన పత్రికగా అభివృద్ధి చెందుతూ పాఠకులకు మరింత చేరువ కావాలని ఆశిస్తున్న.

నర్సమ్మ, సీఐటీయూ జిల్లా కోశాధికారి, మెదక్

పేదల పక్షాన ప్రశ్నించే ఏకైన పత్రిక నవతెలంగాణ



అట్టడుగు పేదల హక్కుల సాధన కోసం పాలకుల్ని ప్రశించే ఏకైన పత్రిక నవతెలంగాణ మాత్రమే. సమాజంలో కార్పొరేట్ శక్తుల చేతుల్లో మీడియా చిక్కుకున్న నేపథ్యంలో పేదలు, కష్టజీవులు, కార్మికులు, రైతులు, మహిళలు, దళితులు, గిరిజనులు, మైనార్టీల కన్నీళ్లను పట్టించుకోని పరిస్థితులున్న సందర్భంలో 'కారు చీకట్లో క్రాంతి దీపం'లా నవతెలంగాణ సమాజ హితం కోసం వార్తలు, కథనాలు, విశ్లేషణలు అందిస్తుంది. పేదలు, శ్రామిక ప్రజల హక్కులను కాలరాస్తున్న పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతోంది. పాలకులు, కార్పొరేట్ శక్తులు అనుసరిస్తున్న ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, సరళీకరణ విధానాల్లోని డొల్ల తనాన్ని నవతెలంగాణ ఎలుగెత్తి చాటింది. ప్రపంచ బ్యాంకు ముప్పును ఏనాడో గుర్తెరిగి అప్పటి పాలకుల్ని హెచ్చరించింది. రాష్ట్రంలో మళ్లీ ప్రపంచ బ్యాంకు కాలుమోపేందుకు ప్రయత్నిస్తున్న ప్రమాదాన్ని కూడా నవతెలంగాణ ముందే హెచ్చరించింది. సమ సమాజం లక్ష్యంగా మీడియా రంగంలో శక్తివంచన లేకుండా కష్టపడుతూ పత్రికను నడుపుతున్న యాజమాన్యం, సిబ్బంది, విలేకర్లకు 9వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

రాళ్లబండి శశిధర్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, సిద్దిపేట

పోరాటాల వారధి నవతెలంగాణ



రోజువారి వార్తలు, కథనాల ద్వారా ప్రజా పోరాటాలకు వారధిగా నవతెలంగాణ పని చేస్తుంది. అన్ని పత్రికల కంటే నవతెలంగాణలో వచ్చే వార్తలు, కథనాలు, ఎడిటోరియల్స్, ప్రత్యేక శీర్షికలు, ఆర్టికల్స్ సమగ్ర సమాచరంలో ఉంటాయి. పత్రికను చదవడం ద్వారా సమాజం పట్ల సమగ్రమైన దృక్పథం ఏర్పడుతుంది. పేదలు, సామాజిక వర్గాలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక వివక్ష, దోపిడికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టితో వార్తల్ని రాస్తుంది. అట్టడుగు వర్గాల గొంతుకై నినదిస్తుంది. ప్రభుత్వంలో ఎవరున్నా ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తే వాటిని ప్రజల్లో ఎండగట్టడమే కాకుండా నిర్దిష్టమైన, నిర్మాణాత్మకమైన సూచనలు, సలహాలను కూడా వార్తల్లో అందిస్తుంది. 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ సిబ్బంది, విలేకర్లకు శుభాకాంక్షలు

కదారి నాగరాజు, సీపీఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, మెదక్

మంజీరా సిగలో జీవ వైవిధ్యం

- మంజీరా అభయారణ్యంకు 'రాం సార్' గుర్తింపు
- తొమ్మిది దీవులతో 550 ఎకరాల్లో విస్తరణ
- 300 రకాల పక్షులు...160 రకాల ఇతర జీవులు
- ప్రపంచ స్థాయి గుర్తింపు...పర్యాటక శోభ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జీవ వైవిధ్యం అనే పదాన్ని 1988లో అమెరికన్ శాస్త్రవేత్త ఎడ్వర్డ్ ఓ.విల్సన్ మొదటి సారి ప్రయోగించారు. ఈ పదం మొక్కలు, జంతువులు, శిలింధ్రాలు, సూక్ష్మజీవులు అలాగే పర్యావరణ పరస్పర చర్యలతో సహా గ్రహం మీద ఉన్న వివిద రకాల జీవ రూపాలను సూచిస్తుంది. జీవ వైవిధ్యాన్ని భూమిపై ఉన్న జీవ సంపదగా నిర్వచించవచ్చు. జీవ వైవిధ్యాన్ని పర్యావరణ వ్యవస్థలోని జాతుల సంఖ్య ద్వారా కొలుస్తారు. ప్రతి జాతి జనాబాలో జన్యు వైవిధ్యాన్ని అంచనా వేయడం ద్వారా వివిద వాతావరణాలలో జాతుల పంపిణీన అంచనా ద్వారా కూడా కొలుస్తారు. భారత దేశంలో 2011లో నగోయా ప్రోటోకాల్పై సంతకం చేసి హైదరబాద్‌లో జరిగిన జదీణకి 11వ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ సీఓపీ అక్టోబర్ 2012లో దానిని ఆమోదించింది. బయోలాజికల్ డైవర్సిటీ యాక్ట్, 2002, జదీణ అమలు కోసం భారతదేశ దేశీయ చట్టంగా పనిచేస్తుంది. ఇండియా 3287263 చదరపు కీలో మీటర్ల వైశాల్యంతో ప్రపంచంలో ఏడవ అతిపెద్ద దేశం. దేశంలో 89451 జాతులున్నాయి. 49129 వృక్షజాతులున్నాయి. జీవ సంపద పుష్కలంగా వైవిధ్యంగా ఉన్న దేశాల్లో ఇండియా ఒకటి. భిన్న వాతావరణ పరిస్థితులు, పర్యావరణ అనుకూలతలు కల్గిన రకరకాల వృక్ష, జంతు జాతులతో గొప్ప జీవ వైవిధ్య కేంద్రంగా నిలిచింది. భూమిపై ఉన్న జీవ సంపద సంక్లిష్టం, వైవిధ్యభరితం, ఆ జీవ జాతుల మధ్య ప్రత్యేకతలను తెలియజేసేదే జీవ వైవిధ్యం. భౌమ, జలావరణ వ్యవస్థల్లోని సమస్త జీవజాతుల మధ్య జన్యు పరమైన జాతి సంబంధిత, ఆవరణ వ్యవస్థల తీరుల్లో ఉన్న తేడాలను జీవవైవిధ్యం అంటారు. అలాంటి జీవ వైవిధ్య కేంద్రంగా సింగూరు ప్రత్యేకతను చాటుకుంది.

పర్యావరణం స్థిరంగా ఉండాలంటే, జీవ వైవిధ్యం అధికంగా ఉండాలి. వైవిధ్యభరితమైన పర్యావరణం మరింత స్థిరంగా ఉంటుంది. వాతావరణ మార్పుల వల్ల జీవ వైవిధ్యంపై అనేక దుష్పరిమాణాలు కలుగుతాయి. ఎన్నో శాస్త్రీయ నివేదికలు ఈ విషయాల్ని నివేదించాయి. కంటికి కనిపించని బ్యాక్టీరియా నుంచి ఆకాశాన్ని అందుకునే ఎత్తైన చెట్ల వరకు, అగాధాలతో అనాయాసంగా నివసించే సముద్ర జీవుల నుండి అలవోకగా ఆకాశంలో ఎగిరే పక్షుల వరకు భూమి కొట్ల కొద్ది జీవజాతులకు నిలయం. నిత్యం కనుగొనబడే జీవజాతులు, వాటి శాస్త్రీయ వర్గీకరణ కారణంగా ఖచ్చితమైన సంఖ్య ఇప్పటికీ అనిశ్చితంగా ఉన్నది. అయినప్పటికీ అధికారికంగా 17 కోట్ల జాతులను మాత్రమే గుర్తించారు. యాభై నుంచి మూడు వందల కోట్ల జీవజాతులు ఉండవచ్చు. కోట్లాది జాతుల్లో కొన్ని అంతరించిపోయాయి. భూగ్రహంపై జీవవైవిధ్యం ముప్పులో ఉండటానికి ప్రధాన కారణం దానిపైనే అధికంగా ఆధారపడే జీవి మనిషి కావ డం విశేషం. జీవవై విధ్యం మానవ శ్రేయస్సు, జీవనోపాధికి చాలా అవసరం. ఎందుకంటే ఇది అసలు జీవపు ఉనికికే ఆలంబన. కానీ..! జీవుల సహజ నివాస స్థలాల నష్టం, కాలుష్యం, వ్యవసాయం, వేటాడటం, ఆక్రమణ జాతులు, పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ కారణంగా వృక్ష, జంతు జాతులు అంతరించిపోయే ప్రమాదం పెరుగుతునే ఉంది.

గత కొన్ని సంవత్సరాలలో జనాభా పెరుగుదలతో పాటు విపరీతంగా అనిశ్చితంగా పెరిగిన ఉత్పత్తి, వినియోగ విధానాలు జీవనరులకు వినియోగాన్ని పెంచాయి. దీని వల్ల జీవవైవిధ్యం నాటకీయంగా నష్టపోయింది. జీవవైవిధ్యం నష్టాన్ని అరికట్టడం అనేది మానవజాతి ముందున్న గొప్ప సవాళ్లలో ఒకటి. ఉమ్మడి మెదక్ జిల్లాకు తలమా నికంగా ఉన్న మంజీరా అభయారణ్యం జీవ వైవిధ్య కేంద్రంగా నిలుస్తుంది.

> సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న సింగూరు గ్రామంలో **1989**లో సింగూరు డ్యాం నిర్మించబడింది. మంజీరా నదిపై ఉన్న డ్యాం బ్యాక్ వాటర్ కోసం నిర్మించబడింది. మంజీరా బ్యారేజి సమీపంలో మంజీరా అభయరాణ్యముంది. మంజీరా అభయారణ్యం మంజీరా నదిలో మొత్తం తొమ్మిది దీవులతో **550** ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ అభయారణ్యం జీవ వైవిధ్యానికి నిలయంగా ఉంది. ఎన్నో రకాల పక్షులు, ఇతర జీవరాసులు, జాతులకు నిలయంగా ఉంది. అభయారణ్యంలో ఒక రకమైన వృక్ష సంపద కనిపిస్తుంది. రిజర్వాయర్ నీటిలో మునిగిన, ఉద్భవించే వృక్ష జాతులకు మద్దతు ఇస్తుంది. టైఫా, ఇపోమియా, అకాసియా వృక్ష జాతులు నీటి రేఖ అంచున కవర్ చేస్తాయి. వ్యవసాయ క్షేత్రాలు జలాశయం, నది చుట్టూ ఉన్నాయి. సందర్శకుల్ని అలరింప చేస్తున్న మంజీరా అభయారణ్యం 'రాం సార్' గుర్తింపు రావడంతో ప్రపంచ స్థాయి ఖ్యాతిని గాంచింది. పర్యాటక శోభను మరింత సంతరింపచేయాలి.

వృక్ష జాలం

వన్యప్రాణుల అభయారణ్యం మగ్గర్ మొసలి, మంచినీటి తాబేళ్లు, రొయ్యలు, మొలస్కలు, క్యాట్లా, రోహు, ముర్రెల్, ఈల్, కరుగు, చిద్వా వంటి చేపలకు మద్దతునిచ్చే నదీర ఆవాసం. సరీసృపాలలో మానిటర్ బల్లి, మగ్గర్ మొసలి, తాబేళ్లు, నాగుపాము, భారతీయ కుందేలు, అడవి పంది, ముంగిస, నక్కలు సైతం ఉన్నాయి.

పక్షులు

మంజీరా అభయారణ్యంలో దాదాపు 300 రకాల పక్షి జాతులున్నాయి. వీటిల్లో సాధారణ టీల్, కాటన్‌ఫిగ్మీగూస్, రడ్డీ షెల్డక్ వంటి పెద్ద మందాలున్నాయి. మంజీరా సరస్సు ఎగువన పెద్ద సంఖ్యలో క్రేన్లు, బార్‌హెడ్డ్ పెద్ద బాతులు కనిపిస్తాయి. అనేక రకాల పక్షి జాతులు సంతానోత్పత్తి చేస్తాయి. వీటిలో ఆసియా ఒపెన్‌బిల్, పెయింటెడ్ కొంగ, యురేషియన్ కూట్, బ్లాక్ కిరీటం నైట్ హెరాన్ ఉన్నాయి. అభయారణ్యంలో కనిపించే ఇతర పక్షులలో లిటిల్‌ఎగ్రెట్, కార్మొరెంట్, పోచార్డ్, స్పూన్‌బిల్, బ్రాహ్మణబాతు, పిన్‌టైల్, గాలిపటం, పార్ట్రిడ్జ్ పిట్ట, నెమలి వంటి పక్ష జాతులున్నాయి. అభయార ణ్యంలో లెస్సర్ అడ్జటెంట్, ఇండియన్ స్కిమ్మర్ వంటి హని కలిగించే జాతులు కూడా వచ్చాయి.

మగ్గర్ మొసళ్లు:

1974లో తెలంగాణ మగ్గర్ మొసలి అంతరించిపోయే దశకు చేరుకుంది. మంజీరా వన్యప్రాణుల అభయారణ్యంలో కేవలం నాలుగు జతల మగ్గర్ మొసళ్లు మాత్రమే మిగిలాయి. మగ్గర్ మొసళ్ల సంరక్షణ కోసం అభయా రణ్యంలో పెద్ద ఎత్తున మొసళ్ల పెంపకం సాగింది. వందల సంఖ్యలో మొసళ్లు జీవిస్తున్నాయి. మంజీరా పక్షి పరిశీలకు లకు ప్రసిద్ధ గమ్యస్థానంగా మారింది. వార్షిక జల పక్షుల గణన కూడా జరుగుతోంది.

సాంస్కృతిక ప్రదేశంగా

నది ఒడ్డున కలబ్‌గూర్ అనే గ్రామంలో 800 సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో నిర్మించబడిన ఆలయం ఉంది. ఆలయం అద్భుతమైన శిల్పకళను కలిగి ఉంది. పూర్తిగా రాతితో నిర్మించబడింది. కొన్ని నిలబడి ఉన్న స్తంభాలు ఒకే రాయితో సృష్టించబడ్డాయి. ఆలయ దేవతలుగా శివుడు, కృష్ణుడు, గణపతి, సరస్వతీదేవిని భక్తులు కొలుస్తారు. అభయారణ్యంలో మ్యూజియం, లైబ్రరీ, ఆడిటోరియంతో పాటు పర్యావరణ విద్యా కేంద్రం ఉంది. పక్షులు, జంతువులకు సంబంధించిన సినిమాలు ప్రదర్శించబడతాయి. సందర్శకులు పక్షుల్ని వీక్షించడానికి సందర్శకులను అభయారణ్యం చుట్టూ తీసుకెళ్లడానికి బోట్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. సందర్శలకు అందించబడిన పక్షులను గుర్తించడానికి బైనాక్యులర్లు, పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయి. మ్యూజియంలో చిత్తడి నేలల సంక్లిష్ట జీవ వైవిధ్యాన్ని వర్ణించే ప్రదర్శనలు కూడా ఉన్నాయి. నవంబుర్ నుంచి మార్చి వరకు అభయారణ్యం సందర్శనకు అధికంగా పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడ ప్రధాన వలస పక్షులు గూడు కట్టుకుని సంతానోత్పత్తి చేస్తాయి.

'రాం సార్' గుర్తింపుతో ప్రపంచ ఖ్యాతి

మంజీరా అభయారణ్యంకు 'రాం సార్' గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపారు. బయోడైవర్సిటీ కార్యక్రమంలో భాగంగా మంజీరా అభయారణ్యాన్ని 'రాం సార్' గుర్తింపు కోసం ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే కేంద్రానికి నివేదికలు పంపారు. మంజీరా అభయారణ్యాన్ని ఇటీవల కేంద్ర బృందం సందర్శించింది. స్టేట్ విట్ ల్యాండ్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సీనియర్ ఐఎఎస్ అధికారి ప్రశాంతి, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాల్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమెట్ చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఇటీవల నిర్వహించిన వర్క్‌షాప్‌కు వచ్చిన కేంద్ర బృంధం ఆగస్టు 14న మంజీరా అభయారణ్యాన్ని సందర్శించింది. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఫారెస్ట్, ఇరిగేషన్ అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలు, ప్రణాళికలను కేంద్ర బృంధం గుర్తించింది.

కార్మిక పక్షపాతి నవతెలంగాణ



కార్మిక పక్షపాతిగా నవతెలంగాణ పత్రిక పనిచేస్తుంది. వర్గ పోరాటాలను బలపర్చుతూ ప్రజల పక్షాన నిజాయితీగా వార్తలు రాస్తుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని గమనించి ఎప్పటికప్పుడు పాలకుల దృష్టికి తీసుకుపోతుంది. కార్మిక వర్గం కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, ఇతర సదుపాయలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే కార్మిక ఉద్యమాలకు ప్రాధాన్యనిస్తుంది. పత్రికా రంగంలో ప్రత్యేకమైన ఒరవడితో నవతెలంగాణ నడుస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాల్లోని లోటుపాట్లను నిశితంగా విశ్లేసించడం, పరిష్కార మార్గాలను సూచిస్తూ కథనాలివ్వడం ద్వారా ప్రజల్ని చైతన్యం చేస్తుంది. ప్రజల కోసం పనిచేస్తూ 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా యాజమాన్యం, సిబ్బంది, విలేకర్లకు శుభాకాంక్షలు.

-వీ.ప్రవీణ్ కుమార్, సీఐటీయూ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు

నిరంతరం కార్మిక ,కర్షకుల పక్షాన



నవతెలంగాణ-దుబ్బాక

నిరంతరం కార్మిక ,కర్షకుల పక్షాన ఉంటూ..వారి సమస్యల్ని వెలికితీస్తూ ప్రజా సమస్యలే ఎజెండాగా వాణిని వినిపిస్తూ.. నవతెలంగాణ అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తుంది. అనునిత్యం ప్రజా సమస్యల్ని వెలికితీయ డంలో నవతెలంగాణ దినపత్రిక అగ్రభాగ ంలో నిలుస్తుంది. 9వ వార్షికోత్సవం నిర్వహిచుకుంటున్న నవతెలంగాణ తెలుగు దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, పాత్రికేయులకు, శ్రేయోభిలాషు లకు శుభాకాంక్షలు.

-జీ.భాస్కర్ ,
సీపీఐఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.

నవతెలంగాణకు శుభాకాంక్షలు



ప్రజల పక్షాన సత్యాలను రాస్తూ ముందుకు సాగుతున్న నవతెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు. సిద్ధాంతం కల్గిన వ్యక్తులు ఎంతో కష్టపడి నిబద్ధతతో విలువలను పాటిస్తూ పత్రిక నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నిజాలను నిష్పక్షపాతంగా రాయగలిగే పత్రికల్లో నవతెలంగాణకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రజలెదుర్కొంటున్న సమస్యల్ని గుర్తించి వాటిని వెలికితీయడం, పరిష్కారం కోసం జరిగే పోరాటాలను బలపర్చడం ద్వారా ఆధరణ పొందుతుంది. ముఖ్యంగా కష్టజీవుల గొంతుకగా పనిచేస్తుంది. ప్రభుత్వాలు, పార్టీలు, వ్యక్తుల కోసం కాకుండా సమాజం కోసం పనిచేయాలనే సిద్ధాంత కల్గిన పత్రిక. ఎన్నో ఏళ్లుగా పత్రికను నడుపుతూ వస్తున్నారు. మీడియా రంగంలో అనేక పత్రికలు వస్తుపోతూ ఉంటాయి. పూర్వపు ప్రజాశక్తి, నవతెలంగాణ రెండు పత్రికలు కూడా యాజమాన్యాలు లేకుండా ప్రజల సహాకారంతో నడుస్తూ వస్తున్నాయి. ఆ పత్రికల ఎదుగుదల ప్రజలకు అవసరముంది. నాణ్యామైన వార్తలు, ఆర్టికల్స్, కథనాలు రాస్తూ మరింత అభివృద్ధి చెందాలి. పత్రిక అభివృద్ధికి తమ సహాకారం అందిస్తం.

చింత ప్రభాకర్, ఎమ్మెల్యే, సంగారెడ్డి

విలువలే ప్రమాణికంగా నడుస్తున్న 'నవతెలంగాణ'



మీడియా రంగంలో విలువలే ప్రమాణికం కావాలి. ప్రజలకు కావాల్సిన నిఖచ్చితమైన సమగ్రమైన సమాచారం అందించాలి. పక్షపాత రాగద్వేశాలతో కూడిన వార్తలు ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తాయి. ఎర్త్ ఎస్టేట్‌గా గౌరవాన్ని పొందుతున్న మీడియా ధోరణిలో చాలా మార్పులు వచ్చాయి. ఆర్థిక, రాజకీయ, వ్యాపార ప్రేరేపిత వార్తలకు ప్రాధాన్యత పెరిగింది. మంచిచెడుల్ని విచక్షణతో విశ్లేషించి ప్రజలకు కావాల్సిన, ఉపయోగపడే వార్తలు, విశ్లేషణలు, కథనాల్ని అందించడంలో నవతెలంగాణకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ముఖ్యంగా ప్రజలు, సమస్యలు, ఉద్యమాలు, పోరాటాలకు తొలి ప్రాధాన్యత నిస్తుంది. మీడియా అంటే గౌరవం, నమ్మకం ఉండాలి. విలువలు, సిద్ధాంతలతో కూడిన వ్యక్తులు నడుపుతున్న నవతెలంగాణ మరింత అభివృద్ధి చెందాలి. మారుతున్న సాంకేతికను సంతరించుకోవాలి. అన్ని వర్గాల ప్రజలు చదవగలిగేలా మరిన్ని శీర్షికలు, పేజీలతో పాఠకాధరణ పొందాలి. 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా యాజమాన్యం, సిబ్బంది, విలేకర్లకు శుభాకాంక్షలు.

ప్రముఖ వైద్యులు, డాక్టర్ రాజు గౌడ్

ప్రతి అక్షరం-ప్రజల పక్షం నవతెలంగాణ



మంత్రి దామోదర సహకారంతో

సమస్యల పరిష్కారానికి కృషి

టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్

మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో జహీరాబాద్ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని మాజీ మంత్రి కీర్తిశేషులు ఎండి ఫరీద్దుద్దీన్ తనయుడు, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి.. ముచ్చటించారు.

గతంలో తన తండ్రి కీర్తిశేషులు మహమ్మద్ ఫరిదొద్దిన్ హయాంలో జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో నిధులు తీసుకువచ్చారన్నారు. అందులో కొన్ని పనులు అర్థాంతంగా మిగిలిపోయాయి.. మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో ఆ పనులన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తాను టీఎస్ ఐడీసీ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం జహీరాబాద్ నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు ఎంతో కృషి చేశాన న్నారు. ప్రధానంగా జహీరాబాద్ పట్టణంతోపాటు నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు, వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరైన నిధులను రద్దు చేయడంతో ఆ పనులన్నీ అర్థాంతకంగా మిగిలిపోయాయ న్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలన్నింటినీ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ దృష్టికి తీసుకు వెళ్లినట్టు చెప్పారు. ఆ సమస్యలన్నింటిని దశలవారీగా పరి ష్కరించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చినట్టు చెప్పారు. అలాగే జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలలో డయాలసిస్ సెంటర్‌ను మంత్రి ప్రారంభించిన సమయంలో.. డయాలసిస్ పేషెంట్లు ఎక్కువగా ఉన్నారని ఆయన దృష్టికి తీసుకుపోగా.. వెంటనే 5 యూనిట్లను మంజూరు చేయడంతో పాటు వాటిని ఏర్పాటు చేసి ఇటీవలే ప్రారంభోత్సవం చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. అదే మాదిరిగా జహీరాబాద్ నియోజకవర్గంలో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు మంత్రి హామీ ఇచ్చారన్నారు. నర్సింగ్ కళాశాలతో పాటు, ప్రభుత్వ మెడికల్ కళాశాలను కూడా ఏర్పాటు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. జహీరాబాద్ మున్సిపల్ పరిధి పెరిగిన అనంతరం ఎన్నికలు జరగకపోవడంతో అనుకున్న స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. తక్షణమే ఎన్నికలు జరిపేందుకు చర్యలు చేపడతామని మంత్రి ప్రకటించడం అధికారులు చర్యలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నిలిచిపోవడంతో ఈ పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. మంత్రి దామోదర్ రాజా నరసింహ, ఎంపీ సురేష్ షెట్కార్ సహకారంతో జహీరాబాద్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని పలు సమస్యల పరిష్కారానికి తాను శాయశక్తుల్లా కృషి చేస్తానన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి నవతెలంగాణ

టీపీసీసీ కార్యదర్శి తోపాజి అనంత కిషన్

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ దినపత్రిక తన వంతు కృషి చేస్తున్నదని టీపీసీసీ కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ తోపాజి అనంత కిషన్ అన్నారు. నవతెలంగాణ దినపత్రిక 9 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో రుగ్మతులను పారదోలేందుకు కృషి చేయాలని కోరారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా గొంతుకగా నిలవాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషి అభివృద్ధిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ప్రజల ఆదరణ పొందుతూ దినదినా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ప్రజా గొంతుక నవతెలంగాణ

నవతెలంగాణ-మనూర్



అనుదినం జనస్వరం అనే నినాదంతో నవతెలంగాణ పత్రిక ప్రజా గొంతుకై ముందుకు సాగుతున్నదని కాంగ్రెస్ నాయకులు బీరదార్ దత్తు అన్నారు. నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకర్లకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఇలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

కష్టపడే అధికారులు ప్రజల మన్ననలు అందుకుంటారు

- జహీరాబాద్‌ను సమస్యల్లేని డివిజన్‌గా మార్చడమే లక్ష్యం
- నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్డీఓ రాజు

నవతెలంగాణ-జహీరాబాద్





కష్టపడే అధికారులు ఎక్కడైనా ప్రజల మన్ననలు పొందుతారని ఆర్డీవో రాజు అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ..

జహీరాబాద్ రెవెన్యూ డివిజన్‌ను సమస్యలు లేని డివిజన్‌గా మార్చేందుకు సహశక్తుల కృషి చేస్తున్నాం. ప్రభుత్వం, జిల్లా ఉన్నత అధికారులు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగపరచుకొని ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తు న్నాం. కిందిస్థాయి సిబ్బంది కూడా అన్ని విధాలుగా సహకరి స్తుండడంతో.. సత్ఫలితాలు వస్తున్నాయి. మేము చేస్తున్న కృషిని అభినందించి రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15న ఉత్తమ ఆర్డిఓ అవార్డుతో సత్కరించడం ఆనందంగా ఉంది. నాతోపాటు డివిజన్ పరిధిలోని వివిధ రకాల సిబ్బందికి అవార్డులు లభించాయంటే అది అందరి కృషితోనే సాధ్యమైంది. నేటికీ కొంతమంది అధికారులు పాత పద్ధతులను అలవర్చుకొని తమ విధులను నిర్ల హిస్తామంటే సాగబోదని.. అందుకోసం సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ప్రభుత్వాలు తీసుకు వస్తున్న మార్పులను తెలియపంగసస్తూ వాటికి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించడంతో ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించగలుగుతున్నాం. రెవిన్యూ శాఖలో కల్పించిన నూతన వరవడులు శాఖలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎన్నో సూచికలను చూపిస్తున్నాయి. రోజువారీగా ఏ తహసీల్దార్ కార్యాలయంలో ఏ ఫ్రీ ఫిర్యాదులు వచ్చాయి.. వాటిని పరిష్కరించారా లేదా అన్నది ధరణి పోర్టల్‌లో పరిశీలిం చడంతో తహసీల్దార్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరు చూసుకోగలుగుతున్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఎందుకు పరిష్కరించడం లేదో ఉన్నత అధికారులకు సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాంతో అధికారులు కార్యాలయాలకు వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి పరిష్కరిస్తున్నారు. గతంలో కొంతమంది అధికారులు హడావిడి కారణంగా అవగాహన లోపంతో చేసిన కొన్ని తప్పుల కారణంగా రెవెన్యూ డివిజన్లో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని.. ప్రస్తుత సిబ్బంది ప్రతీ సమస్యను ఒడిసిపట్టి పరిష్కరిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నిమ్జ్, ఫార్మాసిటీ లాంటి మౌలిక పరిశ్రమల సముదాయాల ఏర్పాటుకు భూములను సేకరించి పరిశ్రమల స్థాపనకు కేటాయిస్తున్నాం. భూ నిర్వాసితులకు కూడా ప్రభుత్వం కేటాయించిన డబ్బులను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నాం. డివిజన్ పరిధిలో ధరణిలో 6400 సమస్యల ఫిర్యాదులు రాగా వాటిలో 90శాతం పరిష్కరించాం. జహీరాబాద్, మొగుడంపల్లి, న్యాల్‌కల్, కోహిర్, ఝరాసంగం, రాయికోడ్ తహసీల్ కార్యాలయాలు మా పరిధిలో వస్తాయి. కాగా పలు తాసిల్ కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడంతో సమస్యల పరిష్కారానికి కొంచెం ఆలస్యం జరుగుతుంది. వీటికి సంబంధించిన వివరాలను జిల్లా ఉన్నత అధికారులకు పంపించాము. పూర్తిస్థాయిలో సిబ్బంది వచ్చిన వెంటనే సమస్యలన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తాం. మా డివిజన్ పరిధిలోని వివిధ రెవెన్యూ కార్యాలయాల్లో ఉన్న సిబ్బంది అటెండర్ నుంచి తహసీల్దారు వరకు అందరు సమన్వయంతో కృషి చేయడం కారణంగానే సమస్యలన్నీ పరిష్కరించగలు గుతున్నాం. ఇదే స్ఫూర్తితో ఇంకా మునుముందు కూడా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికి చేర్చేందుకు కృషి చేస్తాము' అని ఆర్డీఓ తెలియజేశారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-జహీరాబాద్



పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రథమ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..

జహీరాబాద్ పట్టణానికి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అతి కొన్ని రోజుల్లోనే పట్టణ భౌగోళి క స్వరూపాన్ని మొత్తం పరిశీలించా. మా సిబ్బందితో కలిసి ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంట ల వరకు విధుల్లో ఉండి.. పారిశుధ్యం మొదలుకొని పెండింగ్ ఫైళ్లన్నింటిని పరిష్కరి స్తు న్నాం. జహీరాబాద్ పాత పట్టణంతో పటు విలీన గ్రామాల్లో కూడా ఏ వార్డు లో ఏ సమస్య ఉన్నా.. వెం టనే ఆ సమస్య వద్దకు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించడానికి కృషి చేస్తున్నాం. బడ్జెట్‌తో కూడుకున్న వ్యవహారాలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూ పొందిస్తున్నాం. పట్టణంలో ప్రధానంగా తాగునీటి సమ స్య రాకుండా చర్యలు చేపట్టాం. మురుగునీటి కాలు వలను ఎప్ప టికప్పుడు శుభ్రం చేయిస్తున్నాం. పాత ఇండ్లను కూలగొట్టినప్పుడు ఆ చెదారాన్ని మొత్తం తీసు కువెళ్లి.. గుంతల రోడ్లకు మరమ్మతులు చేస్తున్నాం. మా కార్యాలయంలో మధ్యవర్తులకు, బ్రోకర్లకు ఎలాంటి స్థానం లేదు. సమస్య ఉన్న వారు నేరుగా మమ్మల్ని సంప్రదిస్తే చాలు.. వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. పట్టణ ప్రజలు పొందుతున్న సౌక ర్యాలకు అనుగుణంగా టాక్స్‌లను చెల్లించి సహక రించాలి. విలీన గ్రామాలతో కలిపి ఏడాదికి రూ.10 కోట్ల ఆదాయం రావాలి.. కానీ అనుకున్న స్థాయిలో రావడం లేదు. అయినప్పటికీ విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, కుక్కలు, పందుల నియంత్రణ, దోమల నియంత్రణకు ప్రత్యేక కార్యక్రమాలను చేపడు తున్నాం. గత ఏడాదితో పోల్చుకుంటే ఈయేడు జహీరా బాద్ ప్రాంతంలో ఇప్పటికీ ఒక్క డెంగ్యూ కేసు కూడా నమోదు కాలేదంటే దీనికి కారణం తమ కింది స్థాయిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది నుంచి శానిటరి ఇన్స్పెక్టర్ వరకు అందరు కష్టపడుతున్నందు వల్లనే నేడు ప్రజల ఆరోగ్యానికి రక్షణ దొరుకుతున్నది. వర్షాలు తరచుగా కురియడంతో పట్టణంలోని చాలా ప్రాంతాల్లో కల్వర్టులు, రోడ్లు దెబ్బతిని.. డ్రైనేజీ నీరు రోడ్లపైకి వస్తున్నది. వర్షాకాలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శిథిలావస్థలోని భవనాలను గుర్తించి.. ఆ భవనాల యజమానులకు ముందుగానే సమాచారం ఇచ్చాం. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. ఇం దుకోసం జిల్లా ఉన్నత అధికారులకు, మా శాఖ అధికారులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు నివేదికను సైతం తయారు చేశాం. పట్టణంలో ప్రధాన కాలువల నుంచి వస్తున్న మురుగునీటిని తరలించేందుకు ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేసి ప్రభుత్వానికి నివేదికలు సైతం పంపించాం. జహీరాబాద్ మున్సిపాల్టీలో న ం దీర్ఘ కాలం గా పాలకమండలి లేకపోవడంతో చాలా ప్రాంతాల్లో సమస్యలు తిష్టవేశాయి. ప్రభుత్వ ఆదేశాల అనుసారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు వార్డుల బేఫేర్సన లాంటి అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రభుత్వానికి నివేదికను సమర్పించాం. ఈ క్షణంలో ఎన్నికలు వచ్చినా వాటిని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాం. పట్టణ పరిధిలోని వ్యాపారవేత్తల సౌకర్యార్థం రాత్రి వేళల్లో కూడా తమ సిబ్బంది చెత్తను సేకరించే కార్యక్రమం చేపడుతుంది. వ్యాపారవేత్తలు హోటళ్ల నిర్వాహకులు వివిధ వ్యాపారాల నిర్వాహకులు చెత్తను మా సిబ్బందికి ఇచ్చి సహకరించాలి. చెత్తను డ్రైనేజీ కాలువలో వేయడంతో డ్రైనేజీ కాలువలు నిండిపోయి రోడ్లపైకి నీళ్లు వస్తున్నాయి. వివిధ దుకాణ సముదాయాలు, జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆధారంగా చెత్తను డ్రైనేజీ కాలువల్లో వేస్తున్న వారిని గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఈ విషయాన్ని ప్రతి దుకాణ వ్యాపార సముదాయ లా నిర్వాహకులకందరికీ తెలియపరచాం. ప్రధానంగా వైద్యశాలల వద్ద ఆర్ఎంపీ డాక్టర్లు రోగులకు ఇచ్చిన సూదులను డ్రైనేజీ కాలువల్లో వేయడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది మంచి పరిణామం కాదు. అనుకున్న స్థాయిలో పన్నులు వసూలు కానందున సిబ్బందికి సరియైన సమయంలో జీతాలు చెల్లించలేకపోతున్నాం. వారి సమస్యలను కూడా గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తాం. పట్టణ పరిధిలో వివిధ వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు విధిగా మున్సిపాల్టీ నుంచి లైసెన్సులు తీసుకోవాలి. లైసెన్సులు పొంది వ్యాపారం చేస్తున్న వారికి బ్యాంకుల ద్వారా రుణాలు పొందే సహకారం కూడా ఉంది. ప్రస్తుతం ఉన్న సిబ్బందికి ఇంకా ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ అయితే ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు శాయశక్తుల కృషి చేస్తాం. పట్టణ ప్రజలు పుర ప్రముఖులు సహకరించి విధిగా పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహ కరించాలి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ అభివృద్ధికి పనులు నిలిచిపోయినందున, రద్దయినందున వాటికి సంబంధించిన నివేదికలను జిల్లా ఉన్నత అధికారులకు సమర్పించాం. వివిధ పథకాల రూపంలో తిరిగి నిధులు వచ్చిన వెంటనే అభివృద్ధి కార్యక్రమాల్లో వేగం పెంచడం జరుగుతుంది.



సెట్విన్ సేవలను జహీరాబాద్ వరకు విస్తరిస్తా..

ఆ సంస్థ చైర్మెన్ ఎన్.గిరిధర్ రెడ్డి

నవతెలంగాణ-జహీరాబాద్

సెట్విన్ సేవలను జహీరాబాద్ వరకు విస్తరించేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కృషి చేస్తున్నానని సెట్విన్ సంస్థ చైర్మెన్ ఎన్.గిరిధర్ రెడ్డి అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. గ్రామస్థాయి, మండల రాష్ట్ర స్థాయి వరకు ఎదిగేందుకు జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎంతో కృషి చేశారు. కాబటి వారి కృషి తన జీవితంలో మర్చిపోలేనన్నారు. సెట్విన్ సంస్థలో ఉపాధి కల్పించేందుకు ఉన్న సౌకర్యాలు అన్నిటిని వినియోగించుకొని రాష్ట్రస్థాయితోపాటు జహీరాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి వివిధ రకాల నైపుణ్య కార్యక్రమాలను, శిబిరాలను నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే సెట్వి న్ సంస్థ సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేం దుకు వివిధ రకాల ప్రణాళికలను రూపొందించినట్టు చెప్పా రు. వాటన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి దశలవారీగా అమలుపరిచేందుకు కృషి చేస్తానన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని చిరాగ్‌పల్లి నుంచి ఎంపీటీసీగా గెలుపొంది జహీరాబాద్ ఎంపీపీగా ఐదేండ్లు పూర్తిస్థాయిలో సేవలు అదించి.. నేడు పార్టీ పెద్దల ఆశీస్సులతో సెట్విన్ సంస్థ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏ నమ్మకంతోనైతే పార్టీ తనకు పదవిని కట్టబెట్టిందో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. పార్టీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సాయి శక్తుల్లా కృషి చేస్తానన్నారు. తనకు ఈ స్థాయికి తీసుకువచ్చిన ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఇందు కోసం జహీరా బాద్ నియోజకవర్గంలో ప్రత్యేక క్యాంపు కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయను న్నట్టు తెలిపారు. ఈ సేవలను నియోజకవర్గంల పార్టీ ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఏకీకృత పెన్షన్.. మరో అసంపూర్ణ పథకం!

- ఎన్‌పీఎస, యూపీఎస్ విధానాలు వద్దు.. ఓపీఎస్ విధానమే ముద్దు
- పెన్షన్ భిక్ష కాదు అది ఉద్యోగిహక్కు

యూనిఫైడ్ పెన్షన్ స్కీం(యూపీఎస్) అనే పేరున కొత్త పెన్షన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దాంతో ఎంతో అట్టహాసంగా రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించబడిన నూతనపెన్షన్ విధానం (ఎన్పీఎస్) అత్యంత లోపభూయిష్టం, నిష్ప్ర యోజనకరమైనదని కేంద్ర ప్రభుత్వం బహిరంగంగా అంగీకరించినట్లయింది. ప్రకటించబడిన యూపీఎస్ స్కీం మెరుగైనదే తప్పా ఓపిఎస్‌కు సరితూగేది కాదు. కాంట్రిబ్యూషన్లతో సంబంధం లేకుండా పెన్షన్ కావాలని డిమాండ్ చేస్తే కాంట్రి బ్యూషన్లు తప్పనిసరి చేస్తూ, ఆ కాంట్రిబ్యూషన్‌లలో కేవలం చివరి ఐదునెలల జీతం మాత్రమే చెల్లించే పద్ధతి ప్రకటించింది. అదే ఎన్పీఎస్‌లో మొత్తం కాంట్రిబ్యూషన్లలో అరవైశాతం పదవీ విరమణ సందర్భంగా విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంది. యుపిఎస్ ప్రకటనతో ఎన్పీఎస్ సరైనది కాదని మాత్రం దేశం అంగీకరించినట్లయింది. గత ఇరవైయేండ్లుగా దేశ వ్యాప్తంగా అనేక డిపార్ట్‌మెంట్లు, రంగాల్లోని సంఘాలు, వీటికి తోడు కేంద్ర కార్మిక సంఘాలు, ఇండిపెండెంట్ ఫెడరేషన్లు కొన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా వామ పక్ష పార్టీలు, వాటి అనుబంధ సంఘాలు ఈ అంశంపై నిర్విరామంగా చేస్తున్న పోరాట ఫలితమిది. దీనిపై నిర్విరామ పోరాటం చేసిన ప్రతిఒక్కరూ అభినందనీయులే. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో గతేడాది జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అనే పేరు మీద జిల్లాల వారీగా సెమినార్లు రాష్ట్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి అనేకమంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులను కదిలించి ప్రభుత్వాలు గుర్తించేలా చేసిన ప్రయత్నం గొప్పది. ఇందులో కూడా స్థానిక ఆల్ ఇండియా ఇన్సురెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐఐ ఇఎ) క్యాడర్, సభ్యులు తీవ్రంగా కృషి చేశారు. ఎన్పీఎస్‌ను బీజేపీ అనుబంధ సంఘమైన బీఎంఎస్ లాంటి సంఘం ఏనా డూ వ్యతిరేకించలేదు. దాని స్థానంలో కొత్త పథకాన్నీ కోరలేదు. అసలు తమ వైఖరేంటో కూడా చెప్పలేదు. కానీ ఇప్పుడు సంబ రాలకు సిద్ధమవడం హాస్యాస్పదం. ఎంతోమంది కార్మికులు, ఉద్యోగులు, ఏండ్లుగా చేసిన పోరాటాల త్యాగ ఫలితమిది.

అయితే ఎన్పీఎస్ మంచిది కాదని అంగీకరించినప్పుడు ఎంతోఆదరణ పొందిన ఓపీఎస్‌ను పునరుద్ధరించకుండా మళ్లీ కొత్తపేరుతో యుపిఎస్‌ను తీసుకురావడం వెనుక కచ్చితంగా యాజమాన్యం తన బాధ్యతను గిరి గీసుకుంటున్నదన్నది స్పష్టం. ఒక ఉద్యోగిని నియమించుకున్న తర్వాత జీవితకాలం మరే ఉపాధి చేపట్టకుండా సంకెళ్లు విధించి తమ సంస్థకు మాత్రమే ఉపయోగించుకున్న ఈ యాజమాన్యం పదవీ విరమణ అనంతరం, వృద్ధాప్యంలో సరైన చేయూతను ఇవ్వాల్సిన బాధ్యతపై ఇలాంటి తిరకాసులు పెట్టడం గర్హనీయం. అందుచేతనే ఉద్యోగి కాంట్రిబ్యూషన్‌తో సంబంధం లేకుండా డిఫైన్డ్ పెన్షన్ పద్ధతి ఉండాలన్నది విశ్వవ్యాప్త అభిప్రాయం. ప్రకటిం చిన యుపిఎస్‌లో కాంట్రిబ్యూషన్స్ కూడా ప్రస్తావించడంతో ఈ స్కీములో ఆశాజనకంగా గోచరిస్తున్న యాభైశాతం అనే అంశం సందేహాత్మకమౌతుంది.

ఓపిఎస్‌తో సరితూగని యూపీఎస్..

యూపీఎస్‌లో డిఫైన్డ్ యాభై శాతం పూర్తి పెన్షన్ కోసం 25 ఏండ్ల కనీస సర్వీస్ చేసి ఉండాలి. పెన్షన్ కోసం కనీసం పదేండ్ల సర్వీస్ అయినా ఉండాలి. 10 నుండి 25 ఏండ్ల మధ్య సర్వీస్ చేసిన వారికి ప్రపోర్షనేట్‌గా పెన్షన్ వర్తిస్తుంది. సూపర్ యాన్యుయేషన్‌కు ముందు 12 నెలల్లో తీసుకున్న సగటు ప్రాథమిక వేతనంలో యాభై శాతం పెన్షన్‌గా ఇస్తారు. పెన్షనర్ మరణానికి ముందు చివరిగా తీసుకున్న పెన్షన్‌లో 60శాతం పెన్షన్ కచ్చితంగా కుటుంబ పెన్షన్‌గా ఇస్తారు. కనీసం పదేండ్ల సర్వీసు తర్వాత సూపర్ యాన్యుయేషన్‌పై నెలకు కనీస పెన్షన్ రూ.10వేలు హామీ ఇవ్వబడుతుంది. హామీ ఇవ్వబడిన పెన్షన్‌పై, కుట ుంబ పెన్షన్‌పై, హామీ ఇవ్వబడిన కనీస పెన్షన్‌పై సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులు లాగే పారిశ్రామిక కార్మికులకు ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (ఎఐసిపిఐ) ఆధారంగా డియర్‌నెస్ అలవెన్స్ కూడా వర్తిస్తుంది. కనీస పెన్షన్ యాభైశాతం పెన్షన్‌గా ప్రకటించి దానిపై కరువు భత్యాన్ని కూడా ఇవ్వాలనే ప్రతిపాదన ఆహ్వానిం చదగినదే. కానీ ఫుల్ పెన్షన్ పొందడానికి విధించిన 25 ఏండ్ల సర్వీస్ అర్హత గతంలో ఇది ఇరవైయేండ్లుగా వుండేది. గ్రాట్యూటీకి అదనంగా చెల్లించ ప్రతిపాధించిన (25 ఏండ్ల సర్వీసుంటే ఇది చివరి ఐదు నెలల జీతానికి సమానం, పదేండ్ల సర్వీసుంటే రెండు నెలల జీతానికి సమానం) దాని ద్వారా ఓపిఎస్‌లో వచ్చే కమ్యు టేషన్‌కి, ఎన్పీఎస్‌లో వచ్చే అరవైశాతం విత్‌డ్రాయల్‌కి చరమగీతం పాడినట్లయింది. పదేండ్ల సర్వీస్ ఉంటే కనీసం పదివేల రూపాయల కనీస పెన్షన్ యుపిఎస్‌లో ఉన్నది. అయితే ఓపిఎస్‌లో కనీస పెన్షన్ తొమ్మిదివేలే ఉన్నప్పటికీ కనీసంగా పద్నాలుగు వేలకు పైగా డిఎతో వస్తుంది. పదేండ్ల కన్న తక్కువ సర్వీసుంటే యుపిఎస్‌లో ఎలాంటి చెల్లింపు ఉండదు. పెన్షనరు మరణానంతరం అరవై శాతం ఫ్యామిలీ పెన్షన్ కూడా ప్రకటించబడింది. ఓపిఎస్‌లో అమల్లో వున్న వందశాతంపై (ఫుల్ పెన్షన్)పై 30 శాతం కూడా దీనికి సమానమే! అయితే కనీస ఫ్యామిలీ పెన్షన్ యుపిఎస్‌లో లేదు. కనీస పెన్షన్ పదవీ విరమణకే తప్ప ఫ్యామిలీ పెన్షన్‌కి కాదు. ఓపిఎస్‌లో పెన్షనరైనా ఫ్యామిలీ పెన్షనరైనా ఎనభైయేండ్లు దాటితే అదనపు పెన్షన్‌గా 20శాతం, 85 దాటితే 30శాతం, 90దాటితే 40శాతం, 95 దాటితే 50 శాతం, 100 దాటితే వందశాతం చెల్లించే అవకా శమున్న అంశాన్ని యుపిఎస్ ప్రస్తావించలేదు. యూపీఎస్ ప్రతిపాదనలన్నీ ఎన్పీఎస్ కన్నా మెరుగైనవిగా ఉన్నట్టు కనిపిస్తున్నా సర్వామోదమైన ఓపిఎస్‌కు సరితూగేవికావు. 31జులై 2024న 99,77, 165 ఎన్పీఎస్ సభ్యులతో రూ.10,53,850 కోట్లు కలిగిన ఫండ్‌కు మరింత జోడించి ప్రయివేటుపెట్టుబడిదారులకు అప్పజెప్పడమే.

ప్రావిడెంట్ ఫండ్ విధానానికి పాతర..

ఎన్పీఎస్ అమలు జరుగుతున్నప్పటి నుండి ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాన్ని పూర్తిగా రద్దు చేశారు. ఇప్పుడు యుపిఎస్‌లో కూడా ప్రావిడెంట్ ఫండ్ గురి ంచిన మాటెత్తలేదు. ఎన్పీఎస్‌కు ఉద్యోగి తన జీతం నుండి పదిశాతం కాంట్రిబ్యూట్ చేస్తే యజమాని 14 శాతం కాంట్రిబ్యూట్ చేసి రెండింటిని ఫండ్ మేనేజర్లకు అప్పచెబుతున్నారు. ఈ ఫండ్ మేనేజర్లు నిబంధనల ప్రకారం స్టాక్ మార్కెట్‌లతో పాటు ఇతర ప్రదేశాల్లో పెట్టుబడులుగా పెట్టి జమగాబడిన మొత్తాన్ని ఉద్యోగి పదవి విరమణ సందర్భంగా అరవై శాతాన్ని పన్ను మిన హాయించిన తర్వాత తీసుకునే అవకాశం ఉంది. మిగ తా నలభై శాతం పెన్షన్ కోసమై వినియోగించాలి. ప్రక టించబడిన యూపీఎస్‌కు కూడా పదిశాతం ఉద్యోగి కాంట్రిబ్యూట్ చేస్తారు. యాజమాన్యం 14శాతం నుండి అంచలంచెలుగా 18.5శాతానికి పెంచే అవకాశం ఉందని కూడా ప్రకటించబడింది. అయితే ఇదంతా మళ్లీ ఫండ్ మేనేజర్ల దగ్గరికి వెళుతుందా లేదా యాజమాన్యమే అభివృద్ధి పరుస్తుందా అనేది స్పష్టత లేదు. డిఫైన్డ్(నిర్ధారిత) 50శాతం పెన్షన్ ఇవ్వాలను కున్నప్పుడు కాంట్రిబ్యూషన్లు సరిపోకపోతే సదరులోటును ఎవరు భర్తీ చేస్తారు?.

సాధారణంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు మొదటగా అమలు జరపడం ఆనవాయితీయే. అయితే కేంద్ర ప్రభుత్వానికి అనుబంధంగా, ప్రభుత్వ రంగాలుగా, కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో స్వతంత్ర సంస్థలుగా, రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేస్తున్న వివిధ డిపార్ట్మెంట్‌లకు ఈ నిబంధనలు వర్తించడానికి ఆయా రంగాలవాళ్లు అనేక పోరాటాలు చేయాల్సి వస్తున్నది. అందుచేత కేంద్రం ఈ తప్పిదాన్ని పునరావృతం చేయరాదు. అయి తే యుపిఎస్ ఎన్పీఎస్ కన్న మెరుగైన దిగానే కనిపిస్తున్నప్పటికీ దాన్ని ఎంచుకోవాల్సి వచ్చినప్పుడు సంఘాల సలహాలు తప్పనిసరి. అయితే అంతిమ లక్ష్యం ఓపిఎస్ కాబట్టి మరిన్ని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధపడాల్సిందే.



- టి.లక్ష్మారెడ్డి
టీఎస్‌యూటీఫ్ రాష్ట్ర కోశాధికారి

హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం

- హైడ్రా ఏకపక్షంగా వ్యవహరించొద్దు
- నియోజకవర్గాల స్థాయిలోనూ చెరువులను రక్షించాలి
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్




సమస్యల పరిష్కారంలో.. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ..

ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారెంటీలను అమలు పరచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం పాలన చేపట్టి ఎనిమిది నెలలు గడుస్తున్నా నేటికీ 6 గ్యారంటీల్లో ఉచిత బస్సు పథకం తప్ప ఏది కూడా అమలు జరగడం లేదని విమర్శించారు. పాత ఎక్స్‌ప్రెస్ బస్సులకు రంగు పూసి డీలక్‌లుగా మార్చి.. ప్రజల ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుం దన్నారు. అలాగే బస్సుల సంఖ్య తగ్గిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుబంధు ఇవ్వకుండా ప్రజలను ఆగం చేశారన్నారు. రైతు రుణమాఫీ అని సర్వేలు అని వివిధ రకాల కొర్రీలతో రైతులను ఇబ్బంది పడుతున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే ఏ విధమైన కొర్రీలు లేకుండా రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కొన్నేండ్ల నుంచి రేషన్ కార్డులు లేకపోవడంతో ఒకే కుటుంబంలో ఉన్న వారందరూ కుటుంబాలుగా విడిపోయినప్పటికీ భూములు పంచుకు న్నప్పటికీ ఒకే రేషన్‌కార్డులో పేర్లు ఉండటంతో అలాంటి రైతులకు రుణమాఫీ జరగదని జరుగుతున్న ప్రచారంపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ తక్షణమే రేషన్ కార్డులను హెల్త్ కార్డులను అందజేయా లన్నారు. ధరణి సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. చెరువులు, చెక్ డ్యాములు కనుమరుగైపోయి ప్లాట్లుగా మారాయని.. కాబట్టి కబ్జాలను తొలగించి చెరువు, కుంటలను రక్షించాలన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో పెద్దమొత్తంలో ఉన్న చెరువులు కుంటలను పెద్ద పెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పరిశ్రమల వారు కబ్జాలు చేశారని ఆరోపించారు. అంతేకాకుండా ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన చెక్ డ్యామ్‌లను సైతం కబ్జా చేశారన్నారు. ఈ విషయమై తక్షణమే ఇరిగేషన్ శాఖ నుండి ప్రణాళికలు తెప్పించుకొని అలాంటి వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బఫర్ జోన్లలో చెరువుల కింద ఉన్న సాగు భూముల్లో సైతం ప్లాట్లుగా ఏర్పడిన ఇరిగేషన్ శాఖకు చెందిన జిల్లా ఉన్నత అధికారులు ఎన్వోసీలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయమై తాము ఇది వరకే ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. ఇప్పటికైనా ఆ ఫిర్యాదులన్నిటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. హైడ్రా కూల్చివేతలు ఏకపక్షంగా కొనసాగొద్దని విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలో తక్షణమే మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి, నిర్మాణంలో ఉన్న ఎంసీహెచ్ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి వైద్యశాలను మెరుగుపరిచేందుకు మెరుగైన సేవలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. రోగులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల్లో నిబంధనకు అనుగుణంగా 80 శాతం మంది స్థానిక యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమల స్థాపకులతో అగ్రిమెంట్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం జహీరాబాద్ పట్టణానికి మంజూరు చేసినటువంటి ప్రభుత్వ ఐటిఐ కళాశాల సంగారెడ్డిలో కొనసాగుతుందని.. ఆ కళాశాలను తక్షణమే జహీరాబాద్ లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఇలాంటి ఎన్నో సమస్యలతో జహీరాబాద్ సతమతం అవుతున్నదని.. వాటన్నింటినీ వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఏ స్థాయి ఉద్యమానికైనా సిద్ధమేనన్నారు.

కార్మిక కర్షకుల పత్రిక నవతెలంగాణ

నవతెలంగాణ-కంగ్టి



నవతెలంగాణ దినపత్రిక కార్మికుల, కర్షకుల దినపత్రిక అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వైద్యనాథ్, చౌకన్‌పల్లి అన్నారు. నిజాలను నిర్భయం గా రాస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తున్నదన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా గొంతుకై పోరాడుతున్నదన్నారు. అనునిత్యం జనస్వరమంటూ ప్రజాపక్షపాతిగా పేరుతెచ్చుకున్న దని.. భవిష్యత్‌లోనూ ఇలాగే ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

నీతికి, నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరు నవతెలంగాణ

జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సి.వసుంధర

నవతెలంగాణ-సంగారెడ్డి

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక 8 వసంతాలు విజయవంతంగా పూర్తిచేసుకుని 9వ వసంతంలో అడుగు అడుగుపెడుతున్న సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, శ్రేయోభిలాషులకు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సి. వసుంధర ప్రత్యేక హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. నిబద్ధతతో వార్తను వార్తగా ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ఎన్నో ఉన్నతమైన ప్రమాణాలను నవ తెలంగాణ పాటిస్తున్నదన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూనే తన ధర్మాన్ని పాటిస్తున్నదన్నారు. మానవీయ కోణంలో వార్త కథనాలను పచురిస్తూ.. . నవతెలంగాణ విజయవంతంగా ముందుకెళ్లాలని కోరుకున్నారు.

పత్రికా రంగంలో తనదైన ముద్ర

సెయింట్ ఆంథోనిస్ విద్యాసంస్థల చైర్మెన్ సాల్మన్‌రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



పత్రికా రంగంలో తనదైన ముద్ర వేసుకుంటూ అనుదినం జనస్వరం తో ముందుకు వెళుతున్న నవ తెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి విలేకరుల బృందానికి, సిబ్బందికి, పాఠకులకు సెయింట్ ఆంథో నీస్ విద్యాసంస్థల చైర్మెన్ సాల్మన్‌రెడ్డి 9వ వార్షికో త్సవ శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ దినపత్రిక రాబోయే రోజుల్లో మరింత పదునుగా పని చేయాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్

నవతెలంగాణ-సంగారెడ్డి



నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలపై వార్తలు రాస్తున్న ప్రజా దినపత్రిక నవ తెలంగాణకు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ తొమ్మిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేటి వరకు ప్రజ ల పక్షాన తమ గొంతు కను ఎలా వినిపిస్తుందో రానున్న రోజుల్లో కూడా నూతన ఉత్తేజంతో పనిచేయాలన్నారు. ప్రజా సమస్యలపై వార్తలు, కథనాలతో ప్రజల గుండె చప్పుడు వినిపిస్తూ ముందుకు వెళ్లాలని మనసారా కోరుకుంటున్నట్టు తెలిపారు.

ప్రజల పక్షం నవతెలంగాణ



డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజల పక్షాన నిలుస్తుస్తూ.. పత్రికా రంగంలో తనదైన ముద్ర వేసుకున్న నవతెలంగాణకు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజ మార్పు కోసం.. ప్రగతి శీల భావాలతో ముందుకు సాగుతూ ప్రజా ఉద్యమాలకు అండగా నవతెలంగాణ నిలుస్తు న్నదన్నారు. పేదల, కార్మికుల, కర్షక బడుగు బలహీనల పక్షాన నిలబడి ఈ తొమ్మిదో వసంతంలోకి అడుగు పెట్టడంలో ఎంతో కృషి ఉన్నదన్నారు. నిజాలను నిర్భయంగా చెబుతూ ప్రజా గొంతుకగా నిలుస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. ప్రజల పక్షం వహిస్తూ పాలక ప్రభుత్వ విధానాలను నిషితంగా విమర్శిస్తూ పత్రిక ప్రముఖ పాత్ర పోషిస్తు న్నదన్నారు. ఈ సందర్భంగా పత్రిక యజమాన్యానికి, పత్రిక విలేకరులకు, సిబ్బందికి, పాఠకులకు మరోమారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

'నవతెలంగాణ' అనుదినం జనస్వరం

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక నవ తెలంగాణ అని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ అన్నారు. అనుదినం జనస్వరంతో ముందుకు సాగుతున్న నవతెలంగాణకు.. 9వ వార్షికోత్సవ సందర్భంగా పత్రికా యజమాన్యానికి, పత్రిక విలేకరులకు, సిబ్బందికి, పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటన కర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలు సామజిక సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ప్రజలు చైతన్యవంతం చేస్తూ సమస్యల పరిష్కారానికి పత్రిక కృషి చేస్తున్నదన్నారు. కార్మికులు రైతులు యువకులు అట్టడుగు వర్గాల మహిళల గొంతుకగా నవతెలంగాణ నిలుస్తున్నదన్నారు.

వర్గ పోరాటాల దిక్సూచి



శ్రమ దోపిడికి వ్యతిరేకంగా జరిగే వర్గ పోరాటాలకు నవతెలంగాణ దిక్సూచిగా నిలుస్తుంది. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహారిస్తుంది. పాలకులు అనుసరించే విధానాల్లోని మంచి చెడుల్ని శాస్త్రీయంగా ప్రజా కోణంలో విశ్లేషణలు చేస్తుంది. రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక ఆంశాల పట్ల అందించే వార్తలు, కథనాలు, ఆర్టికల్స్ చదవడం ద్వారా స్పష్టమైన అవగహన, శాస్త్రీయమైన దృక్పథం ఏర్పడుతుంది. పెట్టుబడిదారులు, పాలక వర్గాల ప్రయోజనాలు కాకుండా కష్టజీవులు, శ్రామికుల ప్రయోజనాల కోసం పత్రిక పనిచేస్తుంది. ముఖ్యంగా కార్మికవర్గం సమస్యల్ని ఎంచుకుని వార్తలు రాస్తుంది. పెట్టుబడిదారుల దోపిడి, కార్మిక చట్టాల ఉల్లంఘనలు, పాలకులు అనుసరించే కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల దుష్ప్రభావాలపై విశ్లేషణలు చేస్తుంది. నవతెలంగాణ పత్రిక చదవడం ద్వారా లక్షలాది మంది కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల్ని అర్థం చేసుకుని పోరాటాలు సాగిస్తున్నారు. ఆ పోరాటాల్ని మరింత ప్రోత్సహిస్తూ ప్రచారం చేస్తున్న నవతెలంగాణకు 9వ వార్షాకోత్సవ శు భాకాంక్షలు

బి.మల్లేశం,
సీఐటీయూ జిల్లా అధ్యక్షులు,
సంగారెడ్డి

పత్రికా రంగంలో నవతెలంగాణది ఉద్యమ పంథా



పత్రికా రంగంలో నవ తెలంగాణది ఉద్యమ పంథా. ఇతర పత్రికలకు రాజకీయ, ఆర్థిక, వ్యాపార ప్రయోజనాలుంటాయి. నవతెలంగాణకు మాత్రం ప్రజా ప్రయోజనాలుంటాయి. అందుకే ఉద్యమ పత్రికగా కొనసాగుతుంది. దేశంలో కార్మికులు, కర్షకులు, పేదలు, మహిళలు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు ఇలా దోపిడీ, వివక్షకు గురవుతున్న పరిస్థితి కొనసాగుతుంది. ఇన్నాళ్ల స్వాతంత్ర్య ఫలాలు కొద్దిమంది పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు తప్ప మెజార్టీ ప్రజల స్థితిగతులు మారలేదు. అందుకే నవతెలంగాణ సమ సమాజ స్థాపన సిద్ధాంత, విలువలకు కట్టుబడి ఆ దిశగా ప్రజా ఉద్యమాల్ని ముందుకు నడిపేలా తన పాత్ర పోషిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, సాహిత్యపరమైన ఆంశాల్లో శాస్త్రీయ దృక్పథం, సమగ్ర కోణాన్ని ఆవిష్కరిస్తుంది. ప్రభుత్వాల్ని ఎవరు నడుపుతున్నా ప్రజల పక్షాన నికరంగా నిలబడి వార్తలు రాస్తుంది. ప్రజా సమస్యల్ని వెలికితీస్తుంది. ప్రజల పక్షాన నిజాయితీతో కొట్లాడే, పోరాడే శక్తుల ఉద్యమాలకు అండగా నిలుస్తూ 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు.

జి.సాయిలు,
సీఐటీయూ జిల్లా కార్యదర్శి,
సంగారెడ్డి

" జర్నలిజానికి నవతెలంగాణ కొత్త నిర్వచనం"

– ఏలూరి కమలాకర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి



నవతెలంగాణ
దుబ్బాక రూరల్

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న "నవతెలంగాణ తెలుగు దినపత్రిక అసలైన జర్నలిజానికి నిర్వచనం" .అనుదినం జనస్వరం అనే నినాదంతో నవ తెలంగాణ తెలుగు దినపత్రిక జిల్లాలో ప్రజా సమస్యలను అద్దం పట్టేలా కథనాలు, వార్తాలను ప్రచురితం చేస్తుంది. అధికారుల పనితీరు, పాలకుల వైఖరిని నిరంతరం ప్రశ్నిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నవ తెలంగాణ ప్రత్యేకత. నవతెలంగాణ అంటేనే ప్రజల గొంతుక అనే ముద్రను వేసుకుంది. నేడు 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు శుభాకాంక్షలు.

ఫోర్త్ ఎస్టేట్

నలుదిక్కుల వార్తలను
పెను సవాళ్ళనెదుర్కొని
కలం బలాన్ని చాటిచెప్పుచు
బలం బలగం జనమేనంటు
జనం గోసను బలంగా వినిపించే
నవతెలంగాణ పత్రిక

నూతన రాష్ట్రంలో
అడుగులేసి పరుగేడుతున్న
ప్రజావాణీ నవతెలంగాణ
పక్షపాతాన్ని పాతరేసి
నిష్పక్షపాతంగా నిలదీసి
మొక్కవోని ధైర్యంతో
నిక్కచ్చిగా రాసి చూపే
నవతెలంగాణ పత్రిక

వయసు బేధం లేక
ఆడ మగ, పేద ధనిక
అంతా చదివే సత్య వాక్కు
బడుగుల భవితవ్యానికి
వెలుగు బాటై చూపు దిక్కు
అన్ని విషయాలతో
అలరించు నవతెలంగాణ పత్రిక

ఆటలు, పాటలు, బొమ్మలు
సాహిత్య, సంగీత సంబరాలు
విశ్వ వింతల విచిత్రాలను
రంగుల ప్రపంచాన్ని
హంగులతో తెలుపు
నవతెలంగాణ పత్రిక

-డా. బి. సుధాకర్
-సిద్దిపేట, 9849243908



అక్షర యాత్ర

ఆ.వె. నలుగురికిని మేలు నవ తెలంగాణరా
అక్షరాల చేయు అవని యందు
వార్తలందజేస్తు వరసగా ప్రేరణల్
నిత్య మీయు చుండు నిజముగాను 1

కం. పత్రిక నడుపుట కష్టము
పత్రిక చదవడమే విద్య ప్రతిరోజందున్
పత్రిక విశ్వపు పేటిక
పత్రికె ప్రజ్ఞ లకుదారి పలు విధములుగా 2

తే.గీ. బాలబాలి కలకెంతొ బాసటౌచు
కథలు, కవితలు నెన్నియో కమ్మగాను
కూర్చి నవతెలంగాణయే కూర్మి పంచు
విద్యనందజేయునెపుడూ విజయులార 3

మ.కో. రార బాలుడు గేయమున్నది రాగ మెత్తగా పాడరా
తేర పేపరు చూడు నిత్యము తేజ మెచ్చును తప్పకా
కోరినంతనె జ్ఞాన మెచ్చుచు కూర్మి పంచును పేపరే
ఓర్మి తోడనె చద్వి నంతనె నోటమన్నది తరుమురా 4

ఉత్సా. గురువు బోధ విన్నవారు గొప్ప నౌదురెప్పుడూ
తరువు తీరు మీరు కూడ తగ్గరేందు చూసినా
బరువు యనక చదివి నంత భవిత కీర్తి పొందురా
వెరువు వదిలి చదువు వారె విజ్ఞు లౌదు రెప్పుడూ 5

-పెందోట వెంకటేశ్వర్లు ,
-అధ్యక్షులు శ్రీవాణి సాహిత్య పరిషత్,
పెందట బాలసాహిత్య పీఠము
-కవి రచయిత,
తెలుగు భాషోపాధ్యాయులు సిద్దిపేట.

ప్రజల పక్షం

నవతెలంగాణ పత్రిక కాలేదెవరికి మానస పుత్రిక
నవతెలంగాణ పత్రిక నరుల పక్షం నిలిచిందిక
ప్రభుత్వానికి ప్రజలకు వా(సా)రధిగా నిలిచింది
అనతి కాలంలోనే పలు పాఠకుల హృదయాల్లోను ని(గె)లిచింది

పలు సమస్యలను లేవనెత్తి పరిష్కారం మార్గాలను చూపింది
పత్రికా రంగంలో తనకంటూ ఒక స్థానాన్ని సుస్థిరం చేసుకుంది
మేధావుల మెదళ్లనే చిలికి నవ సాహిత్య రంగానికి నాంది పలికింది
వివిధ అంశాలపై పరిశోధనా దిశగా అడుగులు వేస్తూనే ఉంది

విశ్లేషణ, వివరణ, సంశ్లేషణ, సవిరణలో తనకు తానే చాటి
ఉనికిని ఉన్నతి అసాధ్యాలను సుసాధ్యాలుగా మలచడంలో కూడా మేటి
రాజకీయ రంగాన్ని ప్రక్షాళన చేయడంలో,మార్చడంలో దిక్సూచి
భావితరాన్ని ఆలోచింప జేయడంలో చూపించాలి రుచి

నిజా నిజాలను నిగ్గు తేల్చడంలో వెనుకంజ వేయ దనాలి
కష్టాలు నిష్టురాల నెదుర్కొంటూ ముందుకేగు తూనే ఉండాలి
స్వపక్షం విపక్షం అనే తారతమ్యం చూపించదని భావించాలి
అక్షరం ఉన్నంత వరకు అవనిపై ఈ పత్రిక అజరామరం కావాలి



-ఎలికట్టె ఐలయ్య ప్రధానోపాధ్యాయులు
-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
-నాగపురి మండలం చేర్యాల
-నిత్య విద్యార్థి, కవి, రచయిత,
విమర్శకుడు, మేధావి, నిత్య పరిశోధకుడు



ప్రజా పోరాటాలకు బలం నవతెలంగాణ



బి.రాంచందర్ , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సంగారెడ్డి జిల్లా

నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంలో జరిగే అనేక పోరాటాలకు నవతెలంగాణ బలం చేకూరుతుంది. కార్మిక, కర్షక, కూలీల పోరాటాలకు నవతెలంగాణ అండగా ఉంటుంది. జహీరాబాద్ ప్రాంతంలో నిమ్జ్ నిర్వాసితులు చేస్తున్న పోరాటాలను అనేక రూపాలలో బయటకు తెచ్చిన పత్రిక నవతెలంగాణ. ఈ ప్రాంతంలో షుగర్ ప్యాక్టరీ కార్మికులకు అండగా నిలబండింది. ఈ నాడు ఉన్న అనేక పత్రికలు పెట్టుబడి దారులకు ప్రయోజనం చేకూరిస్తే, కష్ట జీవాల సాధక బాధలు తెలియజేస్తున్న పత్రిక నవతెలంగాణ.

అట్టడుగు వర్గాల సమస్యల పరిష్కారానికి వాటిని అధికారుల వద్దకు తీసుకువెళ్లడంలో నవతెలంగాణ తనకంటూ పాత్ర పోషిస్తుంది. నేడు పత్రికలు కొన్ని విధానాలకు అలవాటు పడినటువంటి తరుణంలో నవతెలంగాణ తనకంటూ ముద్ర వేసుకునేందుకు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయం. ప్రధానంగా అట్టడుగు వర్గాలకు చెందిన మెజారిటీ ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి వాటిని పరిష్కారం అయ్యేంతవరకు ప్రచురిస్తూ అధికారుల్లో చలనం తీసుకువచ్చి సమస్యను పరిష్కరించేందుకు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయం.

కార్మికుల సమస్యలే తమ సమస్యలుగా భావిస్తున్న నవ తెలంగాణ

సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎస్ మహిపాల్



నవతెలంగాణ-జహీరాబాద్

కార్మిక సమస్యలే తమ సమస్యలుగా భావించి ఆ సమస్యలను పరిష్కార దిశగా వివిధ రకాల కథనాలు వ్యాసాలు ప్రచురిస్తూ అధికారుల్లో చలనం తీసుకొచ్చేందుకు తీసుకొచ్చేందుకు నవతెలంగాణ పత్రిక చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమైందని అన్నారు. ఈ కృషి మునుముందు ఇంకా కొనసాగి కార్మికుల సమస్యల పరిష్కారానికి దిశ గా నాంది వేయాలని ఆకాంక్షించారు. వివిధ సమస్యలతో కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్నటువంటి నూతన చట్టాలతో కార్మికులపై వస్తున్నటువంటి పని భారం , వత్తిళ్ల, చట్టాల మార్పుతో కార్మికులపై వస్తున్నటువంటి రకరకాల వేధింపులను ముందే కార్మికులకు తెలియపరిచే వారిని ఐక్యపరిచేందుకు చేస్తున్నటువంటి కృషి కేవలం నవతెలంగాణకు మాత్రమే దక్కుతుం దని వారు అన్నారు.





















అనుదినం, జనస్వరం నవ తెలంగాణ

-కార్మిక కర్షక ఉద్యోగులకు బాసట నవ తెలంగాణ
-జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం
నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా అనుదినం ప్రజలకు గొంతుకై జనస్వరం వినిపిస్తున్న నవ తెలంగాణ దినపత్రిక ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిత్యం ప్రజల పక్షాన ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలుస్తుందని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం అన్నారు. నవ తెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, కర్షక, ఉద్యోగులకు నవ తెలంగాణ పత్రిక ప్రజాపక్షంగా ఉంటూ వారి సమస్యల కోసం నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు .తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోటి ఆశలను ఆశయాల నెరవేర్చే విధంగా నవ తెలంగాణ ప్రజల ఆదరణతో ముందుకు సాగుతుందని అన్నారు. భవిష్యత్తులో ప్రజల సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు.

నవతెలంగాణ ప్రజల పత్రిక

- టీఏస్ యూటీఎఫ్ దుబ్బాక మండలశాఖ అధ్యక్షులు బొంబాయి శీను
నవతెలంగాణ - దుబ్బాక రూరల్



నవతెలంగాణ తెలుగు దినపత్రిక ప్రజల పక్షాన నిలుస్తుంది. ప్రజలు, కార్మిక వర్గాలు వారి సమస్యల పరిష్కకరం కోసం చేస్తున్న ఉద్యమాలను ప్రచురిస్తూ, అటు ప్రజలు, ఇటు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తుంది. పాలక ప్రభుత్వంలోని మంచి, చెడులను సమాజానికి వివరిస్తుంది. నిజా లను నిర్భయంగా చెబుతూ ప్రజా గొంతుకగా నిలుస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక. ప్రజా పక్షం వహిస్తూ, పాలక ప్రభుత్వ విధానాలను నిషితంగా విమర్శిస్తూ ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న ఏకైక దినపత్రిక. ఈ పత్రిక ప్రజలందరిదీ. మరింత అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ, 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

ప్రజా పోరాటాలకు నవతెలంగాణ పత్రిక ఒక దిక్సూచి



నవతెలంగాణ దినపత్రిక తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు. అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ సమస్యలపై తనదైన శైలిలో వార్తలు ప్రచురించడం అది ప్రజల గొంతుక ఉండడం అభినందనీయం. ప్రజా పోరాటాలు నిర్మించే వర్గాలకు నవతెలంగాణ ఒక దిక్సూచి. నవతెలంగాణ పత్రిక పాఠకుల మన్ననలు పొంది రాష్ట్రంలో అత్యధిక సర్క్యులేషన్‌తో అభివృద్ధి మార్గంలో పయనించాలని ఆశిస్తున్నాను.

-కొడిపల్లి ప్రశాంత్ కుమార్
టీఎస్‌యూటీఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చేర్యాల

సమాజానికి ఉపయోగకరమైన పత్రిక 'నవతెలంగాణ'



సమాజంలో పత్రికల పాత్ర చాలా క్రియాశీల కమైంది. అందులో నవతెలంగాణ పత్రిక గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధికి మంచి సూచనలు, సలహాలు ఇచ్చిందన్నారు. ఈ పత్రిక సమాజానికి ఉపయోగకరమైన పత్రిక అని అన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు, యువత చైతన్యం, సమాజంలో అరాచకాలు అసమానతలపైన నిర్భయంగా నవతెలంగాణ వార్తలు రాస్తుంది అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పటికప్పుడు మేమున్నామంటూ ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా పత్రిక ఉండాలని కోరుతున్నాను అన్నారు. మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో అభివృద్ధిపై ప్రత్యేక కథనాలు అందించిందన్నారు. నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

-బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుంటుక రాజు.

ప్రజల పక్షాన పోరాడుతున్న 'నవతెలంగాణ'

నవతెలంగాణ-గజ్వేల్



ప్రజల పక్షాన నిలబడి నిత్యం ప్రతి అక్షరాన్ని ప్రజల కోసమే 'నవతెలంగాణ' దిన పత్రికలో ప్రచురిస్తున్నారని గజ్వేల్ బీఆర్ ఎస్ పార్టీ నేత గంగిశెట్టి రవీందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా నవతెలంగాణగా, అంతకుముందు ప్రజాశక్తిగా ప్రజల మన్నలు పొంది ముందుకు సాగుతుందన్నారు. ఒకపక్క ప్రజా సమస్యలు వెలికితీస్తూ వాటి పరిష్కారం దిశగా ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తుందన్నారు. ప్రతిరోజు ప్రజల ముంగిట నవతెలంగాణ ఉంటుందన్నారు. గ్రామాల్లో వున్న సమస్యలపై ప్రతిబింబించేలా కథనాలు అందిస్తుందన్నారు. మునుముందు మరిన్ని మంచి కథనాలు అందించి ఆదరణ పొందాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో అనేక సమస్యలపై వార్త సేకరణ చేసి సమస్యలను పరిష్కరించిందన్నారు.

-బీఆర్ ఎస్ పార్టీ నేత గంగిశెట్టి రవీందర్

విలువలతో కూడిన పత్రిక 'నవతెలంగాణ'

నవతెలంగాణ-గజ్వేల్



మీడియా రంగంలో విలువలతో కూడిన పత్రికగా 'నవతెలంగాణ' కు ప్రత్యేక స్థానం ఉన్నది. గత తొమ్మిదేళ్లుగా ప్రజా సమస్యలపై స్పందిస్తూ అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా పనిచేస్తూ ముందుకు సాగుతుంది. క్షేత్రస్థాయిలో ప్రజా ఆదరణ పొందుతున్న నవతెలంగాణ మరిన్ని శిఖరాలను అందుకోవాలని ఆశిస్తున్నా. గతంలో ప్రజాశక్తిగా ఉన్న దినపత్రిక దినదిన అభివృద్ధిలో భాగంగా, రాష్ట్ర ఆవిర్భవంలో భాగంగా నవతెలంగాణగా మన ప్రాంతంలో ఆవిర్భవించింది. అన్ని సామాజిక వర్గాలకు చెందిన అంశాలను జోడించి మంచి కథనాలను అందిస్తుంది. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రసిద్ధిగాంచిన పత్రికల్లో నవతెలంగాణ ఒక్కటే గాడి పల్లి భాస్కర్ తెలిపారు. వార్త కథనాలే పెట్టుబడిగా దినపత్రిక ప్రజల ముందు ఉంటుందన్నారు. భవిష్యత్తులో నవతెలంగాణ మరిన్ని శిఖరాలను అధిరోహించి ప్రజల మన్నలు పొందాలని ఆశిస్తున్నానన్నారు.

-మున్సిపల్ మాజీ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు గాడి పల్లి భాస్కర్

పేదల పక్షాన నిలబడే పత్రిక 'నవతెలంగాణ'

నవతెలంగాణ-మద్దూరు



నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల సమస్యలను వెలికితీస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న పత్రిక 'నవతెలంగాణ' పత్రిక అని ఆయన అన్నారు. నవతెలంగాణ పత్రిక తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇలాగే ప్రజల పక్షాన నిలబడి నిజమైన వార్తలు రాస్తూ ప్రజలకు అండగా నిలవాలని ఇలాంటి వార్షికోత్సవాలు మరెన్నో నిర్వహించుకోవాలని అన్నారు

-మద్దూరు ఎస్ఐ షేక్ మహబూబ్

ప్రజల గొంతుక 'నవతెలంగాణ'

- అనుదినం జన స్వరంగా ప్రశంసలు
- ప్రశంసలతో పాటు విమర్శలకు సమానత్వం

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రమాణాలే ప్రథమ ప్రాధాన్యత భావించి ప్రజల గొంతుకగా శాస్త్రీయ దృక్పథంతో ప్రజా పోరాటాలను విజయతీరాలకు చేర్చే పాత్ర పోషిస్తూ తనదైన శైలిలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ, దేశ సమగ్రత, సమైక్యత కోసం కృషి చేస్తూ పత్రికా రంగంలో నూతన ఒరవడితో నిష్పక్షపాతంగా ముందుకు సాగుతోంది నవతెలంగాణ దినపత్రిక. ఆర్థిక వనరులు లేకపోయినా ప్రజలు, పాఠకులు, సామాజిక చైతన్యంతో పత్రికా రంగాన్ని ప్రోత్సహించే వ్యక్తులు, సంస్థల సహాయ సహకారాలతో ముందుకు సాగుతోంది. ఎన్నో విపత్కర పరిస్థితుల్లో కష్టకాలాన్ని సైతం మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రంలో నిలబడింది నవతెలంగాణ పత్రిక. యాజమాన్యం, సిబ్బంది, పాత్రికేయుల సమిష్టి కృషితో అనేక ఆటుపోటులకు తట్టుకుని తన 8వ వార్షికోత్సవాన్ని నిర్వహిం చుకుం టుంది. కార్మికులు, కర్షకులు, రైతులు, కూలీలు, మహిళలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాల గొంతుకగా తన వార్తలు, కథనాలు, విశ్లేషణలను అందిస్తోంది. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలను ప్రజల కోణంలో విశ్లేషిస్తూ సరైన అంచనా కట్టి ప్రజలకు స్పష్టమైన దృక్పథాన్ని అందిస్తోంది. మూఢ విశ్వాసాలు, నమ్మకాల డొల్ల తనం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వాన్ని ఎత్తిచూపుతూ..ప్రజా పోరాటాల్ని ప్రతిభింబించే విదంగా వార్తల్ని ప్రచురిస్తోంది. ప్రజలెదుర్కొంటున్న సమస్యల్ని కనిపెట్టి పాలకుల దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్దిష్టమైన అంశాలతో కథనాలను ప్రచురిస్తుంది. వ్యాపారం కోసం, లాభాల కోసం, రాజకీయ లబ్ది కోసం, వ్యక్తుల మెప్పుకోసం కాకుండా సమాజ హితం కోరుతూ నవతెలంగాణ దినపత్రిక తన ప్రత్యేకతను చాటుకుంటోంది. బెజ్జంకి మండలంలో ప్రతినోట నవతెలంగాణ ప్రత్యేక పాఠకాదరణ పొందింది. మండలంలో నవతెలంగాణ అనుదినం జన స్వరం నినాదంతో ప్రజలకు, ప్రజాప్రతి నిధులకు, అయా రాజకీయ పార్టీల నాయకులకు, అధికారులకు వార్తల్ని అందిస్తోంది. పక్షపాతం లేకుండా సబ్బండ వర్గాల సమస్యలు, ప్రభుత్వ భూముల అక్రమణ, భూ నిర్వాసితుల సమస్యలు, అక్రమ ఇసుక, మట్టి రవాణాలు, రైతులు, కార్మికులు, అధికారులు, అయా రాజకీయ పార్టీల నాయకుల వైఫల్యాలు, వ్యవసాయం, అభివృద్ధి, విద్య, వైద్య, ఉపాధి రంగాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వంటి వాటిపై అక్షరాల్ని ఆయుధం చేసి అనునిత్యం వార్తలను నిర్భయంగా అందిస్తూ ప్రశంసలతో పాటు విమర్శలను సమానత్వంతో స్వీకరిస్తూ అత్యత ఆదరణ పొందుతోంది.

నిర్భయంగా రాస్తేనే పత్రిక పటిష్టత



పత్రికలు ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేసే వారధిగా నవతెలంగాణ దినపత్రిక తన వంతు కృషి చేయడం శుభపరిణామం. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. అధికారులు తమ పరిధిలో ఉన్న సమస్యలను మాత్రమే పరిష్కరించేల చోరవ చూపుతారు. తమ పరిధిలో లేని సమస్యలను అయా అధికారుల దృష్టికి తీసుకువెళ్తారు. నిజాలు నిర్భయంగా రాస్తేనే పత్రిక పటిష్టత మేరుగుపడుతోంది. సంయమనంతో పత్రికలు పని చేయాలనేది సూచన మాత్రమే. నవతెలంగాణ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-ప్రవీన్,ఎంపీడీఓ,బెజ్జంకి

సమస్యలకు పరిష్కారం సూచిస్తే బాగుంటుంది



పత్రికల్లో వచ్చిన వార్తలను ప్రజలు చదివి నిజాలని నమ్మి విదంగా ఉండాలి. వార్తలను నిజాయి తీగా వ్రాశారనే భావన ప్రజల్లో కలగాలి. అప్పుడే పత్రికలు ప్రమాణాలు పాటిస్తాయనే నమ్మకం ప్రజల్లో ఏర్పడుతుంది. ఉహగానాలు వ్రాసేటప్పుడు పరిశీలించి వ్రాయాలి. పత్రికల్లో వచ్చిన సమస్యలకు తమదైన శైలిలో పరిష్కార మార్గం సూచించే విదంగా ఉంటే బాగుంటుంది. వార్షికోత్సవం నిర్వహించుకుంటున్న నవతెలంగాణ దిపత్రికకు శుభాకాంక్షలు.

-శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ బెజ్జంకి

ప్రజల పక్షాన నిలబడడం లక్ష్యం



ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తోంది నవతెలంగాణ దినపత్రిక. ప్రజా సమస్యలను ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో నవతెలంగాణ దినపత్రిక ప్రత్యేక స్థానం సంపాది ంచుకుంది. ప్రజల పక్షాన నిబడడమే లక్ష్యంగా పని చేస్తున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-ఉప్పులేటి బాబు,స్వేరోస్ నెట్ వర్క్ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యుడు

నాటి సీపీఐ(ఎం) పాదయాత్ర పుణ్యమే నేటి ప్రాజెక్టుల నిర్మాణాలు

- సింగూరు జలాలు జిల్లాకే దక్కాలని డిమాండ్





నవతెలంగాణ-గజ్వేల్

నాడు సాగునీరు ప్రాజెక్టు లేక మెతుకు సీమ మెతుకు కోసం వెతుకులా డిన సమయంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 2005లో సింగూరు జలాలు మెతుకు సీమకే చెందాలని ఉద్దేశంతో పాదయా త్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో ప్రత్యేకంగా ప్రాజెక్టుల నిర్మాణం పై చర్చ జరిగింది. సింగూర్ జలాలు కేటాయించి మెతుకు సీమను సమగ్ర అభివృద్ధి చేయాలని నినాదంతో పాదయాత్ర చేపట్టింది. సింగూరు నుంచి దాదాపు 1560 కిలోమీటర్లు పాదయాత్ర 46 రోజులపాటు అప్పుడున్న ఉమ్మడి మెదక్ జిల్లా 45 మండలాల్లో ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయా త్రకు సీపీఐ(ఎం) నాయకులు చుక్క రాములు నాయకత్వం వహించగా సభ్యులుగా మాణిక్యం, శ్రీనివాస్ ఉన్నారు. పార్టీ జిల్లా నాయకత్వం పూర్తిగా పాదయాత్రలోనే పాల్గొని విజయవంతం చేసింది. అదే సమయంలో అప్పటి ప్రభు త్వం ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కాలేశ్వరం దేవాదుల ప్రాజెక్టులకు నిర్మాణా నికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత రాజకీయ సమీకరణాల భాగంగా 2001 నుంచి తెలంగాణ ఉద్యమం ప్రారంభం కావడం 2014లో ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. గతంలో మెతుకు సీమ సీపీఐ (ఎం) చేపట్టిన పాదయాత్రను గుర్తు చేసుకున్న పదేళ్ల అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రాజెక్టులకు ఆలోచన చేయడం పాదయా త్ర స్ఫూర్తిని పలువురు చర్చించుకోవడం కనిపించింది. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ జలాశయాలు, రంగనాయక సాగర్ ప్రాజెక్టు రావడానికి ఉద్యమం ఎంతో ఉపయోగపడిందని ఇప్పటికే చర్చించుకుంటున్నారు. ఆ సమయంలో ప్రజాశక్తి ఎంతో పనిచేయగా ప్రస్తుతం ఈ రెండు ప్రాజెక్టులకు నిర్వాసితుల త్యాగాన్ని నవ తెలంగాణ ఎప్పటికప్పుడు ప్రశంసిస్తూ ముందు సాగింది.

నవతెలంగాణ ప్రజల పక్షం

నవతెలంగాణ-చేర్యాల



నవతెలంగాణ ప్రజల సమస్యల పట్ల, నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ నిత్యం అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రాజకీయాలను, పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ దేశ సంపదను పెంచే ప్రజల, శ్రమజీవుల బాగు కోసం, వారి హక్కుల కోసం నికరంగా నిలబడి వాస్తవాలను ప్రతిరోజు ప్రజలకు తెలియపరుస్తూ కార్మిక వర్గ దృక్పథంతో ఎన్ని ఒడు దొడుకులు, కష్టాలు, సమస్యలు ఎదురైన తన కార్మిక వర్గ పక్ష పాత వైఖరి నుంచి ఏమాత్రం వైదొలగకుండా కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్న పాలకులను ఎండగట్టే దానిలో వెనుకడుగు వేయకుండా నిలిచి ఉన్న పత్రిక నవతెలంగాణ. నా దృష్టిలో ప్రస్తుతం ఉన్న పత్రికలన్నింటినీ పరిశీలిం చినప్పుడు నవతెలంగాణ దినపత్రిక నెంబర్ వన్ గా నిలుస్తుంది. మన దేశ పరిస్థితులను ప్రస్తుత మున్న బడుగు, బలహీన, మధ్యతరగతి, శ్రమజీవు ల స్థితిగతులను కళ్ళకు కట్టినట్టు వాస్తవాలను ప్రజలందరికీ తెలియపరిచే పత్రిక నవతెలంగాణ. దేశ సంపదను దినదినం దోచుకుంటూ దేశాన్ని కార్పొరేటు శక్తులకు కట్టబెట్టే రాజకీయ నాయకుల గుట్టును విప్పే పత్రిక నవతెలంగాణ. చరిత్రను విశ్లేషిస్తూ అభివృద్ధి మార్గంలో నవ సమాజ స్థాపన కోసం ముందు తరాలకు మార్గదర్శిగా నిలుస్తున్నది నవతెలంగాణ. ఈ పత్రిక దినదినం ఇంకా అభివృద్ధి చెంది ప్రజలందరికి అందుబాటులోకి రావాలని మార్పును కోరే ప్రతీ ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు, చైతన్య పూరిత చేయూతను నవతెలంగాణ పత్రికకు అందించాలని కోరుతూ.... నవ తెలంగాణ శ్రేయోభిలాషి......

-కొంగరి వెంకట మావో
సీపీఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి, సిద్దిపేట జిల్లా
9493260068

కార్మిక వర్గం,పేదలకు గొంతుక నవ తెలంగాణ

నవతెలంగాణ -గజ్వేల్



ప్రజా సమస్యలపై మార్గదర్శకం చూపే నవతెలంగాణ పత్రిక కార్మికుల ఆలోచనతో ఉద్యోగుల, కార్మికుల సమస్యలతో పాటు పేద ప్రజల సమస్యలు, రైతులు సామాజికంగా వెనుకబడిన పేదల కోసం, కుల అణిచివేత వ్యతిరేకంగా పాటుపడుతున్న పత్రిక నవతెలంగాణ. ఉద్యోగులు సమస్యలపై పోరాటం చేసినప్పుడు మంచి ప్రచురణ చేస్తుంది. పట్టణం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కథనాలను ప్రజల అభిప్రాయాలను తెలియజేస్తుంది. కార్మికవర్గం, పేదలు ఉద్యమించినప్పుడు మీకు అండగా ఉంటా అంటూ కార్మిక వర్గం పేదల గొంతుక గా పనిచేస్తుంది. కథనాల రూపంలో సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది. నిత్యం సమాజానికి ఉపయోగపడే కథనాలు అందజేస్తూ రాజకీయ ఆర్థిక చైతన్యాన్ని సామాజిక స్పృహను కల్పిస్తుంది. నవ తెలంగాణ పత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యజమాన్యానికి విలేకరులకు శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము

-సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

కార్మికులు, కర్షకులే నవతెలంగాణ ఎజెండా

నవతెలంగాణ-గజ్వేల్



కార్మికులు, కర్షకులు సమస్యల ఎజెండగా నవతెలంగాణ దినపత్రిక పనిచేస్తుందని సీపీఐ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు బట్టు దయానంద రెడ్డి అన్నారు. ప్రజాశక్తిగా, నవతెలంగాణగా రాష్ట్రంలో 43 ఏళ్లుగా ప్రజల పక్షాన పోరాటం చేస్తూ అనేక సమస్యలను వెలికి వెలికితీస్తుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో నవతెలంగాణ దినపత్రిక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి పరిష్కారం నవతెలంగాణ దినపత్రిక కృషి చేస్తుందన్నారు. రైతు సమస్యలు, అన్ని సామాజిక ఆర్థిక కోణాల్లో వార్త సేకరణ చేస్తుందన్నారు. భవిష్యత్తులో మరింత ఎదగాలని ఆశిస్తున్నారు.

-సీపీఐ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు బట్టు దయానంద రెడ్డి

కేసీఆర్ హయంలోనే గజ్వేల్ అభివృద్ధి

- కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు నియోజకవర్గం గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే కేసీఆర్ హయంలోనే అని 20వ వార్డు కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డి అన్నారు. ఆయన నవతెలంగాణతో మాటాడుతూ గత పదేళ్లుగా అనేక అభివృద్ధి పనులు కొనసాగిన మిగిలి పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయాలని కోరారు. రింగ్ రోడ్డు, కోట మైసమ్మ రోడ్డు పూర్తి చేయవలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వంలో రూ.170 కోట్లు మంజురై ఉండగా కాంగ్రెస్ అధికారంలోకి రాగా వాటిని రద్దు చేశారని తిరిగి ఆ నిధులను తీసుకొచ్చి గజ్వేల్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ˉ మున్సిపల్‌కు మంజూరైన నిధులను తీసుకొచ్చి సీసీ రోడ్లను, మురికి కాలువలును పూర్తిచేయాలని కోరారు. మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి గతంలో శరవేగంగా జరిగిందని అన్నారు. కళ్యాణ్ లక్ష్మీ, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా, కేసీఆర్ కిట్టు తదితర పథకాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ ఆపరేషన్లు పెరిగాయి అంటే కేసీఆర్ కిట్టు వల్ల పెరిగినట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ సామాజిక వర్గాలకు కేసీఆర్ పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. రైతు రుణమాఫీ చేసినప్పటికీ పెన్షన్, మహిళలకు రూ.2500, కౌలు రైతులకు రూ. 15వేలు, వ్యవసాయ కూలీ లకు రూ. 15వేలు ఇస్తానని ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. 6 గ్యారం టీల్లో కేవలం బస్సు ప్రయాణం మినహా మిగతా సంక్షేమ పథకాలు పూర్తిస్థా యిలో అమలు కాలేదన్నారు. వాటన్నిటి అమలు చేయాలని కోరారు.

గజ్వేల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం

- పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు అన్నారు. నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల వరకు మరింత బలోపేతం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ రైతుల్లో మంచి స్పందన తీసుకొచ్చిందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతు రుణమాఫీ సకాలంలో చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి వుండి ఆగస్టు 15 లోపు మూడు విడుదల రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటిలో రుణమాఫీ జరిగిందని అన్నారు. రైతు సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేదలకు కొంత భారం తగ్గిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కూడా పేదలకు కొంత భారం తగ్గిందుకే ఈ పథకాన్ని మళ్లీ తీసుకొచ్చారన్నారు. గజ్వేల్ పట్టణంలో ఇల్లు లేని పేదలకు ఇండ్లు ఇచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టగానే ఇల్లు లేని వారికి గుర్తించి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గత ప్రభుత్వం పేదలను మోసం చేసిందని పేర్కొన్నారు.

నీతికి, నిజాయితీకి నిలువెత్తు రూపం 'నవతెలంగాణ'



నవతెలంగాణ నీతికి నిజాయితీకి నిలువెత్తు రూపంగా, జర్నలిజానికి నిజమైన అర్థాన్ని చూపిస్తూ..సమాజంలో జరుగుతున్న అసమానతలు, అన్యాయాలను పత్రికా రూపంలో యావత్ సమాజానికి తెలియజేస్తూ నిరంతరం ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా సమస్యల పరిష్కారానికి సారధిగా నిలుస్తున్న తెలుగు నేలపై తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకుని ముందడుగులు వేస్తున్న నవతెలంగాణ యాజమాన్యానికి, సైనికుల వలె పనిచేస్తున్న నవతెలంగాణ జర్నలిస్టులకు ఇవే మా శుభాకాంక్షలు

-రామగల్ల నరేష్
ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చేర్యాల

ప్రజల పక్షమే 'నవతెలంగాణ'



నవతెలంగాణ- గజ్వేల్

ప్రజల పక్షానే నవతెలంగాణ ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్యాణ్కర్ శ్రీనివాస్ అన్నారు. గత తొమ్మిదేళ్లుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలకు నవతెలంగాణ పరిష్కారానికి కథనాలు అందించిందని ఆయన గుర్తు చేశారు. గతంలో ప్రజాశక్తిగా ఎంతో గుర్తింపు పొందిన దినపత్రిక నవతెలంగాణ అదే దిశగా ముందుకు వెళుతుందన్నారు. అధికారులు, ప్రభుత్వంకు అనేక సామాజిక ఆర్థిక సమస్యలను దృష్టి సారించేలా చేస్తుంది.

బీఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్యాణ్కర్ శ్రీనివాస్

సామాజిక సేవలు చేయడంలో తృప్తి

- తాత స్ఫూర్తితో రాజకీయాల్లోకి
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేతి చిన్న సంతోష్



నవతెలంగాణ-గజ్వేల్



ఉన్నంత చదువులు చదివి ఆపై ఉద్యోగం వదిలించుకొని సామాజిక సేవ చేయాలని లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేతి చిన్న సంతోష్ ముందుకు వెళ్తున్నారు. గజ్వేల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీపీ నేతి చిన్న రాజయ్య, మనుమడు ప్రస్తుతం మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి కుమారుడు సంతోష్ సామాజిక సేవల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి పలువురికి సహాయం చేస్తున్నారు. గజ్వేల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా 15 ఏళ్లు, ఎంపీపీగా మూడేళ్లు గజ్వేల్ మండలానికి సేవలందించిన రాజయ్య గుప్తా మనుమడు సంతోష్ రాజకీయాల్లో తాతను ఆదర్శంగా తీసుకుంటానని ఆయన చెప్పారు. గజ్వేల్ నుంచి మెదక్ జిల్లా రాజకీయాల్లో రాజయ్య రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించి మంచి గుర్తింపు పొందారు. తండ్రి నేతి చిన్న రాజమౌళి ఇరిగేషన్ శాఖలో పనిచేసి మంచి అధికారిగా పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. తండ్రి రాజయ్య రాజకీయాల్లో మంచి పేరు తెచ్చుకున్న తరుణంలో తాను ప్రజాసేవకై 2018లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రెండవ మున్సిపల్ చైర్మెన్‌గా గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌కు ఎన్నికై గత నాలుగున్నరేళ్లుగా సేవలందిస్తున్నారు. మచ్చలేని రాజకీయ నాయకులుగా తండ్రి కొడుకులు తెచ్చుకోగా అదే దారిలో రాజకీయ రంగ ప్రవేశం చేసి తోటి స్నేహితులే కాదు సిద్దిపేట జిల్లాలో యువతలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న సంతోష్ భవిష్యత్తులో రాజకీయంగా తాతను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తానని చెప్తున్నారు.

కరోనా సమయంలో....

2020, 2021 కఠినమైన కరోనా వైరస్ సమయంలో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారు. బయటకి వెళ్ళని ప్రజల కోసం ప్రాణాలు తెగించి వారు ఉన్న చోటుకి వెళ్లి సహాయం అందించారు. ఫ్రెండ్ ఫర్ యు సంస్థ ద్వారా కరోనా సమయంలో నిరుపేదలకు బియ్యం, నిత్యవసర వస్తువులు, ఆర్థిక సాయం అందించారు. ఇప్పటికే పలువురు సంతోష్‌ను జ్ఞాపకం చేసుకుంటున్నారు.

ఒక వేదిక మీదికి స్పోర్ట్

గజ్వేల్ ప్రాంతంలో ఉన్న క్రీడా అసోసియేషన్ ఒకే వేదిక పైకి తీసుకొచ్చి గజ్వేల్‌లో 25 ఎకరాల క్రీడా హబ్బును నిర్మించేందుకు సిద్దిపేట జిల్లా వాలిబాల్ అసోసియేషన్ అధ్యక్షులుగా నేతి సంతోష్ కృషి చేశారు. గత ప్రభుత్వంలో స్థలం కేటయించినప్పటికీ పూర్తిస్థాయిలో పని కాలేకపోయింది. అయితే క్రీడా హబ్ సాధనకు వాలీబాల్, ఫుట్బాల్, కబడ్డీ, కోకో క్రికెట్,తదితర క్రీడా కమిటీలను ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి స్థలాన్ని మాత్రం సాధించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుల కృషితో ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల సంబంధించిన క్రీడలను గజ్వేల్‌లో ఏర్పాటు చేసి సంతోష్ అందరి మన్నలు పొందారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాల బాలికలు, క్రీడ నిర్వాహకులు అభినందించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సొంత డబ్బులతో క్రీడలు నిర్వహించి శభాష్ అనిపించుకున్నారు. అదేవిధంగా ఉన్నంత ఉద్యోగం సాఫ్ట్వేర్ ఐటి రంగంలో డెలివరీ హెడ్‌గా పనిచేసి అక్కడ కూడా మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు.

ఉన్నంత స్థాయి వేతనం వదిలి

ఉన్నంత స్థాయి వేతనం వదిలి ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో గజ్వేల్‌లో స్థిరపడ్డారు. పనిచేసి సొంత ఊరులోనే సేవలు చేయాలని ప్రజలకు, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు అందుబాటులో ఉండాలని లక్ష్యంతో గజ్వేల్‌లోనే ఉంటూ ప్రజలకు తన పరిధిలో ఉన్న సేవలందిస్తున్నారు. సాఫ్ట్వేర్ రంగంలో ఎన్నుకొని గజ్వేల్ ప్రాంతంలో అనేక మందికి ఉపాధి అవకాశాలు తన పరిధిలో ఉన్న ఉద్యోగాలను కల్పించి యువత తల్లిదండ్రుల దీవెనలు పొందుతున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా సంతోష్ పేదల మన్నలు పొందుతున్నారు. డేటక్ పరిశ్రమ ఏర్పాటు చేసి అందులో సుమారు 25 మందికి సాఫ్ట్వేర్‌లకు ఉపాధి కల్పిస్తున్నారు. వైశ్య ఫెడరేషన్ ద్వారా సిద్దిపేట జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. గజ్వేల్ పట్టణంలో వైశ్య భవనం తో పాటు ఇటీవల కన్యకామేశ్వరి దేవాలయాన్ని నిర్మించేందుకు కంకణం కట్టుకొని ముందుకు సాగుతున్నారు. గత ప్రభుత్వం కృషితో స్థలం సాధించి ఆర్యవైశ్యుల సమిష్టి నిర్ణయంతో ఈ దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. అంతేకాకుండా గజ్వేల్ పట్టణంలో రియల్ రంగంలో అడుగుపెట్టి అక్కడ కూడా మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటున్నారు. చిన్ననాటి నుంచి చదువులో చురుకుతనం ఉండటంతో నేతి చిన్న సంతోష్‌కు మంచి భవిష్యత్తు ఉందని రాజకీయ పరిశీలకులు ప్రజలు భావిస్తున్నారు.

ఉద్యోగుల్లో ఎందుకు ఆందోళన..? దాన్ని ప్రభుత్వం ఎట్లా పరిష్కరిస్తుంది..?

- కొత్త పెన్షన్ విధానం మీద ఉద్యోగులు తీవ్ర మనోవేదనకు గురి చేస్తుంది

2004 జనవరి కేంద్రం, 2004 సెప్టెంబర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తర్వాత ఉద్యోగంలోనికి వచ్చిన ఉద్యోగులు తమ ఉద్యోగ విరమణ తర్వాత వచ్చే పెన్షన్ చూసిన తర్వాత వారి హృదయం చలించిపోతుంది. ఉమ్మడి మెదక్ జిల్లా కు చెందిన కోడూరి చంద్రయ్యకు పదవి విరమణ తర్వాత వచ్చే పెన్షన్ రూ.720 కూడా లేదు. చేర్యాలకు చెందిన భాగ్యలక్ష్మి అనే ఉపాధ్యాయురాలుకు వచ్చే పెన్షన్ రూ.690, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన దొంతరబోయిన దైవదినంకుపెన్షన్ రూ.1124, నిర్మల్‌కు చెందిన దివ్యాంగ ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డికి పెన్షన్ రూ.800 పాయలు. సంతోష్ రెడ్డి ఊద్యోగంలోకి రాకుండా వుండి వుంటే ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ కన్న తక్కువ అంతే కాదు అన్ని ప్రభుత్వ సౌకర్యాలను వారి కుటుంబ నష్ట పోవాల్సి వచ్చింది. ఇప్పటి వరకు కొత్త పెన్షన్ విధానంలో గరిష్ఠ పెన్షన్ రూ.3500 మాత్రమే సిద్దిపేట కు చెందిన పదవి విరమణ చెందిన ఒక డాక్టర్ పొందుతున్నారు. కొత్త పెన్షన్ విధానం అమలు ప్రారంభంలో కొంత మంది ఉద్యోగ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలకు వత్తాసు పలికే నాయకులు కొత్త పెన్షన్ అమలు అయితే ఉద్యోగులకు కోట్లు వస్తాయి అని చెప్పి కొత్త పెన్షన్ లోకి తీసుకు వచ్చి జనవరి 2004 కేంద్రంలో, సెప్టెంబర్ 2004 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగంలోకి వచ్చిన ఉద్యోగుల గొంతు నొక్కరు.దేశవ్యాప్తంగా, అన్ని రాష్ట్రాల ఉద్యోగులు చనిపోయిన, పదవి విరమణ చేసిన ఉద్యోగుల పరిస్థితి గమనించి పోరాట బాట పట్టారు. కేంద్రం, రాష్ట్రాల్లో ఉద్యోగుల ఆందోళనలను గుర్తించి చనిపోయిన ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్ ఇచ్చారు. అంతే కాకుండా చనిపోయిన, పదవి విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యుటీ ఇచ్చారు. అయినా ఉద్యోగుల ఆందోళన పూర్తిగా విడువకుండా పోరాటం కొనసాగిస్తున్నారు. పెన్షన్‌తో కనీసం జీవిత చరమాంకంలో మందు బిళ్లలు కూడా కొనే పరిస్థితి కూడా లేదు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల ఆందోళనను గుర్తించి రాజస్థాన్, ఛత్తీస్ఘడ్, జార్ఖండ్, పంజాబ్ , హిమాచల్ ప్రదేశ్‌లో ఉద్యోగులకు పాత పెన్షన్ పునరుద్ధరణ చేశారు. ఇంతకు ముందు మన రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో పార్టీలు ఉద్యోగుల ఆందోళనను పట్టించు కాకపోవడంతో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచారు. దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ స్థానాలు రావడంలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాత్ర ఎంతో వుంది. కేంద్రంలో వున్న బీజేపీ ఇది గుర్తించి ఎన్‌పీఎస్‌లో మార్పులు తెచ్చింది. కానీ అది ఉద్యోగుల ఆందోళనను ఏ మాత్రం తగ్గించలేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు కూడా నిర్భయంగా తిరస్కరిచాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఒకటే మాటలో "ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వం" ఎప్పుడు కూడా విన్-విన్ విధానంలో వుండాలి అని నొక్కి వక్కాణించారు. వారు కేంద్ర ప్రభుత్వానికి ఒకటే మాట చెప్పారు. అది పాత పెన్షన్ పునరుద్ధరణ మాత్రమే మాకు ఆమోదయోగ్యం అని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏర్పడగానే పీఎఫ్ఆర్‌డీఏ నుంచి లేఖ వచ్చింది. మీరు మీ ఉద్యోగులకు ఎన్‌పీఎస్‌లోనే కొనసాగిస్తారా లేక పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తారా అని లేఖ వస్తే అప్పటి ఉద్యోగుల స్నేహ ప్రభుత్వం అని అనుకునే పార్టీ ఉద్యోగులను కానీ, ఉద్యోగ సంఘాల నాయకులను కానీ సంప్రదించకుండా మేము ఎన్‌పీఎస్‌లోనే కొనసాగుతామని తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వులు 28, 2014 ఆగస్టు 23లోనే ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల నోట్లో మట్టి కొట్టారు. ఇది గమనించిన ఉద్యోగులు 2016 నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు ఆందోళన బాట పట్టి,రకరకాలైన ఉద్యమాలు చేశారు. వీరీ ఆందోళనతో ప్రభుత్వం 2018లో గ్రాట్యుటీ 2021లో ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేశారు. ఉద్యోగుల డిమాండు అయిన పాత పెన్షన్ పునరుద్ధరణ (1980 పెన్షన్ రూల్) చేయకపోవడంతో అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మొత్తం పాత పెన్షన్ పునరుద్ధరణ హామీనీ నమ్మి కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ కూడా తొందరగా సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తే ఉద్యోగుల ఆందోళనను తొందరగా తగ్గించండి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1 నుంచి పాత పెన్షన్ స్థానంలో కొత్త పెన్షన్ (సీపీఎస్ కాంట్రిబ్యూటనరీ పెన్షన్ స్కీము) అమలులోకి తెచ్చిన సందర్భంగా రాష్ట్రంలో వున్న అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, అన్ని జేఏసీలు సెప్టెంబర్ 1వ తేదీని నిరసన దినంగా వివిధ కార్యక్రమాలు చేస్తున్నారు.పాత పెన్షన్ విధానంలో ఉద్యోగి చందా లేకుండానే పదవి విరమణ తర్వాత సర్వీస్‌ను బట్టి పెన్షన్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, ఉద్యోగంలో వుండి చనిపోయిన లేదా పదవి విరమణ తర్వాత చనిపోయిన కూడా ఫ్యామిలీ పెన్షన్ అవకాశం వుండే, 70 ఏళ్ల తర్వాత వచ్చే అదనపు పెన్షన్, ఉద్యోగం వున్నప్పుడు పదవి విరమణ తర్వాత కూడా హెల్త్ కార్డు కార్డు సదుపాయం, వేతన సవరణ, డీఆర్ అవకాశం వుండేది.



-తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్
టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర సహా అధ్యక్షులు, ఫ్యామిలీ పెన్షన్ రాష్ట్ర ఇన్చార్జి

నవతెలంగాణకు గజ్వేల్ ప్రాంతంలో మంచి గుర్తింపు ఉంది

నవతెలంగాణ-గజ్వేల్

ఉమ్మడి మెదక్ జిల్లాలో నవతెలంగాణ దినపత్రికకు మంచి ప్రజా ఆదరణ, పాఠకుల ఆదరణ ఉందని గీతాంజలి విద్యాసంస్థల చైర్మెన్ వంటేరు మధుసూదన్ రెడ్డి అన్నారు. 43 ఏళ్లుగా ప్రజాశక్తిగా, నవతెలంగాణగా ఇక్కడ ప్రాంతంలో ప్రజా సమస్యలను, విద్యాకి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోయి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తుందన్నారు. మంచి పత్రికగా ప్రజల మన్నలు పొందినట్లు ఆయన తెలిపారు. ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారం అయ్యేవరకు తన పాత్రను నవతెలంగాణ పోషించి ముందుకు సాగుతుందన్నారు. భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లాలని ఆశిస్తున్నామన్నారు.

-గీతాంజలి విద్యాసంస్థల చైర్మెన్ వంటేరు
మధుసూదన్ రెడ్డి



చైతన్య ధార 'నవ తెలంగాణ'

మాజీ జెడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి

నవతెలంగాణ-జిన్నారం



ప్రజాక్షేత్రంలో నిత్య నూతన ఒరవడిని సృష్టిస్తూ ప్రజా సమస్యలను వెలికితీయడమే లక్ష్యంగా దినదినం జనం గొంతుకై వెలుగొందుతూ 9వ వసంతోత్సవంలోకి అడుగిడిన 'నవతెలంగాణ ' దినపత్రిక వార్షికోత్సవ సందర్భంగా జిన్నారం మండలం మాజీ జెడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి నవతెలంగాణ పత్రికను ప్రశంసించారు. ప్రత్యేక వార్తల శైలిలో మానవీయ కోణానికి సంబంధించిన కథనాలలో బహుముఖ అంశాలకు సంబంధించి వార్తలు నిత్య నూతనం దేనికదే ప్రత్యేక నవతెలంగాణ దినపత్రిక సొంతం అంటూ జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలను బాల్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

పత్రికలు పారదర్శకంగా ఉండాలి

నవతెలంగాణ-జోగిపేట



పత్రికలు పారదర్శకంగా ఉండాలని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మఠం భిక్షపతి సూచించారు. ప్రజలకు ప్రభు త్వానికి అనుసంధానంగా పని నిజాన్ని నిర్భ యంగా చాటి చెప్పాలన్నారు. పత్రికలు తమ కథనాల ద్వారా ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం ద్వారా పరిష్కార మార్గాలను చూపే విధంగా చొరవ చూపా లన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాల న్నారు. పత్రికలు సమాజ హితం కోసం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. పత్రికలకు మంచి గుర్తింపు వచ్చే విధంగా ముందుకు సాగాలన్నారు. తెలంగాణ ఔనత్యాన్ని ప్రతిబింబించే కథనాలు ఉండాల న్నారు. ప్రభు త్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజ లకు మేలు చేసే దిశగా నవతెలంగాణ సాగా లన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న పత్రికలు మాత్రం ప్రశ్నించే విధంగా ఉండాల న్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

-ఎస్ఐ నరేష్, ఝరాసంగం



నవతెలంగాణ-ఝరాసంగం

మండలం పరిధిలో శాంతి, భద్రతల పరిరక్షణకు ముఖ్యంగా పనిచే స్తున్నామని ఎస్ఐ నరేష్ తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు నూతన చట్టాల పై అవగాహన కల్పిస్తున్నాం. ముఖ్యంగా గిరిజన తండాలలో గంజాయి సాగు, నాటు సారా తయారీ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నాం. యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పథకంలో భాగంగా సెల్‌ఫోన్‌లకు ఏలాంటి లింకులను పంపిన ఓపెన్ చేయకూడదు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఒకవేళ అనుమానం వస్తే.. 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. మహిళల శాంతి భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. నేరాల నియంత్రణకు ఆయా గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. పోలీస్ స్టేషన్కు న్యాయం కోసం వచ్చే వారికి భయపకుండా అండగా ఉండి న్యాయం జరిగేలా చూస్తాం. నిజాలను నిర్భయంగా చెప్పి న్యాయం పొందగలరు. ముఖ్యంగా త్రిబుల్ రైడింగ్ అనేది చేయకూడదు. లైసెన్సు ఉన్న వారు మాత్రమే వాహనాలను నలపాలి. ఏదైనా ఘటనలో డ్రైవింగ్లో మైనర్లు ఉన్న, కొత్త చట్టం ప్రకారం బైక యజమానికి, మైనర్ పైన కేసు నమోదు కావడం జరుగుతుంది. ఎవరైనా 100 కేజీల పైగా మత్తుపదార్థాలను ఉన్నట్లు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లయితే అలాం టి వారికి రెండు లక్షల వరకు ప్రైజ్ మనీ ఇవ్వడం కూడా జరుగుతుంది. వీరి యొక్క బహుమానాన్ని గోప్యంగా ఉంచబడుతుంది. నవతెలంగాణ దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా యజమాన్యానికి, సిబ్బందికి పాత్రికేయ మిత్రులకు శుభాకాంక్షలు.

సమాజ శ్రేయస్సుకు పాటుపడే పత్రిక నవతెలంగాణ

- డా. శంకర్ బాబు

నవతెలంగాణ-జోగిపేట



నేటి ఆధునిక ప్రపంచంలో వార్త పత్రికలు చదవడం తగ్గిపోతూ ఉంది. అలాగే పత్రికల్లో వచ్చే వార్తల్లో విలువలు మరియు సత్యం కనుమరుగవుతుంది. పోటీతత్వం కూడా పెరగడం దీనికి ఒక కారణం. అయితే సమాజ శ్రేయస్సు కోసం అంకితభావంతో పనిచేసే పత్రికలను అభినందించాల్సిందే. సాహిత్యానికి ఇంకా పెద్ద పీట వేసే అలాంటి పత్రిక ల్లో ఒకటైన 'నవతెలంగాణ' పత్రికకు వార్షికోత్సవ దినోత్సవ శుభాకాంక్షలు.

ఆర్కే ఫౌండేషన్ విస్తృత సేవలు



రమకాంత్ దండే

నవతెలంగాణ-జిన్నారం

ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతస్థాయిలో నిర్వహి స్తున్నట్టు ఆర్కే ఫౌండేషన్ చైర్మెన్ అడ్వకేట్ దండే రమకాంత్ తెలిపారు. గ్రామీణ ప్రాం తాల్లో విద్యా వైద్యం పర్యావరణం ఇతరత్రా అనేక సామాజిక సేవా పరమైన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిం చడం లక్ష్యంగా ఆర్కే ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో జిన్నారం మండలం ప్రజల సౌకర్యార్థం మెగా వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఆర్కే ఫౌండేషన్ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు.

అలాగే నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకర్లకు, పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాలను ప్రజలకు తెలిసేలా పత్రిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇలాగే పత్రిక ప్రజల పక్షాన ఉంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

అందోల్ కోటలో ఎర్ర సైనికుడు

- నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలు
- కమ్యూనిస్టుగా కార్మిక ఉద్యమాల బలోపేతానికి కృషి
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా చట్టసభల్లో గళమెత్తిన ప్రజానాయకుడు
- ఆయనే మగ్దూం మొహియొద్దీన్

నవతెలంగాణ-జోగిపేట



హైదరాబాద్ సంస్థానంలో ప్రజలను పీడిస్తున్న నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా గళమెత్తిన యోధుడు, సామ్రాజ్య వాదాన్ని ఎదిరించి కార్మిక ఉద్యమాలను బలోపేతం చేసేం దుకు సర్వశక్తులు ఒడ్డిన కమ్యూని స్టు యోధుడు మగ్దూం మొహి యుద్దీన్. సంగారెడ్డి జిల్లా అందోల్ మండల కేంద్రంలో 1908 ఫిబ్రవరి 4న ముస్లిం కుటుంబంలో ఆయన జన్మించారు. రెండు పదుల వయసులోనే హైదరాబా దులో ఉన్నత విద్యను అభ్యసించడానికి వెళ్లి నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్నారు. ఆనాడే ఫాసిస్టు పాలన పై గళమెత్తిన గొప్ప వ్యక్తి. కవిగా, విప్లవకారుడిగా, రాజకీయ నాయకుడిగా, కార్మిక నేత గా, సినీగేయ రచయితగా ఎన్నో ఉద్యమాలకు ఊపిరి సలిపారు. అందోలు కోటలో రెడ్ సెల్యూట్‌గా తొలితరం కమ్యూని స్టు యోధుడుగా మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. మగ్దూం తండ్రి మహమ్మద్ గౌస్ నిజాం ప్రభుత్వంలో సూపరిటెండెంట్‌గా పని చేసినట్లు సమాచారం. మగ్దూం పసివాడిగా ఉండగానే తండ్రి మరణించాడు. దీంతో పినతండ్రి బషీరుద్దీన్ దగ్గర ఉండేవాడు. అందో ల్‌లో విద్యాభ్యాసం చేశారు. హైదరాబాదులో గ్రాడ్యు యేషన్, పీజీ పూర్తి చేశారు. మగ్దూం పుస్తక పఠనం, వ్యాసంగం పైన ఆసక్తి ఉండేది. కారల్‌మార్క్స్ రచన లతో ప్రభావితుడై 1930లో కామ్రేడ్స్ అసోసియేషన్లో కమ్యూనిజాన్ని అవపోసన పట్టిన ఆయన కమ్యూనిస్టు పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా ఎదిగారు. సిటీ కళాశాలలో ఉపాధ్యాయ వృత్తిని వదులుకొని కమ్యూనిస్టు కార్మిక ఉద్య మాలను బలోపేతం చేయడంలో ఆయన ఎంతగానో కృషి చేశారు. సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి అనేక పోరాటాలు చేశారు. వామ పక్ష ప్రజాతంత్ర ఉద్యమానికి ఎంతగానో శ్రమించారు. ఉర్దూ కవి గా కూడా మంచి ప్రతిభ తెచ్చుకున్నారు. తన కవితలతో ఎంత మందిని ఉత్తేజపరిచారు. వివిధ పత్రికలకు వ్యాసాలు కూడా వ్రాసేవారు. నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి నిరాడంబర జీవితాన్ని కొనసాగించారు.

కార్మిక ఉద్యమాల్లో కీలకపాత్ర:

తెలంగాణ ప్రాంతానికి ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చిన మహనీయుడు మగ్దూం మొహియుద్దీన్. భూ పోరాటాలు, కార్మిక ఉద్యమాలు ఎన్నో చేపట్టారు. నిజాం నిరంకుశ, రాచరిక పాలనకు వ్యతిరేకంగా గా 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సమరానికి సమరశంఖం మోగించారు. ఆనాటి పోరాటంలో పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, కట్ నూరి రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు ఉద్యమానికి ఊపిరి పోశారు.

రా... ఈ శిథిలాల పైన స్వాతంత్ర పతాక మెత్తు
రా... ఈ శిథిలాల పైన రక్త పతాకం మెత్తు
అంటూ ఉద్యమ ఆకాంక్షను రగిలించారు.
హయ త్ లేకే చలో
ఖయానత్ లే కే చలో అంటూ తెలంగాణ



ప్రజలను ముందుకు నడిపించారు.

చట్టసభల్లో గళమెత్తి :

హైదరాబాద్ విలీనం తర్వాత తెలంగాణలోని హుజూర్ నగర్ నుంచి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా చట్టసభల్లో గళమెత్తారు. 1941లో హైదరాబాద్ ఉర్దూ అభ్యుదయ రచయితల సంఘం స్థాపించారు. 1954 లో అఖిల భారత అభ్యుదయ రచయితల సమావేశాన్ని హైదరాబాద్లో ఏర్పాటు చేసి ప్రధాన కార్యదర్శి గా సేవలందించారు. రాజకీయ విశ్లేషకుడు, అంతర్జాతీయ ఉర్దూ కవి,శాహెర్, అభ్యుదయ కవి, విప్లవ రచయిత బిరుదాంకితుడు, గొప్ప నాటక కర్త, ప్రజా గాయకుడు రచించిన గజల్లు పాఠ్యాంశాల్లో, సినిమాలలోనూ ఉపయోగించారు. 1944-51 సంవత్సరంలో తెలంగాణ అనేక కవిత ను రచించారు. 1969 ఆగస్టు 25న ఢిల్లీలో తుది శ్వాస విడిచారు. తెలంగాణ లో మగ్దూం మొహియుద్దీన్ చేసిన సేవలకు హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద ఆయన నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

అందోల్‌లో:

అందోలు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గ్రామ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రతీయేడు 1908 ఫిబ్రవరి 4న జయంతిని, 1969 ఆగస్టు 25న వర్ధంతిని నిర్వహిస్తున్నారు. ఇప్పటికి 50 ఏండ్ల వర్ధంతిని జరుపుకొంటూ ఉన్నారు.

నిజాన్ని నిర్భయంగా చెప్పే ఏకైక పత్రిక నవతెలంగాణ

ఐద్వా సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు, న్యాయవాది మద్దూరి లక్ష్మి

నవతెలంగాణ-సంగారెడ్డి



నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక తొమ్మిదో వార్షికోత్సవ సందర్భంగా పత్రిక యజ మాన్యానికి, పత్రిక విలేకరులకు, సిబ్బందికి, పాఠ కులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటన కర్తలకు ఐద్వా సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు, న్యాయవాది మద్దూరి లక్ష్మీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమ స్యలను వెలికి తీసేది, ప్రభుత్వ విధానాలను ఎండగట్టేది అన్యాయాన్ని ఎదిరించేది అంతర్జాతీయ, జాతీయ, ఆర్థిక రాజకీయ అంశాలను ప్రజ లందరికీ అర్థమయ్యే పద్ధతిలో అందుబాటులోకి తెస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. ఆరోగ్య సమస్యలపై డాక్టర్ల సలహాలు, సూచనలను పత్రిక ద్వారా తెలియజేస్తూ.. ప్రజలను చైతన్యం చేస్తున్నదన్నారు. దేశంలో ఎక్కడ ఏ మూలనా ఏది జరిగిన ప్రతిరోజు వెకు వజామునే ప్రజల ముంగిట్లోకి తీసుకు వస్తూ.. నవతెలంగాణ పత్రికలో ప్రచురించే ప్రతి అక్షరం ఎంతో విలువైనదన్నారు. టెక్నాలజీ ఎంత మారినా స్మార్ట్ ఫోన్స్, టీవీలు ఎన్ని ఉన్నా ఉదయం లేవగానే పత్రిక కోసం ఎదురు చూడటం.. అందులోనూ నవతెలంగాణ పత్రికను చదువుతూ పొందే అనుభూతి చాలా గొప్పదన్నారు. మహి ళా సమస్యలపై ముఖ్యంగా వృత్తి పరంగా అభివృద్ధి చెందు తున్న మహిళల ఇంటర్వ్యూలు మహిళల ఇంటర్వ్యూలు ఎంతోమందికి స్ఫూర్తిని అందిస్తుందన్నారు. నవతెలంగాణ పత్రిక ఇలాంటి మరెన్నో వార్షికోత్సవాలు జరుపుకోవాలని ప్రజలు ఆ పత్రిక పై పెట్టుకున్న నమ్మకాన్ని అలాగే కొనసాగిస్తూ ముందు కు సాగాలని కోరుకుంటున్నన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

ఏపీఎం, బాలకృష్ణ ఝరాసంగం

నవతెలంగాణ-ఝరాసంగం



మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తూ ఆర్థిక స్వావల ంబన దిశగా కృషి చేస్తున్నామని మండల అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్ బాలకృష్ణ తెలిపారు. మం డలంలో 38 గ్రామ సమైక్య సంఘాలు, 767 సెర్ప్ సం ఘాలు ఉన్నాయి. 37.90కోట్లు రుణాలను ఇప్పించాలని టార్గెట్గా తీసుకు న్నాం. అందులో ఇప్పటివరకు 11.90 కోట్లు మహిళా సంఘాలకు మంజూరు చేసాం. బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ కింద జిల్లాకు 5 మహిళా శక్తి క్యాంటీన్లు మంజూరు కాగా, మండ లానికి 1 యూనిట్ ను మంజూరు చేయడం జరిగింది. దీనిని మండల కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తు న్నాం. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి చేపడుతున్న ప్రతి పథకాన్ని ప్రతి మహిళా సంఘం సభ్యులకు లబ్ధి చేకూర్చేలా సీసీలతో క్లస్టర్ల వారిగా అవగాహన కల్పిస్తున్నామ న్నారు. మహిళా సభ్యులు ఆర్థికంగా ఎదగడానికి అంకితభావంతో తాము పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 23 రకాల అంశాలపై మహిళలకు అవగాహన కల్పించే విధంగా క్షేత్రస్థాయిలో పర్యటించి వివరిస్తున్నామన్నారు. అంతేకాకుండా గ్రామీణ యువతకు ఉచిత భోజనం,వసతితో పాటు కావలసిన ట్రేడ్లలో ఉచిత శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తు న్నామన్నారు. నవతెలంగాణ ఒక అంకితభావంతో పనిచేసే స్తున్న పత్రిక. తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న పత్రిక యజమా న్యానికి, సిబ్బందికి, రిపోర్టర్ మిత్రులకు శుభాకాంక్షలు. ముందు ముందు ఈ పత్రిక ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.

నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు

- డాక్టర్ అద్దంకి వీరన్న

నవతెలంగాణ-జోగిపేట



నవతెలంగాణ పత్రిక తొమ్మిదో వార్షికోత్సవం జరుపు కుంటున్న సందర్భంగా డాక్టర్ అద్దంకి వీరన్న ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోనే నవతెలంగాణ అగ్రగా మిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్టు చెప్పారు. పత్రికలో మంచి మంచి కథనాలు రాసి పేరు ప్రతిష్టలు తెచ్చుకో వాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్రంలో వైద్య సేవలపై మంచి మంచి కథనాలు రాసి పేరు తెచ్చుకో వాల న్నారు. అన్ని వర్గాల ప్రజలకు తోడుగా ఉండాలని కోరారు. పత్రిక దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జోగిపేట 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు

నవతెలంగాణ-జోగిపేట



ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను పత్రిక ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ల లని అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికో త్సవం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా పత్రికలు పనిచేయాలన్నారు. ప్రజా సమ స్యలను ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకు వచ్చి వాటికి పరిష్కార మార్గాలు చూపాల న్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమా లను పత్రికల్లో పతాక శీర్షికన ప్రచురించి ప్రభు త్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలన్నారు. పత్రికలు అంటే ఫోర్త్ ఎస్టేట్ అని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. సమాజంలో పత్రికలు కీలకంగా పని చేస్తున్నాయని, పత్రిక ఉన్నతిని చాటి చెప్పాలన్నారు.

వృత్తిదారులకు అండగా..

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్ గౌడ్

నవతెలంగాణ-జోగిపేట



నవతెలంగాణ దినప త్రిక తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ.. నవతెలంగాణ దినపత్రికల్లో నిత్యం ప్రజా సమస్యలపై వార్తలు ప్రచురితం అవుతుం టాయన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పత్రిక పనిచేస్తున్నదన్నారు. పేద ప్రజల, కార్మిక కర్షక వృత్తిదారుల సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తున్నదన్నారు. అన్యాయాలను, అవినీతి ని, అక్రమాలను, ఎత్తిచూపడంలో నవ తెలం గాణ దినపత్రికకు మరేది సాటిలేదన్నారు. ఈ పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ మరొకసారి తొమ్మిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

పోరాటాల ప్రతిబింబం నవతెలంగాణ

సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు
కే రాజయ్య
నవ తెలంగాణ-పటాన్‌చెరు



గత తొమ్మిది సంవత్సరాల నుండి నవతెలంగాణ పత్రిక నిత్యము పేదల పక్షము, కార్మిక పక్షము వహిస్తున్నది. ప్రజా పోరాటల బింబం నవ తెలంగాణ, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నది నవ తెలంగాణ. తెలంగాణ రాష్ట్రంలో అనేక కార్మిక ఉద్యమాలు జరిగినప్పుడు ప్రధాన పేజీలో సమాచారం అందిస్తున్నది, అలాగే రైతులు, కూలీలు ప్రజల పోరాటాలకు ప్రతిబింబంగా నవతెలంగాణ ఉంటుంది. పాలకుల ప్రజావ్యత్రిక విధానాలను లోతుగా విశ్లేషించి పాఠకులకు నిత్యం అందిస్తున్నది, ప్రజల గొంతుకగా నవ తెలంగాణ నిత్యం నిలుస్తుందన్నారు.జర్నలిజానికి కొత్త అర్థం చెప్పి,, ఊపిరి పోసిన పత్రిక నవ తెలంగాణ,, ప్రజల సమస్యలను ఎలుగెత్తి పేదల జీవితాలలో వెలుగులు నింపడమే లక్ష్యంగా లక్షలాది కార్మిక, కర్షక, రైతుల పక్షాన నిలుస్తుందన్నారు. నిజాన్ని నిజంగా నిర్భయంగా ప్రజల ముందుస్తుందన్నారు. శ్రమజీవుల కూడు, గూడు, గుడ్డ కోసం నిరంతరం శ్రమిస్తున్న నవ తెలంగాణకు తొమ్మిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రగతి బాటలో మెదక్ ..

ప్రభుత్వం సైతం న్యాల్‌కల్ ఏరియా లో ఫార్మక్లస్టర్ పెట్టనుంది. పారిశ్రామిక ప్రగతి వేగంగా జరుగుతున్నప్పటికీ ఆ మేరకు పర్యావరణ విధ్వంసం కూడా మొదలైంది. మరో పక్క వేల ఎకరాల పంట భూముల్ని పరిశ్రమల పేర పంటల కు దూరం చేస్తున్నారు. మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మ వంటి జలాశయాలు, పూర్వకు సింగూరు, నల్ల వాగు వంటి సాగునీటి ప్రాజెక్టుల ద్వారా మూడు జిల్లాల్లో కలిపి 8.50 లక్షల వరి, 7 లక్షల ఎకరాల్లో పత్తి ఇతర మెట్ట పంటలు సాగవుతున్నాయి. పదుల సంఖ్యలో ప్రభుత్వ, ప్రయివేట్ మెడికల్, ఇతర ఉన్నత విద్యా సంస్థ, యూనివర్సిటీలున్నాయి. జాతీయ రహదారులు విస్తరించాయి. మెట్రో లైన్ సంగారెడ్డి వరకు విస్తరించా ల్సిన అవసరముంది. ఇతర రైల్వే మార్గాల ను కూడా అన్ని ప్రాంతాల్ని కలిపేలా కొత్త లైన్లు వేయాలి. మెదక్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రథంలో సాగడానికి రాజకీయ ప్రాధాన్యతలు కూడా కలిసొచ్చాయని చెప్పక తప్పదు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సైతం మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి గెలిచి ఐదేళ్లు ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. ఆ కాలంలోనే భారీ ప్రభుత్వ రంగ సంస్థలొచ్చాయి. ఇప్పటికీ వామ పక్షాలు కార్మిక, కర్షక, రైతాంగ సమస్యల పరిష్కారం, మూడు జిల్లాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే డిమాండ్లతో బలమైన ప్రజా పోరాటాలు సాగిస్తు న్నాయి. గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాలు జరిపిన మల్లన్న సాగర్, నిమ్స్, త్రిబుల్ ఆర్ ఇతర ప్రాజెక్టు ల పేర భూసేకరణ సందర్భంగా సీపీఎం సమరశీల ఉద్యమాలు నడిపి జైళ్లకు సైతం వెళ్లిన అనుభవముంది. మెతుకు సీమ మెదక్ మరింత సమగ్రాభివృద్ధిని సాధించేందుకు సాగే ప్రయత్నాల్లో నవతెలంగాణ సైతం తన వంతుగా అక్షర పోరాటం సాగిస్తునే ఉంటది.

మేకల కృష్ణయ్య-
మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్సీ ఎస్టీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య సమీక్ష.



నవతెలంగాణ-సంగారెడ్డి : ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు.శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ రూపేష్‌ల ఆధ్వర్యంలో జిల్లా పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులతో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ కేసులు ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పోలీసు రెవెన్యూ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎస్సీ,ఎస్టీలను అనవసరంగా కేసుల్లో ఇరికించే పద్ధతులను పోలీసు సిబ్బంది విడనాడాలని ఫ్రెండ్లీ పోలీస్ లో భాగంగా ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ పోలీసు సిబ్బంది పని చేయాలన్నారు.మండలాల ప్రత్యేక అధికారులు జిల్లా స్థాయి అధికారులు ఎస్సీ,ఎస్టీ గురుకుల పాఠశాలలను వసతి గృహాలను తరచు తనిఖీలు చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన విద్యను అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన అన్ని రకాల కేసులను సెప్టెంబర్ ఆఖరులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రతినెల రోజులకు ఒకసారి ఎస్సీ, ఎస్టీ సమస్యలపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీలకు,ఎస్సీ కమిషన్ చైర్మన్ సూచించారు. కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్య మంచి భోజనం అందించేందుకు హాస్టల్స్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధిగా అధికారులు విధిగా తనిఖీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు వసతిగృహాల సమస్యల కోసం పరిష్కారం కోసం చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్,ఎస్సీ, ఎస్టి కమిషన్ చైర్మన్ కు సభ్యులకు వివరించారు.ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, రేణిగుంట ప్రవీణ్, నీలాదేవి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, డివిఎంఎస్ సభ్యులు, అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలి

యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే రాజయ్య



నవ తెలంగాణ - పటాన్ చెరు
పటాన్ చెరు నియోజకవర్గంలో కాలుష్యం వెదురుతున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాజిపల్లి, బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలో కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై కేసులు నమోదు చేయాలన్నారు. ఈ ప్రాంతంలో వాయు, నీరు, గాలి మొత్తం కాలుష్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం వెదజల్లే పరిశ్రమల పైన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. చర్యలు తీసుకోవడం లేదు కాబట్టే ఇష్టానుసారంగా పరిశ్రమలు కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయన్నారు. కాలుష్యం వల్ల ఈ ప్రాంతంలో చేపలు, జంతువులు చనిపోతున్నాయని అన్నారు, మనుసులు సైతం రకరకాల జబ్బులకు గురవుతున్నారని అన్నారు, మహిళలకు అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. జన్మించే వాళ్ళపైన కాలుష్య ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. ఇటీవల కాజిపల్లిలో రైతుకు సంబంధించిన గేదలు చనిపోయినప్పటి కూడా ప్రభుత్వం నుంచి గాని, బీసీబి నుంచి గాని ఎటువంటి స్పందన రాలేదని అన్నారు, వెంటనే రైతుకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుకు న్యాయం చేయకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కాజిపల్లి బొల్లారం ప్రాంతంలో అనేక సంవత్సరాల నుంచి పరిశ్రమలు కాలుష్యం వెదజల్లుతున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరమన్నారు. పీసీబి అధికారులు చూసి చూడనట్టుగా వ్యవరిస్తున్నారని అన్నారు. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలకు అనుకూలంగా ఉంటున్నారని అన్నారు. వాళ్ళకి ఎటువంటి నోటీసులు ఇవ్వడం లేదని, ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు, పిసిబి మొత్తం అవినీతిమయమైందని ఆరోపించారు. కాలుష్యంపై చర్యలు తీసుకోకపోతే, అరికట్టకపోతే ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా రాజయ్య హెచ్చరించారు.

మీ వాహనం కాలం చెల్లిందా..!



- వెహికిల్ స్క్రాఫ్ పాలసీ తెచ్చిన కేంద్రం
- 15 ఏళ్లు దాటిన వాహనాలకు రెన్యూవల్ తప్పదు
- రెన్యూవల్‌పై దృష్టి సారించిన రవాణా శాఖ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి
రోజువారి అవసరాలు పెరగడంతో వాహనాల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. బైక్, కార్లే కాకుండా వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ వచ్చాక ట్రాక్టర్లు, సరుకు రవాణా కోసం లారీలు,ట్రక్కులు, పట్టణ ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీ పెరగడంతో ఆటోలు ఇలా ఆయా అవసరాల్ని బట్టి వాహనాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ పోతుంది. అయితే అదే క్రమంలో కాలం చెల్లిన వాహనాల సంఖ్య కూడా పెరుగుతుంది. నిత్యం రోడ్లపై తిరిగే వాహనాల్లో 15 ఏళ్లకు పైబడిన వాహనాలు సైతం తిరుగుతునే ఉన్నాయి. దీంతో కాలుష్యం పెరిగిపోతుంది. ఇలాంటి పరిస్థితిలో కాలం తీరిన వాహనాల్ని రెన్యూవల్ చేసుకునేలా కేంద్రం ఒక చట్టాన్ని తెచ్చింది. వెహికిల్ స్క్రాఫ్ పాలసీని ఏప్రిల్ 1న తెచ్చింది. 15 ఏళ్ల పైబడిన వాహనాల్ని విధిగా రెన్యూవల్ చేసుకునేందుకు గ్రీన్ టాక్స్ చెల్లించాలి. ఇప్పటికే కాలం చెల్లి ఫిట్‌నెస్ చేసుకోవాల్సిన వాహనాలు వేల సంఖ్యలో ఉన్నాయి.

వెహికిల్ స్క్రాఫ్ పాలసీ

దేశంలో నిత్యం రోడ్లపై నడిచే కోట్లాది వాహనాల్లో కాల పరిమితి తీరిన వాహనాలుసైతం భారీ సంఖ్యలో ఉన్నాయి. వీటిని నియంత్రించడం కోసం కేంద్రం వెహికల్ స్క్రాఫ్ పాలసీని తెచ్చింది. వాహనాల వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించడం, ఇందన సామర్థ్యాన్ని పెంచడం కోసం ఈ పాలసీని తెచ్చారు. ఏదైన వాహనం కొనుగోలు చేసిన తర్వాత 15 ఏళ్ల దాటితే విధిగా అట్టి వాహనాన్ని రెన్యూవల్ చేసుకోవాలి. ఇందు కోసం గ్రీన్ టాన్స్ చెల్లించారు. 15 ఏళ్ల దాటిన కారుకు రూ.5000, 20 సంవత్సరాలు దాటితే రూ.10000, వ్యాలిడిటీ పెంపుకు రూ.5635 చొప్పున టాన్స్ చెల్లించాలి. ద్విచక్ర వాహనాలకు 15 ఏళ్లు దాటితే రూ.2000, 20 ఏళ్ల దాటితే రూ.5000, వ్యాలిడిటీ పెంపుకు రూ.1435 చొప్పున గ్రీన్ టాన్స్ చెల్లించాలి.

ఫిట్‌నెస్ వాహనాలు

ఉమ్మడి మెదక్ జిల్లాలో 15 ఏళ్ల పైబడిన వాహనాల రెన్యూవల్‌పై రవాణా శాఖ దృష్టి సారించింది. ఇప్పటికే ఆయా జిల్లాల వారిగా 15 ఏళ్ల పైబడిన వాహనాల్ని గుర్తించారు. సదరు వాహనదారులు విధిగా రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంది. సంగారెడ్డి జిల్లాలో బైక్‌లు 21301 ఉండగా కార్లు 3500, ఆటోలు 21847, లారీలు 4233, ట్రాక్టర్లు 5307 వాహనాలున్నాయి. ఇతర వాహనాలు సైతం అదనంగా ఉన్నాయి. సిద్దిపేట జిల్లాలో బైక్‌లు 10529, కార్లు 2989, ఆటోలు 1417, లారీలు 850, ట్రాక్టర్లు 1979 ఉన్నాయి. మెదక్ జిల్లాలో బైక్‌లు 4156, కార్లు 1389, ఆటోలు 1030, లారీలు 426, ట్రాక్టర్లు 866 వరకు ఉన్నాయి.

రెన్యూవల్స్‌పై ఆర్టీఏ కేంద్రీకరణ

కాల పరిమితి మీరిన వాహనాలు రోడ్డు మీద తిరగడం ద్వారా కాలుష్యం వెదజల్లడంతో పాటు ప్రమాదాలకు గురయ్యే అవకాశముంది. అందుకే కేంద్రం తెచ్చిన వెహికిల్ స్క్రాఫ్ పాలసీని అమలు చేసేందుకు ఆర్టీఏ అధికారులు దృష్టి సారించారు. వివిద రకాల వాహనాలు కొనుగోలు చేసి 15 ఏళ్ల దాటిన వాటికి విధిగా రెన్యూవల్ చేసుకోవాలని వాహన యజమానులకు అవగహన కల్పిస్తున్నారు. వాహనాల్ని ఎవరి నుంచైనా కొనుగోలు చేస్తే వెంటనే ఒనర్‌షిప్ మార్చుకోవాలని సూచిస్తున్నారు. ఆర్టీఓ కార్యాలయాల వారిగా ఫిట్‌నెస్ లేని వాహనాల్ని గుర్తించి ఇప్పటికే రెన్యూవల్ చేసుకులా అధికారులు ప్రయత్నిస్తున్నారు.

మూడు జిల్లాల్లో ఫిట్‌నెస్ వాహనాలు

వాహనం	సంగారెడ్డి	మెదక్	సిద్దిపేట
కారు	350	1389	2989
బైక్	21301	4156	10529
ఆటో	21847	1030	1417
లారీ	4233	426	850
ట్రాక్టర్లు	5307	866	1979

వాయు కాలుష్యం

కాల పరిమితి తీరిన వాహనాల వల్ల వాయు కాలుష్యం ఏర్పడుతుంది. అలాగే ఇందన వినియోగం కూడా గణనీయంగా పెరుగుతుంది. బైక్‌లు మొదలు భారీ లారీలు, ట్రక్కులు, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, జేసీబీలు ఇతర వాహనాలను 15 ఏళ్ల కంటే ఎక్కువ వినియోగించడం వల్ల కాలుష్యాన్ని వెదజల్లుతాయి. విపరీతమైన పొగ వదలడం ద్వారా రహదారులన్నీ కాలుష్యమయంగా మారుతాయి. అలాగు ఇంజన్ దెబ్బతినడంతో డీజీల్, పెట్రోల్ అధికంగా వినియోగమవుతుంది. దీని వల్ల ఇందన వినియోగ సామర్థ్యం పెరగడం వల్ల కొరత ఏర్పడుతుంది. పైగా మైలేజీ ఇవ్వకపోతే కాలుష్య వ్యర్థాలు వాహనాల నుంచి వెలువడుతాయి. ఇప్పటికే పట్టణ కేంద్రాల్లో వాహనాల రద్దీ పెరిగింది. ట్రాఫిక్ జామ్ వంటి సమస్యకు తోడు కాలుష్య సమస్య తోడవుతుంది.

పదవీవిరమణ పొందిన నెలలోనే పింఛను ప్రయోజనాలు

పదవి విరమణ పొందిన 38 మందికి ఇపిఓల జారీ
భవిష్యనిధి ప్రాంతీయ భవిష్యనిధి కమీషనర్ విశాల్ అగర్వాల్



నవ తెలంగాణ-పటాన్ చెరు
పటాన్‌చెరు ప్రాంతీయ కార్యాలయం ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ తమ చందాదారులకు, పింఛనుదారులకు చేరువయ్యే విధంగా ప్రతి నెల ప్రయాస్ పథకంలో భాగంగా పదవీవిరమణ పొందిన నెలలోనే చందాదారులకు పింఛను ప్రయోజనాలను అందజేస్తున్నట్లు ప్రాంతీయ భవిష్య నిధి ప్రాంతీయ కమీషనర్ విశాల్ అగర్వాల్ తెలిపారు. ఆగస్టు నెలలో భాగంగా 38 మందికి పింఛన్లు మంజూరు చేయగా అందులో 9 మందికి పింఛను మంజూరు పత్రాలను శుక్రవారం పట్టణంలోని ఈపీఎఫ్ కార్యాలయంలో చందాదారులకు అందజేశారు. పటాన్ చెరు కార్యాలయ పరిధిలోని వేర్వేరు పరిశ్రమలలో పని చేసి పదవీ విరమణ పొందిన చందాదారులు తమ పింఛను మంజూరు పత్రాలను అందుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ప్రాంతీయ భవిష్య నిధి కమిషనరు విశాల్ అగర్వాల్ మాట్లాడుతూ యాజమాన్యాలు, చందాదారులు తమకు పింఛను దరఖాస్తు ఫారమ్ తో పాటుగా ఇతర సంబంధిత పత్రాలు జతచేసి సకాలంలో అందజేసిన ఎడల వారికి పదవి విరమణ పొందిన నెలలోనే పింఛను మంజూరు పత్రాలను అందజేయడానికి తమ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎఫ్ కమిషనర్ - 2 శ్రీదేవి,అకౌంట్స్ ఆఫీసర్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

దళితులపై జరుగుతున్న కుల వివక్ష, దాడులు దౌర్జన్యాలు అరికట్టాలి

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పటిష్టంగా అమలు చేయాలి
ప్రతినెల పౌర హక్కుల దినం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలి
కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్
ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మెన్ కేవీపీఎస్ వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి
జిల్లాలో దళితులపై జరుగుతున్న కుల వివక్ష, దాడులు దౌర్జన్యాలు అరికట్టాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పటిష్టంగా అమలు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతివేల మాణిక్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లాలో దళితుల ఎదుర్కొంటున్న సమస్యలపై చైర్మెన్‌కి కేవీపీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్ మాట ్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో నేటికీ కుల వివక్ష కులం పేరుతో అవమా నాలు దాడులు దౌర్జన్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నా యన్నారు. రాష్ట్ర రాజధానికి సంగారెడ్డి జిల్లా కూత వేటు దూరంలో ఉన్నా... హైటెక్ కంప్యూటర్ యుగం లో సైతం కుల వివక్ష అంటరానితనం యథేచ్ఛగా కొనసాగు తున్నదన్నారు. నేటికి అనేక గ్రామాల్లో గుడి ప్రవేశాలు లేవని.. గుడి ప్రవేశాలు చేసిన చోట దాడులు చేస్తున్నారన్నారు. దళితులకు ఇండ్లు కూడా కిరాయికి ఇవ్వడం లేదన్నారు. శాఖాహారులా.. మాంసాహా రులా అని బోర్డులు పెడుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సరిగా అమలు జరగడం లేదన్నారు. కులం పేరుతో అవమా నించారని దాడి చేశారని.. భూములు గుంజుకొని దౌర్జన్యం చేస్తున్నారన్నారు. పోలీస్ స్టేషన్ పోతే పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఒకవేళ కేసులు పెట్టిన తిరిగి బాధితుల మీద కౌంటర్ కేసులు పెడుతున్నారు. దోషులకు స్టేషన్ బెయిల్ ఇస్తూ అట్రాసిటి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. అట్రాసి టీ చట్టం ప్రకారం బాధితులకు ఇచ్చే పరిహారం గత అనేక ఏండ్ల నుంచి రాక పెద్ద ఎత్తున పెండింగ్లో ఉన్నాయన్నారు.
కోహీర్ మండలం బడంపేట్‌లో దళిత యువకుడు కులాంతర వివాహం చేసుకున్నాడని సాకుతో యువకుడు తండ్రి బేగరి నర్సింలును కొట్టి చంపారన్నారు. ప్రధాన నిందితులను కేసు నుంచి తప్పించ్చారని.. సదాశివపేట మండలం పొట్టిపల్లి గ్రామంలో దళితులపై దాడులు చేసినారు బయట దళితుల పైన తిరిగి కౌంటర్ కేసులు పెట్టారన్నారు. కంగ్టి మండలం ఎన్కెమూరి గ్రామంలో బాధిత దళితుల పైన కౌంటర్ కేసులు పెట్టారన్నారు. సదాశివపేట మండలం చందాపూర్ గ్రామంలో దళితుడు బేగరి సంజీవ్ భూమిని బీసీ కులానికి చెందిన గొల్ల గోపాల్ గొల్ల శ్రీనివాస్ ఆక్రమించి దాడి చేస్తే బాధ్యత దళితుడిపైనే కౌంటర్ కేసు పెట్టారన్నార. కావున జిల్లాలో కుల వివక్ష అంటరానితనం నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకో వాలని దళితులపై జరుగుతున్న దాడులు వివక్ష అరికట్టేం దుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా నాన్ బెయిల్ కేసులు పెట్టాలన్నారు. గతంలో దళిత గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చి న భూములకు రక్షణ కల్పించాలని.. కబ్జాల గురైన భూము లను పెరిగి దళిత రైతులకు ఆ భూములు ఇప్పించాలన్నారు. ధరణిలో అసైన్మెంట్ భూములను బ్లాక్ లిస్టు నుంచి తొల గించి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. కులాంతర వివా హాలను ప్రోత్సహించాలని.. కులాంతర వివాహాలు చేసు కున్న వారికి రక్షణ కల్పించాలన్నారు. ప్రోత్సాహక పరిహారం వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పి. అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, సహాయ కార్యదర్శి దాసు, జిల్లా కమిటీ సభ్యులు మహేష్, బాధితులు శ్రీనివాస్, రమేష్, సంజీవ్ కుమార్, అంజమ్మ రచయ్య తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ జ్వరంతో మహిళ మృతి

రెండు నెలలుగా మృత్యువుతో పోరాడిన మహిళ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్ : సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామానికి చెందిన సుతారి కనక లక్ష్మి (28) డెంగ్యూ జ్వరంతో మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం డెంగ్యూ వ్యాధితో బాధ పడుతున్న లక్ష్మీకి సుమారు రెండు నెలల క్రితం సిద్దిపేట ప్రయివేట్ హాస్పిటల్‌లో పది రోజులు చికిత్స అందించారు. డెంగ్యూ జ్వరం తగ్గకపోవడంతో హైదరాబాదులోని వివిధ ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్స అందించినా డెంగ్యూ జ్వరం నుంచి కోలుకోక గురువారం రాత్రి మృతి చెందారు. మృతురాలి కుటుంబం రోజువారి కూలీ డబ్బులతో కుటుంబం పోషణ జరుగుతుండేదని గ్రామ ప్రజలు తెలిపారు. ఆమె ప్రాణాన్ని కాపాడుకోవడానికి సుమారు రూ.25 లక్షలకు పైగా అప్పుచేసి చికిత్సలు చేయించినా మృత్యువు తప్పలేదని గ్రామ ప్రజలంతా కన్నీటి పర్యంతమయ్యారు. మృతురాలికి ఇద్దరు కుమారులు సాత్విక్ (9), చేతన్ (7), భర్త నర్సింలు ఉన్నారు. భర్త నర్సింలు కూడా రోజువారి కూలిపనికి వెళ్తాడని తెలిపారు. లక్ష్మీ మృతితో కుటుంబం మొత్తం వీధిన పడిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

పౌర హక్కుల రక్షణ బాధ్యత అధికారులదే



నవతెలంగాణ-కొండాపూర్
పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అతిగొప్ప వరం పౌర హక్కులని, వాటిని కాపాడి, ప్రతి పౌరుడికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ అధికారి,సిబ్బందిపై ఉందని మండల తహసీల్దార్ అన్నారు. హక్కుల దినోత్స వాన్ని తొగార్పపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. న్యాయం, ధర్మం,స్వేచ్ఛ, అవకాశాలు,అభ్యున్నతి అనేది కేవలం కొంతమందికి, కొన్ని వర్గాల వారికే వర్తించకుండా సమాజంలో ఉండే ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించేలా పౌర హక్కులు ఉన్నాయన్నారు. సచివాలయాలు,ప్రభుత్వ కార్యాలయాలకు విచ్చేసే ప్రజలకు వారి హక్కుల ప్రకారం సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీసులు, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామపెద్దలు తదితరులు పాలొగొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు..



నవతెలంగాణ-న్యాల్‌కల్
మండలంలోని హద్నూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో రెండ్రోజుల పాటు కొనసాగిన క్రీడలు శుక్రవారం ముగిశాయి.చివరి రోజు క్రీడల పోటీల్లో మిర్జాపూర్ (బి) పాఠశాల ఉన్నత పాఠ శాల విద్యార్థులు పోటీపడగా అండర్ (14) బాలికలు కబడ్డి మొదటి బహుమతి, ఖోఖో ద్వితీయ బహుమతి, అండర్ బాలురు వాలీబాల్ మొదటి స్థానం, కబడ్డీ మొదటి స్థానం, ఖోఖో ద్వితీయ స్థానం లో క్రీడల పోటీల్లో విజేతలుగా నిలిచారని మండల విద్యాధికారి మారుతి రాథోడ్ అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్సై రామునాయుడు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల హెచ్ఎం రాజకుమార్ విద్యార్థులు ఉన్నారు.

ఎవరెస్టు పరిశ్రమ భద్రతా ప్రమాణాలు పాటించాలి

- ప్రమాదాల నుంచి కార్మికులను కాపాడాలి
- చనిపోయిన కార్మికుడికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పీసీబీ, జేసీ, ఈఈలకు వినతి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి
ఎవరెస్ట్ ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో సేఫ్టీ లేకపోవడంతో కార్మికులు మరణిస్తున్నారని, నిరంతరం ప్రమాదాలు జరుతున్నా, పట్టించుకోని పరిశ్రమ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రామచంద్రపురంలోని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌కు, పీసీబీ అధికారులకు, జేసీ, ఈఈలకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.అనిల్‌లు మాట్లాడుతూ సదాశివపేట మండలం ఆరూరు గ్రామ శివారులో గల ఎవరెస్ట్ ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పరిశ్రమ యాజమాన్యం భద్రత లోపం వల్లనే కార్మికులు మరణిస్తున్నారన్నారు. కార్మికులు మృతి చెందుతున్నా పరిశ్రమ యాజమాన్యంకు చీమకుట్టినట్లైనా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమలో గత 15 సంవత్సరాల నుంచి రియాక్టర్లు పేలడం, కార్మికులు చనిపోవడం, అనేకమందికి గాయాలవడం నిత్యకత్యంగా మారిందన్నారు. కార్మికులు మృతి చెందుతున్నా, గాయాల పాలవుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. భద్రత లేకపోవడం వలన ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపంలో ప్రమాదాలు జరిగి కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు.

కార్మికుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

గత నాలుగు రోజుల క్రితం పరిశ్రమలోనే ఒక కార్మికుడు మృతి చెందారని వారు తెలిపారు. చనిపోయిన కార్మికుడి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇన్ని ప్రమాదాలు జరిగి కార్మికులు చనిపోతుంటే ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఎవరెస్టు పరిశ్రమ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రమాదాలు జరగకుండా భద్రతను పెంచే విధంగా ఎప్పటికప్పుడు పరిశ్రమను తనిఖీలు చేసి కార్మికులను రక్షించాలని కోరారు. లేని యెడల లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివ తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదులలోనే భారతదేశ భవిష్యత్తు నిర్మాణం

- చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
- పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను సందర్శించిన ఎస్సీ, ఎస్టీ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-పటాన్‌చెరు
భారతదేశ భవిష్యత్తు తరగతి గదులలోనే ఉందని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా అధికారులతో కలిసి ఎస్సి ఎస్టి చైర్మెన్ బక్కి వెంకటయ్య సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లోని కిచెన్ షెడ్ ,స్టోర్ రూమ్, భోజనశాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బంది కి సూచించారు. వంటగది స్టోర్ రూమ్ భోజనశాల పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో రెసిడెన్షియల్ స్కూల్స్ లను పరిశీలించి గురుకులాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వ ముఖ్య నివేదిక సమర్పించాలని ఆదేశాలు ఉన్నందున పాఠశాలలో సందర్శించినట్టు తెలిపారు . విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నా దృష్టికి వచ్చిన సమస్యలను గౌరవ సీఎం దృష్టికి, మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతా మన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు అనుగుణంగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం సాధించేందుకు కష్టపడి చదివి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.గురుకుల పాఠశాల విద్యార్థుల పొల్యూషన్ వల్ల అవస్థలు పడుతున్నరన్న విషయాన్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్ఆర్‌జిఎస్‌లో భాగంగా గురుకులంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో రెజ్లింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు ఇప్పటివరకు 11 సార్లు రెజ్లింగ్ స్టేట్ ఛాంపియన్షిప్, రెండుసార్లు నేషనల్ మెడల్స్ పొందినట్లు పాఠశాల రెజ్లింగ్ కోచ్ ప్రియాంక ఎస్ సి, ఎస్ టి చైర్మన్‌కి తెలిపారు. పాఠశాలలో అండర్ 14 నుండి 17ఏండ్ల వయసుగల విద్యార్థులు ఉన్నారని వారికి లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రీడలు విద్యార్థి మానసి కోలాసానికి దోహదం చేస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు అన్ని రకాలుగా తీర్చిదిద్దడానికి గురుకుల పాఠశాలల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ లక్ష్మీనారాయణ రేణిగుంట ప్రవీణ్ నీలాదేవి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, తహసీల్దార్ రంగారావు, కళాశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మి, డీవీఎంఎస్ సభ్యులు, అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి లేక, అప్పులు తీర్చలేక యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ -దుబ్బాక
ఉపాధి లేకపోవడం, మరోవైపు చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనస్థాపానికి గురైన యువకుడు ఉరేసుకొని మృతి చెందిన ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో గురువారం రాత్రి జరిగింది. దుబ్బాక ఎస్ఐ వి.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ కేంద్రానికి చెందిన తుమ్మ రాజలింగం కుమారుడు నవీన్ (25)కు నాలుగేళ్ల క్రితం ఓ అమ్మాయితో వివాహమైంది. అప్పటి నుంచి నవీన్ ఏదో ఒక పని చేస్తూ కుటుంబాన్ని పోషించడానికి ఇబ్బందులు పడుతుండేవాడు. సరైన సంపాదన లేక పలుచోట్ల అప్పులు చేశాడు. ఈ క్రమంలో ఓవైపు ఉపాధి లేకపోవడం, మరోవైపు చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురై బాధపడేవాడు. గురువారం రాత్రి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసిన అనంతరం తన గదిలోకి వెళ్లి తలుపులు బిగించుకుని ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం ఉదయం ఎంత పిలిచినా లేవక పోవడంతో చుట్టుపక్కల వారి సహాయంతో గది తలుపులు తెరువగా అప్పటికే ఉరివేసుకొని నవీన్ విగత జీవిగా కనిపించాడు. దీంతో పోలీసులకు సమాచారం అందించగా పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. మృతుడి తండ్రి రాజలింగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మంత్రి దామోదర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-గుమ్మడిదల
రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని సమస్యలను వివరించినట్లు తెలిపారు అత్యవసర పనులపై స్పందించి వాటి పరిష్కారానికి నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ గుమ్మడిదల కాంగ్రెస్ యువ నాయకుడు మద్ది ప్రతాపరెడ్డి, సుధాకర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
18
సంగారెడ్డి
శనివారం | 31 ఆగస్టు 2024 | www.navatelangana.com

ప్రభుత్వ న్యాయవాది గుల్లి ప్రభుదాన్యంకు సన్మానం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా కోర్టులో నూతన ప్రభుత్వ న్యాయవాదిగా నియామకం అయిన సీనియర్ న్యాయవాది గుల్లి ప్రభుదాన్యంకు శుభాకాంక్షలు తెలుపు తూ.. మహిళా న్యాయవాదులు శాలువా తో సత్కరించి బొకే అందజేశారు. ప్రభుత్వ న్యాయవాదిగా వారి విధులను పూర్తి స్థాయిలో నిర్వర్తించి ప్రభుత్వ న్యాయవాద వృతి గౌరవాన్ని పెంచు తారని ఆశిస్తూ, భవిష్యత్తులో ఇంక ఉన్నతమైన గొప్ప స్థానాలకు ఎదగాలని కోరారు. రాబోయే తరానికి మార్గదర్శకులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదులు అరుణ కుమారి, సాయి శ్రీ వర్మ, మంజుల, రమాదేవి, వెన్నెల, మౌనిక, జాబీన్, రమా, కవిత, సింధుజ, విజయదుర్గ, సాహితి అన్నారు.

పలు వార్డుల్లో డ్రై డే కార్యక్రమం

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట పురపాలక సంఘం కమిషనర్ తిరుపతి జోగిపేటలోని 5,7 11, 13 వార్డుల్లో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల నుంచి వ్యాపిస్తున్న వ్యాధుల (మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, విష జ్వరాలు) నుంచి ప్రజలను కాపాడుకునేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృదంతో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పాండు, డీఎంహెచ్ఓ గాయత్రీ దేవి, మెప్మా పీడీ గీత, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం కళాకారులు శేఖర్ గౌడ్, మదన్, రాజు, సాయిలు,రవీందర్, శేషిప్రియ, శీను, టిఎంసి బిక్షపతి గౌడ్, ఆర్పీలు లక్ష్మి, మనమ్మ, శివకల, మంజుల, ప్రణీత, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన విద్యుత్ అధికారి ఎస్సీ శ్రీనాథ్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డిలోని క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చిన విద్యుత్ ఎస్ఈ శ్రీనాథ్.. ఎమ్మెల్యేను కలసి శాలువాతో సన్మానించి , పూల మొక్కను అందజేశారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరం



నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో నాల్కల్ మండలానికి చెందిన పలువురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు రవి, రాజు పటేల్ ,ప్రవీణ్ పాటిల్, మహేష్, స్వామిదస్, వసీం,జైరాజ్, వెంకట్, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్జాపూర్(ఎన్)లో పౌరహక్కుల దినోత్సవం

నవతెలంగాణ-న్యాల్‌కల్



మిర్జాపూర్(ఎన్) గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సంద ర్భంగా గ్రామ అంబేద్కర్ భవనంలో తహసీల్దార్ భూపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కుల వివక్ష నివారించడానికి అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సీ కాలనీలో సందర్శించి.. పలు సమస్యలను అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ రాజిరెడ్డి, ఎంపీడీవో సురేష్, పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడి తదితరులున్నారు.

మహా ధర్నాకు తరలి వెళ్లిన పీడీఎస్‌యూ నాయకులు



నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద శుక్రవారం నిర్వహించిన మహా ధర్నాకు సంగారెడ్డి జిల్లా నుంచి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నరసింహ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ.. పెండింగ్ స్కాల ర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురుకులల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు బన్నీ, సిద్ధు, తపిక్, సాయి, సాత్విక, స్పందన, రమ్య సుమ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం రైతుల గోస..

కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు

నవతెలంగాణ-పుల్కల్



వివిధ రకాల కారణాలతో రుణమాఫీ జరగని రైతులు బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అధికారులు అనునిత్యం మండల కేంద్రంలో ఉన్న బ్యాంకుల చుట్టూ పనులు మానుకొని మరి తిరుగుతున్నారు. ఈ విషయమై బ్యాంకు మేనేజర్లను రైతులు నిలదీయగా.. తమకు కూడా పూర్తి వివరాలు రావాల్సి ఉన్నదని చెబుతున్నారని వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి.. రుణమాఫీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆలయాల పున:నిర్మాణం కోసం భూమిపూజ



నవతెలంగాణ-గుమ్మడిదల

గ్రామదేవతలు ఎల్లమ్మ, పోచమ్మ ఆలయల పునర్నిర్మాణం కోసం భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సమక్షంలోపూజలు, హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పునర్నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కావలి శంకర్ యాదవ్, గ్యంాల మల్లేష్, రాఘవరెడ్డి, అశోక్ గౌడ్, మాదురి సత్యనారాయణ, కమ్మరి రాజు, కుమ్మరి నాగరాజు, విష్ణువర్ధన్, ముద్దంగుల ఎల్లయ్య, అమ్మన్నగారి శేఖర్, సత్తారం మహేష్, సురభి కుమార్ గౌడ్, నర్సింలు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విలేఖరి ముసుగులో రాజకీయమా?

నవతెలంగాణా-హత్నూర



విలేఖరి ముసుగులో రాజకీయ నాయకుడిగా ఓ రిపోర్టర్ చలామణి అవుతున్నాడని.. ఇది సరైన పద్ధతి కాదని హత్నూర మండల బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. మంగాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు శివ శంకర్రావు మాట్లాడుతూ.. కలంతో ప్రజా సమస్యల పరిష్కారానికి వెలికి తీసే ఓ విలేఖరి అధికారిక కార్యక్రమం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో వీరంగం సృష్టించారని.. స్థానిక నాయకులను రెచ్చగొట్టారని ఆరోపించారు. సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మాజీ తెలంగాణ రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ ఉమన్నగారి దేవేందర్ రెడ్డిని అనుచిత వాక్యాలతో దుర్భాషలాడుతూ.. సభ వేదికపై దూసుకు వచ్చాడని మండిపడ్డారు. బేషరతుగా దేవేందర్‌రెడ్డికి క్షమాపణలు చేయాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, వీరేశం గౌడ్, చెన్న నర్సింలు, నామ్యా నాయక్, వెంకట్ రెడ్డి, సురేష్ గౌడ్, అర్జున్, పోచయ్య,ఆశయ్య శంకర్,చెక్కరాజు, మీరాజ్, కూర ప్రభుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బైక్ నుంచి మంటలు..

క్షణాల్లో దగ్ధం.. త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్న ఓ కుటుంబం

నవతెలంగాణ-పుల్కల్

మండల పరిధిలోని కోడూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్ పని నిమిత్తం సంగారెడ్డి పట్టణానికి బైక్‌పై వెళ్లారు. తిరిగి కోడూరుకు వస్తుండగా.. మార్గమధ్యలో బైకు చెడిపోయింది. దాంతో శ్రీనివాస్ బైకు ఉన్న ప్లగ్‌ను సరి చేసి.. మళ్లీ ఆన్ చేశాడు. ఆ సమయంలో ఒక్కసారిగా బైక్ నుంచి మంటల వచ్చి.. క్షణాల్లో బైక్ దగ్ధం అయింది. కాగా బైక్ ఆగిపోవడంతో కుటుంబ సభ్యులు కిందకి దిగడం వల్ల పెనుప్రమాదం తప్పింది. ద్విచక్ర వాహనదారులు బయటికి వెళ్తున్న సయంలో వాహనాలను సరిచూసుకోవాలన్నారు. కాలం చెల్లిన బైకులు నడిపిస్తే బైక్‌లను అదుపులోకి తీసుకుంటామని ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ అన్నారు.

పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేయాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్



బీజేపీని బలపరిచేందుకు కలిసికట్టుగా పనిచేయాలని జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్, జిల్లా సహాయ కోశాధికారి శ్రీనివాస్ గుప్తా అన్నారు. మామిడ్గి గ్రామ శివారులోని ఎస్ఎ స్వి రెస్టారెంట్‌లో పార్టీ సభ్యత్వ నమోదు డ్రైవ్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు జగన్, శ్రీనివాస్ గుప్తా, మండల అధ్యక్షులు ఓంకార్, మల్లేష్, గుంజేటి శ్రీను పటేల్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌బీడబ్ల్యూ ఎగ్జిక్యూషన్‌కు ప్రత్యేక టీమ్స్

- జిల్లాలో మహిళల భద్రతకు భరోసా, షీ-టిమ్స్ యాక్టివ్‌గా పని చేయాలి
- హాట్ స్పాట్‌లను గుర్తించి, అల్లరి మూకలు, ఆకతాయిలకు చెక్ పెట్టాలి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో మహిళల భద్రతకు భరోసా, షీ-టిమ్స్ యాక్టివ్‌గా పని చేయాలని, హాట్ స్పాట్‌లను గుర్తించి, అల్లరి మూకలు, ఆకతాయిలకు చెక్ పెట్టాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో యన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్, మహిళల భద్రత పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఎన్‌బీడబ్ల్యూ (నాన్ బేయిలబుల్ వారేంట్స్)లు ఎక్సిక్యూషన్ కొరకు సబ్ డివిజన్ల వారీగా టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీమ్స్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న నాం బెయిలబుల్ వారేంట్స్ త్వరితగతిన ఎక్సిక్యూషన్ అయ్యేలా కృషి చేయడం జరుగుతుంన్నారు.

సబ్-డివిజన్ల వారీగా ఉన్న షీ-టీమ్స్ బృందాలు బస్ స్టాండ్, స్కూల్స్, కళాశాల ప్రాంతాలలో నిరంతరం గస్తీ కాస్తూ ఆకతాయిలకు చెక్ పెట్టాలని అన్నారు. లోకల్ పోలీసుల సహాయంతో కొత్త హాట్‌స్పాట్లను గుర్తించాలని సూచించారు. భరోసా, షీ-టీమ్స్ బృందాలు స్కూల్స్, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆన్లైన్ మోసాల గురించి, సేఫ్-టచ్, అన్ సేఫ్-టచ్ గురించి, యుక్త వయస్సులో కలిగే ఆకర్షణల వలన జరిగే పరిణామాల గురించి వివరిస్తూ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణ, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రమేష్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ బి.రమేష్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రమీల, యస్. బి.ఎస్ఐ. యాదవరెడ్డి మరియు వివిధ సబ్-డివిజన్లకు చెందిన యన్.బి.డబ్ల్యూ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నిజాంపేట్ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో ఎమ్మెల్యే పట్లోళ్ళ సంజీవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేకు గౌరవ వందనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అప్పుడప్పుడు క్రీడలను కూడా ప్రోత్సహించా లన్నారు. అలాగే పాఠశాలలో ఉపాధ్యాయుని కూడా విద్యార్థులకు క్రీడల గొప్పతనం గురించి చెప్పాలన్నారు.. ధ్యాన్ చాంద్ గారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలి అన్నారు.. ధ్యాన్‌చాంద్ మన దేశానికి ఒలంపిక్స్ క్రీడల్లో ఎన్నో గోల్డ్ మెడల్ బహుమతులను అందించడం జరిగిందని, క్రీడల వలన మీ ఆరోగ్యం మంచిగా ఉంటుందని, మీ జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుంద పెరుగుతుందని, కావున విద్య తో పాటు ఆటలను కూడా ఆడాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అలాగే ప్లేయింగ్ టీచర్, విద్యార్థులు, మండల నాయకులు శంకర్ గౌడ్,రాధ కిషన్‌సెట్, మల్లేష్,లింగ రెడ్డి, కృష్ణ మాజీ ఎంపిటిసి, శ్రీకాంత్, నిజాంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తప్పని తాగునీటి తండ్లాట

మూడ్రోజులగా మళ్లీ నీటి కటకట



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని మేడికుందతాండాలో 20 రోజులుగా తాగు నీరు రావట్లేదని పలు దినపత్రికల్లో ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించి.. ఒక్కరోజు మాత్రమే నీటిని విడుదల చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. దాంతో గత మూడ్రోలుగా ఆ తాండావాసులకు మళ్లీ నీటి కష్టాలు మొదలయ్యాయి.వర్షాలు కూడా సరిగ్గా లేకపోవడంతో.. పశువులు కూడా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. వేసవికాలం లాగా ఇప్పుడే నీటి కటకట ఏర్పడం పట్ల గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నీటి దాహార్తిని తీర్చాలని కోరుతున్నారు.

నీళ్లు లేక.. పనులు కూడా వదులుకుంటున్నాం



మూడ్రోజులుగా నీళ్లు రావడం లేదు. ఉదయమే వివిధ గ్రామాలకు కూలి పనులు చేసేందుకు వంటలు చేసుకుని వెళ్లాల్సి ఉంటది.. కానీ నీళ్లు రాకపోవడంతో గ్రామ శివారులోని బోరు బావుల వద్దకు వెళ్లి తెచ్చుకోనేసరికి ఆలస్యమై.. పనులు కూడా వదులుకోవాల్సి వస్తోంది. అధికారులకు అడుగుతున్నా పట్టించుకోవడం లేదు.తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలి. లేని యెడల సోమవారం రోజున అల్లాదుర్గం జహీరాబాద్ ప్రధాన రహదారి వట్టిపల్లి చౌరస్తా వద్ద ఆందోళన చేపడుతాం.

-హర్యానాయక్, మెడికుందతండా

నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నాం



మూడ్రోజులుగా తాగడానికి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. సోమవారం ఒకరోజు మాత్రమే నీళ్లు వదిలి మళ్లీ మూడ్రోజులుగా నీళ్లువదలట్లేదు.

- సరోజ, మెడికుంద తండా

కొనసాగుతున్న రైతు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలో రైతు రుణమాఫీ కోసం కుటుంబ నిర్ధారణ సర్వే ముమ్మరంగా సాగుతున్నదని ఏడీఏ బిక్షపతి అన్నారు. జహీరాబాద్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని జహీరాబాద్ మొగుడంపల్లి, కోహిర్, జరా సంఘం, నాల్కల్ మండలాల్లో శుక్రవారం రైతుల ఇంటికెళ్లి కుటుంబ సభ్యుల ఫోటోలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో వ్యవసాయ సంచాలకులు తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు. నేటి వరకు జహీరాబాద్ మండలంలో 1915 లబ్దిదారుల్లో 175 కుటుంబాలకు నిర్ధారణ చేశారు. న్యాల్కల్ 1741 గాను 255, జరా సంఘం531 గాను63, కోహిర్818 గాను31, మొగుడంపల్లి 599 కిగాను50 కుటుంబాలకు నిర్ధారణ చేశారని మొత్తం జహీరాబాద్ డివిజన్లో 5604 కుటుంబాలలో573 కుటుంబాలకు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ చేసినట్టు అధికారులు తెలిపారు. రైతు సోదరులందరూ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లావణ్య, విస్తరణ అధికారులు ప్రదీప్ కుమార్, వీరేందర్, మనోహర్, రాజు, శ్రీనివాస్, ఆయేషా ఖనిజ్ తదితరులు పాల్గొన్నారు.

కాజిపల్లిలో వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఖాజీపల్లి గ్రామంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్‌వీఎం ఆస్పత్రి వైద్య బృందం సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం చేసిన ప్రజలకు ఆర్కే ఫౌండేషన్ చైర్మెన్ అడ్వకేట్ దండే రమాకాంత్ బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 200 మంది కి కంటి చికిత్సలు చేపట్టారు. 25 మందికి ఆపరేషన్ అవసరమని వైద్య బృందం సూచించిందని రమాకాంతి తెలిపారు. వారికి కంటి పరీక్షలు నిమిత్తం ఆర్వీఎం ఆసుపత్రికి తరలించేందుకు కావలసిన ఏర్పాట్లను ఆర్కే ఫౌండేషన్ నిర్వహిస్తుందన్నారు. వినాయక చవితి పర్వదినం తదనంతరం జిన్నారం మండలంలో ఓ మెగా వైద్య శిబిరాన్ని పేద ప్రజల సహాయార్థం నిర్వహించనున్నట్లు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ అడ్వకేట్ దండే రమాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి హాజరైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసి చికిత్సలు నిర్వహించి వైద్య సహాయం అందించారు.

కుల వివక్షకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-మునిపల్లి



గ్రామాల్లో కుల వివక్ష లేకుండా చూడాలని డిప్యూటీ తాసిల్దార్ కృపానందం అన్నారు. మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో శుక్రవారనం కుల వివక్ష దినం సందర్భంగా గ్రామ పెద్దల సమక్షంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. అందరూ కులమత బేధాలు లేకుండా ఐక్యతతో ఉండాలని, గ్రామాల్లో రెండు గ్లాసుల పద్ధతి లేకుండా చూడాలని, గ్రామాలలోని మందిరాలలో ఎలాంటి కులవివక్ష లేకుండా చూడాలని కోరారు. గ్రామ పెద్దలు ప్రజల సమక్షంలో గ్రామస్తులంతా ఏకకంఠంతో కుల వివక్షకు దూరంగా ఉంటామని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, గ్రామ పెద్దలుప్రజలు పాల్గొన్నారు.

డెంగ్యూ కేసుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జోగిపేట మున్సిపాల్టీలో లార్వా పెరుగుతోంది

డీఎంహెచ్వో గాయత్రి దేవి

నవతెలంగాణ-జోగిపేట



డెంగ్యూ కేసుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్వో గాయత్రిదేవి సూచించారు. శుక్రవారం సాయంత్రం ఆమె జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డెంగ్యూ, ఇతర జ్వరాల బారిన పడిన రోగుల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. డ్యూటీ డాక్టర్లు, స్టాఫ్ రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎలాంటి మందులు కొరతా లేదని ఆమె తెలిపారు. జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 20 కేసులు ఉన్నాయని, అందులో కేవలం మూడు మాత్రమే డెంగ్యూ కేసులుగా నిర్ధారణ అయ్యి చికిత్సలు పొందుతున్నారన్నారు. డెంగ్యూ రోగులకు ట్రీట్మెంట్ జరుగుతుందన్నారు. జోగిపేట మున్సిపాలిటీలో తాను పరిశీలించిన సందర్భంలో ఎక్కువగా లార్వా ఉందని, అది పెరగకుండా నాకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రజలు కూడా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆమె తెలిపా రు. ఆమెవెంట డ్యూటీ డాక్టరు నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-హత్నూర



మండల పరిధిలోని దౌల్తాబాద్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి క్రీడోత్సవాలను స్థానిక ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కబడ్డీ, కొక్కో, వాలీబాల్, క్రీడలను జ్యోతి ప్రజ్వల చేసి ఘనంగా ప్రారంభించారు. క్రీడలతో మానసిక ప్రశాంతతో పాటు.. శారీరక ధారుడ్యం కూడా లభిస్తుందన్నారు. చదువుతోపాటు క్రీడలపై కూడా ఆసక్తి కనబర్చాలన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులతో పాటు పాఠశాల సర్టిఫికెట్ కూడా ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వావిలాల నర్సింలు, సీనియర్ నాయకులు ఉమ్మన్న గారి దేవేందర్‌రెడ్డి, దేవులపల్లి వీరేశం గౌడ్, నరసింహారెడ్డి రామచంద్రారెడ్డి సత్యం గౌడ్, ప్రసాద్ ,బీవీ శివశంకర్ రావు, తాజా మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ ఇందిరా సతీష్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడలు





నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని స్థానిక గిరిజన గురుకుల బాలుర కళాశాల పాఠశాల ప్రాంగణంలో మూడ్రోజులగా నిర్వహించిన 68వ ఎస్‌జీఎఫ్ క్రీడలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. అండర్ 14 అండర్ 17 విభాగాల్లో కోకో కబడ్డీ వాలీబాల్ అంశాల్లో జిన్నారం మండలంలోని పలు పాంశాలలు క్రీడల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల అద్దేశించి జిన్నారం మండల విద్యాధికారి జెమినీ కుమారి మాట్లాడుతూ.. క్రీడలను విజయవంతం చేసిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందాలను వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్ బృందాలను కోఆరినేషన్ బృందాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అభినందించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కుమారస్వామి, ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, మృదుల, సంధ్యారాణి, మంగీలాల్, పీడీలు రమేష్ గౌడ్, పవన్ రాజ్, రవీందర్ రెడ్డి, శశిరేఖ, అను,ఉపాధ్యాయులు సత్యనారాయణ, మొగలి మాల, త్రిశూల్నాథ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండలంలోని శ్రీవివేకానంద స్మార్ట్‌కిడ్స్ క్రీడా ప్రాంగణంలో మూడ్రోజులుగా కొనసాగుతున్న మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు ఘనంగా ముగిశాయి. గెలుపొందిన విజేతలకు ఎంఈఓ జెమినీ ఎస్ఎస్ కుమారి, నోడల్ అధికారి రాంబాబు, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు అండర్ 17 విభాగం వాలీబాల్ మొదటి బహుమతి జెడ్పీహెచ్ఎస్ గుమ్మడిదల ద్వితీయ బహుమతి జెడ్పీహెచ్ఎస్ బొంతపల్లి, కబడ్డీ జెడ్పీహెచ్ఎస్ బొంతపల్లి విద్యార్థులకు మొదటి బహుమతి ద్వితీయ బహుమతి సంతోషి విద్యలయం విద్యార్థులు అందుకున్నారు. మిగిలిన క్రీడల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చిన టీంలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద స్మార్ట్ కిడ్స్ ప్రిన్సిపల్ చిమ్ముల లతా జైపాల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ కాంతం, ఏసుపాదం, విజేత కుమారి, సువర్ణ, సురేఖ, ప్రైవేట్ పాఠశాలల పీఈటీలు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం లోపించకుండా కట్టుదిట్టమైన చర్యలు

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలో పారిశుధ్యం లోపించకుండా కట్టుదిట్టమైన చర్యలను చేపట్టినట్టు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మాణిక్‌ప్రభు వీధిలో శుక్రవారం చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతీ రోజు ఉదయం 5 గంటల నుంచి తమ సిబ్బంది పారిశుధ్య కార్యక్రమా లను ముమ్మరంగా చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమాలను జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు పరిశీలించి ల్యాండ్ లొకేషన్‌తో పాటు మున్సిపల్ అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్‌తో పాటు శానిటేషన్ సిబ్బంది వివిధ హెూదాల అధికారులు కూడా పారిశుధ్య కార్యక్రమాలను రోజువారీగా పరిశీలించడం జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తున్నందున డ్రైనేజీ సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతూ పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాంట్రి ఇన్స్పెక్టర్ సంధ్యారాణి, రాజ్ కుమార్, రవీందర్‌రెడ్డి పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



క్షేత్రస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మున్సిపాల్టీలో గతంలో దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులన్నింటిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఆర్ఐ రుక్కుద్దీన్, టీపీఎస్ నరేష్, ఇరిగేషన్ జానకిరాములతో కూడిన బృందాన్ని ఉన్నత అధికారులు ఏర్పాటు చేశారు. వచ్చిన ప్రతీ దరఖాస్తులు క్షేతస్థాయికి వెళ్లి పరిశీలించి యాప్‌లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. మొదటిరోజు జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ నుంచి ప్రారంభించినట్టు తెలిపారు. దరఖాస్తుదారుడు ప్రజలు తమ సిబ్బంది వచ్చినప్పుడు వారికి పూర్తి సమాచారాన్ని ఇచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ

మెదక్

179

శనివారం | 31 ఆగస్టు 2024 | www.navatelangana.com

మహిళా శక్తి లోన్ దుకాణాలను తనిఖీ చేసిన పిడి శ్రీనివాస్



నవతెలంగాణ-చేగుంట

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. చేగుంట మండల కేంద్రంలో శుక్రవారం మహిళా శక్తిలో భాగంగా ఎంటర్ప్రైజెస్ కింద మహిళలకు లోన్స్ సౌకర్యం దుకాణాలు పెట్టుకునేందుకు కల్పించారు. మహిళలు తీసుకున్న లోన్‌ల ద్వారా పెట్టుకున్న కూరగాయల, పండ్ల, వివిధ దుకాణాలను, స్థానిక ఏపీఎం లక్ష్మీ నర్సమ్మతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం షాపుల యజమానులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కనీస లాభాల గురించి అడిగి, మరింత డెవలప్ చేసుకోవాలన్నారు. సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ఏర్పర్చిన లోన్స్ సౌకర్యం సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రత్యేక చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ శ్వేత, వివోఏ, దుకాణాయజమానులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

- నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం అని పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి దామరంచ గ్రామానికి చెందిన కుమారస్వామి గౌడ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.37,500 వేల చెక్కును లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కులమతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరుగుతుందన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు. దామరంచ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఫిషర్ మెన్ అధ్యక్షుడు తలారి మల్లేష్ ముక్తా బాయ్ పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పీఏసీఎస్ రుణాల పేరిట రైతులకు టోకరా

- అన్నదాతలకు తెలియకుండా వారిపేర్లపై రుణాలు
- బ్యాంకర్స్‌ను ఆశ్రయించగా అసలు విషయం వెలుగులోకి





నవతెలంగాణ-చేగుంట

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రైతులకు టోకరా, అన్నదాతలకు తెలియకుండా వారి పేర్లపై రుణాలు, రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకర్లను ఆశ్రయించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. రైతు లబో దిబో అంటున్నాడు. వివరాల్లోకి వెళ్తే చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన చింతకాయల విట్టల్ తనకు పోలంపల్లి గ్రామంలోని రెండు ఎకరాల మూడు గుంటల పట్ట భూమి భూమి ఉంది. ఇట్టి భూమిపై తనకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రెడ్డిపల్లి ద్వారా మొదట రూ.27వేలు, తీసుకోగా గత ఇంట్రెస్ట్‌తో సహా రూ.35వేలు బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రుణమాఫీ వర్తించింది. మళ్లీ ఇదే అమౌంట్ రెన్యువల్ చేసుకొన్నాము, వ్యవసాయ పనులకు అమౌంట్ సరిపోకపోవడంతో మరొక 50వేలు , అదనంగా తీసుకున్నాము, విఠల్ చేసిన బ్యాంకు మొత్తం అప్పు రూ.85వేలు, ఇతనికి లోన్ చేసే ముందు ఖాళీ ఓచర్లతో రుణం మంజూరు చేస్తూ సంతకాలు చేయించుకున్నారని రైతు తెలిపారు. ఇది ఇలా ఉంటే నాటి ప్రస్తుత కాంగ్రెస్ గవర్నమెంట్ రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రవేశపెట్టడంతో చింతకాయల విట్టల్ కుమారుడు కృష్ణ, మొదటి విడత రు,1 లక్ష రుణమాఫీ తమ పేరు రాలేదని, సంబంధిత మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులను ఆశ్రయించారు. అక్కడ తమ లిస్టులో రూ,2,06,682 ఉండడంతో ఒక్కసారిగా ఆ వాక్క అయ్యారు. సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారితో పట్టణ కేంద్రంలో ఉన్న డీసీసీబీ బ్యాంక్ మేనేజర్‌ను ఆశ్రయించి, పూర్తి వివరాలు అడిగి తెలుసుకోనీ, పీఏసీఎస్ స్టేట్మెంట్ కూడా తీసుకున్నారు. స్టేట్మెంట్లో 2020సెప్టెంబర్19 లో రూ. 85,697చూపించగా 2020 సెప్టెంబర్ 5 లో1,74,696 అమౌంట్ ని చూపిస్తుంది. ఇలా అంతన పొంతన లేని అమౌంట్ చూపిస్తుందని, రైతు కుమారుడు కృష్ణ ఆవేదన చెందుతున్నాడు. ఇదే లోన్ విషయమై ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈవో నరేష్, సిబ్బంది సత్యనారాయణను విషయమై అడగగా మీకు ఎవరో తప్పుడు స్టేట్మెంట్ ఇస్తున్నారు. ఇదంతా రాంగ్, సాఫ్ట్వేర్‌లో ఎడిటింగ్ తప్పు జరిగిందని అన్నారు. ఇదంతా మేము చూసుకుంటాం నీకు అవసరమా అంటూ తనను బెదిరించారనీ, ఇదే విషయమై బ్యాంక్ మేనేజర్ శశి కాంత్ రెడ్డిని ఆశ్రయించగా ఈ విషయం ఎక్కడ చెప్పొద్దని పై అధికారుల వద్దకు వెళ్లొద్దని, త్వరలోనే ఈ డబ్బును రికవరీలో కట్టిపిస్తానని, ఈ అమౌంట్ను సొసైటీ సీఈవో నరేష్ ద్వారా తప్పకుండా ఇప్పిస్తానని, బ్యాంకు మేనేజర్ శశికాంత్ రెడ్డి అన్నారని రైతు విట్టల్, కుమారుడు కృష్ణకు తెలిపారు. ఇదిలా ఉంటే సొసైటీ సీఈఓ నరేష్, సిబ్బంది సత్యనారాయణలు పోలంపల్లి గ్రామానికి వెళ్లి తేదీ 28 ఆగస్టు నెల ధ్రువీకరణ పత్రం ఏమనగా సాఫ్ట్వేర్‌లో తప్పిదం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో ఎడిటింగ్ చేసే అవకాశం వస్తే సరి చేసే బాధ్యత తమదేనని ఈ ఆగస్టు 15 కల్లా నీ రూ.2 లక్షల మాఫీ వస్తుందని, సంతకం చేసి సెక్రటరీ స్టాంపు కూడా వేసి ధృవీకరణ పత్రం సీఈఓ నరేష్ బాధ్యత రైతుకు రాసిచ్చాడు. అయినా ఇప్పటివరకు రుణమాఫీ వర్తించలేదని, మేం తీసుకున్న అప్పు ఒకటైతే, ఖాళీ ఓచర్ల పేర్లతో, ఇష్టం వచ్చినట్టుగా డబ్బులు కాజేసి రైతులను నట్టేట ముంచుతున్నారని, చింతకాయల విట్టల్ కుమారుడు కృష్ణ ఆవేదన చెందుతున్నాడు. తమకు న్యాయం జరిగేంత వరకు ఊకుండే ప్రసక్తి లేదని, తక్షణమే అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలనీ, ఇలా ఖాళీ ఓచర్లపై సంతకాలు తీసుకొని డబ్బులు కాజేసిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం అన్నాడు. రెడ్డిపల్లి పీఏసీఎస్ సొసైటీ సీఈవో నరేష్ సాఫ్ట్వేర్ లో తప్పిదం జరిగిందని, అవకాశం రాగానే ఎడిటింగ్ చేస్తామని తెలిపారు. డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ శశికాంత్ రెడ్డి సొసైటీ ద్వారా లోన్ అయి ఉంటుందని, విట్టల్ కుమారుడు కృష్ణ సొసైటీ వాళ్లు సరైన సమాధానం చెప్పకుంటే నేనే సరిది చెప్పానని, అన్నారు.

రుణమాఫీ కానీ రైతుల వివరాల సేకరణ

- మండల వ్యవసాయ అధికారి కృష్ణ



నవతెలంగాణ- పెద్ద శంకరంపేట్

మండలంలో రుణమాఫీ కానీ రైతుల కుటుంబ వివరాల నిర్ధారణ సేకరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ తెలిపారు. రుణమాఫీ కానీ రైతుల ఇంటికి వెళ్లి రైతు కుటుంబ సభ్యుల వివరాలుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రైతులతో పాటు అధికారులతో కూడిన ఫోటోను వ్యవసాయ శాఖకు సంబంధించిన యాప్‌లో పొందుపరచడం జరుగుతుందని వివరించారు. దాదాపు 12 రోజుల్లో రుణమాఫీ కానీ రైతుల వివరాలను సేకరించి యాప్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి వినీత్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాను పరిశీలించిన మెదక్ డీఎల్‌పీఓ



నవతెలంగాణ -పెద్ద శంకరంపేట్

స్థానిక సంస్థల ఎన్నికల కోసం జరుగుతున్న ఓటర్ జాబితాను శుక్రవారం పెద్ద శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో మెదక్ డీఎల్‌పీఓ సురేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు ఓటారు జాబితాలో ఉన్న తప్పులను సవరణ పూర్తి చేసి సెప్టెంబర్ ఆరవ తేదీన అన్ని గ్రామపంచాయతీల్లో వార్డుల వారిగా ప్రదర్శించాలని సూచించారు. మండలంలో ఓటర్ జాబితా ప్రదర్శన తర్వాత పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సిబ్బంది నియామకం తదితర అంశాలపై దృష్టి సాధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా ఎంపీ ఓ విటల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల 43వ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడి నేటికి 43 ఏళ్ల పూర్తయిన సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 1981 ఆగస్టు 30న ఈ కళాశాల ఏర్పడి వేలాది మంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగాల్లో, వృత్తి, వ్యాపారాల్లో స్థిరపడేలా కృషి చేసిన సిబ్బందిని అందరినీ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మరింత కృషి చేసి కళాశాల అభివృద్ధికి దోహదం చేస్తామని ప్రిన్సిపల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు మెట్టు రాములు అమృతల కుమార్తె రేణుక వివాహానికి మండల మాజీ జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ రూ.30 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసి వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను పోగొట్టుకున్న రేణుక వివాహానికి ఆర్థిక సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కడు పేదరికంతో ఉన్న వీరికి గతంలో ఇంటిని కూడా నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేశెట్టి లింగం, మెట్టు వెంకట్, సిద్దరాం రెడ్డి, జిపి స్వామి, బిక్షపతి, మెట్టు బాబు తదితరులు పాల్గొన్నారు.

పుస్తెమట్టెల అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్‌లో నస్కల్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు మెట్టు రాములు అమృత, కనిష్ట పుత్రిక రేణుక వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్ శుక్రవారం పుస్తె మట్టెలను పేదింటి వధువుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని అనాధ ఆడబిడ్డకు పుస్తెమట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామవత్ కిషన్, రాజు, రాము, పడమటి రాజు, రాజలింగం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని శివలింగానికి జలాభిషేకం



నవతెలంగాణ-కొల్చారం

వర్షాలు కురవాలని ప్రార్థిస్తూ మండలంలోని తుక్కాపూర్ గ్రామస్తులు శుక్రవారం శివాలయంలో శివలింగానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం, ఆత్మకమిటి డైరెక్టర్ ఆంజనేయులు మాట్లాడారు. వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలు సస్యశ్యామలంగా పండాలని కోరుతూ శివలింగం మునిగేంతవరకు సమీప మంజీరా నది నుంచి బిందెలతో నీటిని తెచ్చి విగ్రహం మునిగే వరకు నీటితో అభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె రవీందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దమ్మ గుడిలో కుంకుమార్చన



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం లో శ్రావణ శుక్రవారం పురస్కరిం చుకొని ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించామని గ్రామ పురోహితులు వేలేటి రామ్మోహన్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు మాట్లాడుతూ ప్రతి ఏటా మూడు మాసాల ఒకసారి ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కుంకుమార్చనలో గ్రా మంలోని ముత్తైదు మహిళలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారన్నారు. ఆ పెద్దమ్మ దయతో మండల గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని అమ్మవారిని వేడుకు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పంజాబాబు, కోశాధికారి రెడ్డి రాకేష్, జాల పోచయ్య, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి



నవతెలంగాణ-పాపన్నపేట

ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వనదుర్గా ప్రాజెక్టు ఎఫ్ఎన్ కెనాల్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మెదక్‌కు చెందిన తూర్పు అనిల్ కుమార్(30) వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గురువారం సాయంత్రం కుటుంబీకులతో కలిసి ఏడుపాయలకు వచ్చి అక్కడే ఉన్నాడు. శుక్రవారం స్నానం చేసేందుకు వనదుర్గ ప్రాజెక్టు ఎఫ్ఎన్ కెనాల్ వద్దకు వెళ్లారు. అనిల్ కుమార్ నీటిలో దిగి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీట మునిగాడు. అక్కడే ఉన్న కుటుంబీకులు గమనించి స్థానికులకు సమాచారం అందించారు. స్థానికులు గాలించగా ఆచూకీ లభించలేదు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి వచ్చి గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టగా నీటిలో మృతదేహం లభ్యమయింది. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పర్యావరణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రకృతి వందన్ కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలోని సరస్వతి శిశు మందిర్లో వందేళ్లకు పైబడిన రావి చెట్టుకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకుంటేనే రాబోయే రోజుల్లో మనుగడ సాధ్యమవుతుందన్నారు. మొక్కలను నాటడంతో పాటు సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం సంస్కార్ విద్యాలయంలో విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది. మొక్కలు నాటడంతో వృక్షాలకు రాఖీలు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులు ఆచార్య బృందం సంస్కార్ విద్యాలయ ఉపాధ్యాయులు. అతిథులు ప్రకృతి వందనం ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సుభాష్ గౌడ్, జిల్లా పర్యావరణ ప్రముఖ రవివర్మ ప్రధానాచార్యులు వీరప్ప, ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు, సతీష్ గౌడ్, శైలేష్ శ్రావణ్ కుమార్, శ్రీనివాస్, ఆచార్య బృందం, సంస్కార్ విద్యాలయం, శిశు మందిర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు సేవచేయడమే ఎన్‌విలక్ష్మీ ఫౌండేషన్ లక్ష్యం



నవతెలంగాణ-మెదక్ టౌన్

సామాజిక సేవలో పలు రకాల సేవలు అందిస్తున్న ఎన్‌వి లక్ష్మీ ఫౌండేషన్ వారు చైల్డ్ ఎడ్యుకేషన్, మౌలిక వసతుల ఏర్పాటు, అవయవ దానము మొదలైన అంశాల్లో ఈ సంస్థ ఎన్నో సేవలు అందిస్తున్నట్టు ప్రిన్సిపల్ తెలిపారు. ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్‌వి లక్ష్మీ ఫౌండేషన్ హైదరాబాద్, మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సుమారు రూ.15 లక్షల డొనేషన్ ఇవ్వనున్నట్టు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ వ్యవస్థాపకులు నిష్టల మోహన్ మాట్లాడుతూ తమ సంస్థ సామాజిక సేవలో పలు రంగాల్లో విస్తృతంగా సేవలు చేస్తున్నట్టు తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్, మెడికల్, ఇంజనీరింగ్, ఫిజియోథెరపీ వంటి కోర్సులలో తమ సంస్థ నుంచి సుమారు 120 మంది విద్యార్థులు ప్రయోజనాన్ని పొంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు సేవను అందించడమే తమ సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశ్యమని ఈ సందర్భంగా మోహన్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు వివిధ కళాశాలలో, పాఠశాలల్లో తమ సేవను నిరంతరంగా కొనసాగిస్తున్నట్టు తెలిపారు. తమ సంస్థ మంజూరు చేసిన తరువాత ఈ నిధులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా టాయిలెట్స్‌ని నిర్మించడానికి వినియోగించనున్నట్టు తెలిపారు. సుమారు రూ.15 లక్షల మంజూరు చేయడానికి ముందుకు రావడం పట్ల కళాశాల విద్యార్థినులు, ప్రిన్సిపల్ , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది హర్షాన్ని వ్యక్తం చేశారు.

శాటిలైట్ల ఎగుమతిలో మన దేశం ముందుంది

- జిల్లా విద్యాధికారి రాధా కిషన్



నవతెలంగాణ- వెల్దుర్తి

యావత్ ప్రపంచ దేశాల్లో భారత దేశం శాటిలైట్లను ఇతర దేశాలకు ఎగుమతి చేయడంలో ముందుందని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. అంతరిక్ష ప్రయోగాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసిన ఇస్రో శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. జీడిమెట్లకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కృషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మెన్ డాక్టర్ లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. విశిష్ట అతిథిగా హాజరైన ఎన్ఆర్ఎస్‌సి శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చంద్రయాన్ మంగళయాన్ గగన్ యాన్ ఇస్రో రాకెట్ ప్రయోగ కేంద్రాల గురించి వివరించారు. స్పేస్ ఆన్ వీల్స్ అనే ప్రోగ్రాం ద్వారా ఇస్రో బస్సులో అంతరిక్ష ప్రయోగాల వివిధ నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులకు శాటిలైట్ల గురించి వివరించారు. అనంతరం గతంలో నిర్వహించిన ఎస్సే రైటింగ్ లో ప్రథమ ద్వితీయ బహుమతులను ఎంఈఓ యాదగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తో కలిసి ప్రధానం చేశారు. అనంతరం రాకెట్ల నమూనా ఫోటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి తలారి మల్లేష్ పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్, ఎర్రోళ్ల మహేష్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

భూమి ఒక చోట, అమ్మింది మరోచోట

- వ్యాపారిని నమ్మించి మోసం చేసిన వైనం



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పెద్దశంకరంపేట మండలం ఉత్తులూర్ గ్రామ శివారులో భూమి అమ్మకం విషయంలో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ.శంకర్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి వరప్రసాద్‌కు మండలంలో మూడు ఎకరాల భూమిని మధ్యవర్తులు భూయజమానులతో కుమ్మక్కై అమ్మారు. ఎకరాకు రూ.12 లక్షల చొప్పున భూమిని వ్యాపారి రైతుల నుంచి కొనుగోలు చేశారు. యజమానులకు రూ.3 లక్షలు చెల్లించి వ్యాపారికి అమ్మించారు. భూమి ఒక చోట, అమ్మింది మరోచోట సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం రాజారాంతాండా, ముకుందనాయక్ తాండాలకు చెందిన సాగర్ చౌహాన్, దేవీదాస్, రమాకాంత్, వెంకట్, చందర్, జాదవ్ల ముఠాగా ఏర్పడి హైదరాబాద్ చెందిన వ్యాపారి వరప్రసాద్ను తక్కువ ధరకే భూమి వస్తుందని చెప్పి పెద్దశంకరంపేట మండలం ఉత్తులూర్ శివారులో సాగులో ఉన్న భూమిని చూపించి, నిజాంసాగర్ బ్యాక్వాటర్లో ఉన్న సర్వే నంబర్ ఉన్న భూమిని పట్టా చేయించారు. ఉత్తులూర్ గ్రామానికి చెందిన రైతులు రాజిరెడ్డిగారి దుర్గయ్య, క్రిష్ణ, యాదగిరి, శంకర్లకు చెందిన మూడు ఎకరాల భూమిని వరప్రసాద్‌కు అమ్మారు. తర్వాత వ్యాపారి తన భూమిలోనికి రాగా ఈ భూమి మీది కాదు నాది అని అక్కడి రైతులు తెలుపగా మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. మధ్యవర్తులు అరుగురిపై నారాయణఖేడ్, కంగ్టి తదితర మండలాలలో ఈ విధంగానే మోసం చేయగా వారి పై ఇప్పటికే కేసులు ఉన్నాయి. చెందిన వరప్రసాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

తూప్రాన్ బందుకు పిలుపునిస్తాం

- ఆధారంలేని విమర్శలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తా
- పన్నులు తగ్గిస్తామని మున్సిపల్ కమిషనర్ మీడియాతో చెప్పాలి
- మున్సిపల్ మాజీ చైర్మెన్ బొంది రవీందర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలో పెంచిన పన్నులను తగ్గించే వరకు పోరాటం చేస్తామని, అవసరమైతే తూప్రాన్ బందుకు పిలుపునిస్తామని మున్సిపల్ మాజీ చైర్మెన్ బొంది రవీందర్ గౌడ్ గురువారం రోజున మీడియా సమావేశంలో చెప్పారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్‌లో పెంచిన పన్నులను కట్టాలని విలీన గ్రామమైన చిన్న గ్రామాల్లో నోటీసులు అందజేశారని పెంచిన పన్నులను కట్టలేని పరిస్థితిలో చాలామంది పేద కుటుంబాలు పెంచిన పన్నులను కట్టలేకపోతున్నారన్నారు. పెంచిన పనులు తగ్గించేవరకు ప్రజలు ఎవరు పనులు కట్టకూడదని మీ తరపున మేము పోరాటం చేస్తామన్నారు. పెంచిన పన్నులు తగ్గించకపోతే మున్సిపల్ ఆఫీస్ దగ్గర దీక్షకు కూర్చుంటామన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించకపోతే అవసరమైతే తూప్రాన్ బందుకు పిలుపు నిస్తామని హెచ్చరించారు. తూప్రాన్ మున్సిపాలిటీలో 5వ, 6వ, 8వ, 12వ వార్డులలో ఇంకా అభివృద్ధి జరగాల్సి ఉన్నది నిజమేనన్నారు. ఈ వార్డుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాలన్నారు. చేయవలసిన అభివృద్ధిని వదిలిపెట్టి మాపై విమర్శలు చేస్తున్నారన్నారు. మాపై చేసే విమర్శలకు ఏదో ఒకరోజు జవాబు చెప్తామన్నారు.నాకు చెడ్డ పేరు వచ్చే విధంగా చేసిన విమర్శలను ఖండిస్తూ, అనవసరంగా విమర్శలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తానన్నారు. ప్రజల తరపున ఉద్యమిస్తామన్నారు. తూప్రాన్ నూతన మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత తూప్రాన్‌లో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఏ మున్సి పాలిటీలో కూడా పన్నులు పెంచలేదని కేవలం తూప్రాన్ మున్సిపాలిటీలో మాత్రమే పన్నులు పెంచారని విమర్శించారు. విమర్శలు చేయడం మానుకొని అభివృద్ధిని చేసి చూపాలని సూచించారు. ప్రజల తరపున పెంచిన పన్నులు తగ్గించే వరకు ఉద్యమం చేస్తానని, పెంచిన పన్నులను తగ్గిస్తున్నట్లుగా మీడియా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఉమా సత్యలింగం, బొంది అరుణ వెంకట్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సత్తార్, శ్రీకాంత్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంట రుణ మాఫీ నమోదు ప్రక్రియ పరిశీలన

- జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధి గ్రామమైన జప్తి శివనూర్‌లో శుక్రవారం జరిగిన పంట రుణ మాఫీ పథకం నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 249 రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయవలసి ఉందని, అందులో నుంచి శుక్రవారం వరకు 63 కుటుంబాల నిర్ధారణ చేశామని తెలిపారు. ఈ ప్రక్రియ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో జరుగుతుందని, వ్యవసాయ అధికారులు తమ గ్రామాలకు వచ్చినప్పుడు తమ కుటుంబ సభ్యుల వివరాలు అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. అధికారులు రైతుల నుంచి సేకరించిన కుటుంబ సభ్యుల పేర్లు, ఆధార్ నెంబర్లు, వయస్సు, లింగము, యజమానితో సంబంధం తదితర వివరాలను వ్యవసాయ శాఖ యాప్‌లో పొందు పరుస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్యలు జిల్లా వ్యవసాయ అధికారితో అన్నారు.

క్రీడల్లో ఆశించిన స్థాయికి ఎదగాలి

- డీఈవో రాధాకిషన్



నవతెలంగాణ-పాపన్నపేట

ఓటమి ద్వారా పొందిన అనుభూతి జీవితంలో ఎప్పుడూ తోడ్పడుతుందని జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ వెల్లడించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) మండల స్థాయి ఆటల పోటీలు పాపన్నపేట ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అండర్ 14, అండర్ 17 బాలికలకు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలు ముఖ్యమని అందరూ భావించాలని, శారీరక, మానసిక వికాసానికి ఆటలు దోహద పడతాయని, జీవితంలో క్లిష్ట పరిస్థితులు ఏర్పడప్పుడు ఆటల్లో పొందిన వికాసం తోడ్పడుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. ఓటమి ద్వారా పొందిన అనుభవం ఉపయోగపడుతుందన్నారు. క్రీడల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో పాల్గొని విజేతలుగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం నోడల్ అధికారి ప్రతాప్ రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ , సురేందర్ గౌడ్, అంజా గౌడ్ ,వీరేశం, పద్మ శ్రీనివాసరావు , ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భవాని ,వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ నరేష్ ప్రభాకర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాతలుగా ఉన్న ఎల్ నరేందర్ గౌడ్ , హైదర్, సాయినాథ్ రావు ,ఖుర్షీద్ లను డీఈఓ, శాలువాతో సన్మానించి అభినందించారు.

వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని మహాత్మా జ్యోతిబాపులే గురుకుల పాఠశాల యందు ఉచిత వైద్య శిబిరం జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిఎంఆర్ హాస్పటల్ సహకారంతో మెడికల్ క్యాంపు గురువారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జీఎంఆర్ హైవేస్ ప్రాజెక్టు మేనేజర్ జె వెంకటరమణ, జీఎంఆర్ హైవేస్ మేనేజర్ లక్ష్మణ్ రావు, జీఎంఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్, కె. శ్రీనివాస్ రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభించారు. సీయంఆర్ హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ నిహారిక, డాక్టర్ శివ, డాక్టర్ వెంకట్‌లు 245 మంది విద్యార్థులను పరీక్షించి అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి, వారికి తగిన మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, సీజనల్ జ్వరాలు, అలెర్జీలు, తలనొప్పి, రక్తహీనత, చర్మ సంబంధించిన సమస్యలను విద్యార్థులలో ముందుగానే గుర్తించి అనారోగ్య సమస్యలను నయం చేయడానికి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరం అనంతరము సమావేశం ఏర్పాటు చేసి చేతులు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు డాక్టర్లు సూచించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం సరైన సమయంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వరలక్ష్మి ఫౌండేషన్ వారిని, సీఎంఆర్ హాస్పిటల్స్ వైద్య బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో సీయంఆర్ హాస్పిటల్స్ కో-ఆర్డినేటర్ రాజ్ నారాయణ, వైద్య నిపుణులు నిహారిక, శివ, వెంకట్, జీఎంఆర్ హైవే ప్రాజెక్టు మేనేజర్ జె వెంకటరమణ, జీఎంఆర్ హైవేస్ మేనేజర్ లక్ష్మణ్ రావు, జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ కూడిపుడి, పిన్సిపాల్ వందన, ఏటీపి గౌసియా, హెల్త్ సూపర్వైజర్ స్రవంతి, పిఈటి వెన్నెల, విద్యార్థినిలు పాల్గొన్నారు.

వాటర్ లీకేజ్ పైప్ లైన్ రిపేర్ పూర్తి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలో 10వ వార్డు బ్రాహ్మణపల్లిలోని హనుమాన్ గుడి వద్ద మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ డామేజ్ కావడంతో ప్రజలు కొన్ని రోజులుగా ఇబ్బంది పడ్డారు. ఈ సమస్యను మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు గురువారం రోజున లీకేజ్ అయిన పైప్ లైన్‌ను రిపేర్ చేయించి వాటర్ సమస్యకు పరిష్కారం చూపారు.

మున్సిపల్‌లో వీధికుక్కల పట్టివేత



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక పరిధిలో 7వ, 9వ,10వ, 11వ వార్డుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో బ్లూ క్రాస్ సంస్థ వారు వీధి కుక్కలను పట్టుకెళ్లారు. ఎక్కడైతే ఎక్కువ కుక్కలు ఉండి ప్రజలకు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారో, ఆ వార్డుల యందు మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజు, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ ఆదేశానుసారం కుక్కలను పట్టుకెళ్ళారు. పట్టుకెళ్ళిన వీధి కుక్కలను శాస్త్రీయ పద్ధతిలో అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) బ్లూ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా స్టెరిలైజ్ చేయడం జరుగును.

ప్రమాదాల నివారణకు చర్యలు

- ఎస్ఐ గంగరాజు



నవతెలంగాణ-దుబ్బాక

పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టామని దుబ్బాక ఎస్ఐ వి.గంగరాజు తెలిపారు. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఎస్ఐ గంగరాజు తన సొంత ఖర్చుల రూ.10వేలతో 10 ప్రమాదపు హెచ్చరిక బోర్డులను కొనుగోలు చేయడం జరిగిందని, అందులో భాగంగానే శుక్రవారం దుబ్బాక నుంచి దుంపలపల్లి వెళ్లే ఏదుల్ల చెరువు కట్ట పైన 2 బోర్డులను ఏర్పాటు చేశామని వివరించారు. మరికొన్ని బోర్డులను పట్టణంలోని మిగతా బ్లాక్ స్పాట్లలో ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాల్ని తప్పక పాటించాలని. తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేశారు. పోలీసుల చర్యల పట్ల పట్టణవాసులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ

20

నవ తెలంగాణ దినపత్రిక

సిద్దిపేట

శనివారం | 31 ఆగస్టు 2024 | www.navatelangana.com

గజ్వేల్ రైతు వేదికలో రుణమాఫీ జాబితా పరిశీలన



నవతెలంగాణ-గజ్వేల్

రైతు రుణమాఫీ జాబితాలో పేర్లు ఉండి మాఫీ కాని రైతుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు పరిశీలన చేస్తున్నారు. గజ్వేల్ మండలం బయ్యారం ఏఈఓ మాధవికి ఇక్కడ బాధ్యతలు ఇచ్చారు. రైతు రుణమాఫీ విషయంలో రైతు వేదిక వద్దకు వచ్చిన రైతులతో మాట్లాడుతూ వారికి రుణమాఫీ అయిన విషయం, కాని విషయం తెలిజేస్తున్నారు. రైతు నుంచి పలు విషయాలను అడిగి తెలుసుకుంటున్నారు. రైతుకు సంబంధించిన ఆధార్ కార్డు రేషన్ కార్డుతో పాటు పట్టా పాస్ పుస్తకం, బ్యాంకు స్టేట్మెంట్ పరిశీలన చేస్తున్నారు. రైతుకు అర్థమయ్యేలా రుణమాఫీ గురించి వివరిస్తున్నారు. అంతేకాదు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినా ఆ రైతుకు పూర్తిస్థాయిలో రుణమాఫీపై అవగాహన కల్పిస్తున్నారు.

ప్రతిపక్షాలు విమర్శలు మానుకోవాలి



నవతెలంగాణ-గజ్వేల్

రైతు రుణమాఫీ 6 గ్యారంటీలపై ప్రతిపక్షాలు విమర్శలు మానుకొని సూచనలు, సలహాలు ఇవ్వాలని గజ్వేల్ మండలం అక్కారంమాజీ ఎంపీటీసీ యాదగిరి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రుణమాఫీ జరిగిందంటే ఇప్పుడు గజ్వేల్ మండలంలో మళ్లీ జరిగిందని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు హామీ ఇచ్చినప్పటికీ ఎవరికి కూడా రుణమాఫీ జరగలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు రుణమాఫీ విజయవంతంగా జరిగిందన్నారు. రైతు రుణమాఫీ రాని రైతుల కోసం మళ్లీ అధికారులు సర్వే చేస్తున్నారంటే ఒకసారి ప్రతిపక్షాలు తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తారని ఇందులో మూడు వరకు అమలు జరిగినట్లు ఆయన తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500లకు గ్యాస్ పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును ప్రజలకు అందిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మిగతా గ్యారెంటీలను అమలు చేస్తారని ఆయన చెప్పారు.

కుక్కను తప్పించపోయి అదుపుతప్పి బోల్తా పడిన కారు

- ముగ్గురు ఉపాధ్యాయులకు గాయాలు



నవతెలంగాణ-కొండపాక

అడ్డం వచ్చిన కుక్కను తప్పించబోయిన కారు అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టడంతో బోల్తా పడి ముగ్గురికి గాయాలైన సంఘటన కుకునూర్ పల్లి శివారులో రాజీవ్ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.సిద్దిపేటకు చెందిన ఉపాధ్యాయులు మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, చైతన్యలు కుకునూర్ పల్లి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.విడినిర్వహణలో భాగంగా శుక్రవారం ఉదయం కారులో ముగ్గురు పాఠశాలకు వెళ్తున్న క్రమంలో కుకునూర్ పల్లి వచ్చే ముందు మలుపు వద్ద కుక్క అడ్డం రావడంతో తప్పించే ప్రయత్నంలో కారు అదుపు తప్పి చెట్టుకు ఢీ కొట్టి రోడ్డుపైకి దూసుక వచ్చి బోల్తా పడింది. దాంతో కారులో ఉన్న వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలు కాగా, మల్లారెడ్డి, చైతన్యలకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది చేరుకుని ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తాము చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలి

- డాక్టర్ భాస్కర్



నవతెలంగాణ-సిద్దిపేట

తాను చదువుకున్న ఏటిగడ్డ కిస్టాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు తనవంతుగా విద్యార్థుల అభివృద్ధి కోసం గ్రంథాలయానికి పుస్తకాలు, కంప్యూటర్ డెస్క్ టేబుల్స్ అందించినట్లు లోహిత్ సాయి హాస్పిటల్ వైద్యులు భాస్కర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో కొంత సేవ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అక్కడ ఉన్న సౌకర్యాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం భాస్కర్ ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీముద్దీన్ పాల్గొన్నారు.

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో గందె భార్గవి దీపక్ దంపతుల ఆర్థిక సహాయంతో గందె జగదీశ్వర్ జ్ఞాపకార్థం పేద వైశ్యకుటుంబనికి చెందిన గౌరిశెట్టి పద్మ కుటుంబం జీవనోపాధి కోసం కుట్టు మిషన్ అందించినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ నేతి వేణుకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పద్మ తనకు తెలిసిన వారి ద్వారా ఎదైనా సహాయం కొరకు అడిగారని, మేము అడగాగనే కుట్టు మిషన్‌ను దాత సహాయంతో అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మెన్ తోడుపునూరి కృష్ణవేణి, అధ్యక్షురాలు మర్యాల వాణి, వీరేశం, అనిత, ప్రసున, తన్విక, అనిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- తహసీల్దార్ వీరేశం ఎంపీడీవో గణేష్ రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీవో గణేష్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వీరేష్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలతో పాటు మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ హాస్టలను త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని నిత్యవసర సరుకులతో పాటు పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు డాక్టర్ సమీనా సుల్తానా ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందా అంటూ నేరుగా విద్యార్థులని అధికారులు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ స్వర్ణలత, వైద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

5 రూపాయల నాణాలతో అమ్మవారి అద్భుత రూపం



నవతెలంగాణ-గజ్వేల్

శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవి అద్భుత రూపాన్ని ఐదు రూపాయల నానాలు(2వేల నానాలు), 10వేలకు పైగా ఉపయోగించి అమ్మ వారి రూపాన్ని రూపొంచి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కలారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని, అందరు సంతోషాలతో ఉండాలని చిత్రాన్ని చిత్రించి పూజలు నిర్వహించి అమ్మ వారిని వేడుకున్నామ్మన్నారు.

బాట లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

- నేడు స్వామి వారి కళ్యాణం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని గణేష్‌పల్లి గ్రామంలో గల బాట లక్ష్మీనరసింహ స్వామి శాంతి కల్యాణ మహోత్సవము నేడు అంత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు రేణిగుంట ఉపేందర్ పంతులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సుప్రబాత సేవ, ఆరాధన, బాలభోగము గోపూజ, మంట పార్చన, స్వామి వారికి పంచామృత అభిషేకము అలంకరణ, భక్తాంజనేయస్వామికి, గరుడాళ్వారుకి అభిషేక అలంకరణములు.అగ్ని ప్రతిష్టాపన (హెూమము) మంటప ఆవాహిత దేవతా హవనము, స్వామివారి మూల మంత్ర సహిత పంచసూక్త, శ్రీ రుద్ర హవనములు.



ఆజ్య పూర్ణాహుతి రాజబోగము. తదుపరి తీర్థ ప్రసాద వితరణ. మంటపార్చన స్వామివారికి సాయం. తిరువారాధణ, శ్రీవిష్ణు నృసింహ్మా సహస్రనామ పారాయణ హెూమములు ఏకాంత సేవ తీర్థ ప్రసాద వితరణ భజన కార్యక్రమాలు నిర్వహించమని తెలిపారు. శనివారం ఉ,,11గం,,లకు స్వామి కల్యాణం వేడుకలు నిర్వహించినున్నట్లు ఆయన తెలిపారు. ఈ కళ్యాణ మహెూత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రేషన్ కార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో వ్యవసాయ అధికారులు గ్రామ గ్రామాన పర్యటిస్తూ రైతులకు సంబంధించిన ఆధార్ కార్డు రేషన్ కార్డులను క్షుణంగా పరిశీలిస్తున్నారు. మూడు విడతలలో రైతు రుణమాఫీ చేయడంతో గ్రామాల్లో కొన్ని సాంకేతిక సమస్యలు ఇతర ఆధార్ కార్డులో రేషన్ కార్డులు తప్పులు ఉండడంతో కొందరి రైతులకు రైతు రుణమాఫీ వర్తించలేదు. మరికొందరికి రెండు లక్షల పైగా రుణం ఉన్న రైతులు ఎంతమంది అనేది కూడా వ్యవసాయ అధికారులు నియోజకవర్గంలో సర్వే చేస్తున్నారు. గజ్వేల్ సబ్ డివిజన్ వ్యవసాయ అధికారి బాబు నాయక్, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు గ్రామాల్లో గ్రామ గ్రామానికి తిరిగి ప్రతి ఇంటికి వెళ్లి రేషన్ కార్డును పరిశీలించి రేషన్ కార్డులో ఎంతమంది ఉన్నారు. ఎంతమందికి రుణమాఫీ జరిగింది. ఎంతమందికి జరగలేదు. జరగగా పోవడానికి కారణాలు ఏమిటి అనే విషయాలను పరిశీలన చేస్తున్నారు.

రుణమాఫీ జరిగిన రైతుల వివరాల సేకరణ

గజ్వేల్ మండలంలో మొత్తం మూడు విడతల్లో 5,350 రైతులకు రుణమాఫీ జరిగింది. కొండపాక మండలంలో 3,390 మంది రైతులకు రుణమాఫీ చేశారు. కుకునూరు పల్లిలో 1400 మంది రైతులకు రుణమాఫీ వర్తించింది. జగదేపూర్ మండలంలో 4,704 మంది రైతులు రుణమాఫీ మోక్షం కలిగింది. మర్కుక మండలంలో 2,485 మంది రైతులకు రుణమాఫీ వర్తించినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ములుగు మండలంలో 2,750 మంది రైతులు రుణమాఫీని తీసుకున్నారు. వర్గల్ మండలంలో 3,688 రైతులు రుణమాఫీకి హారులయ్యారు. మొత్తం నియోజకవర్గంలో 23,767 మంది రైతులకు రైతు రుణమాఫీ జరిగింది.

కాగా, గజ్వేల్ నియోజకవర్గంలో ఏడు మండలాలు 177 గ్రామాలు ఉన్నాయి. ఇందులో భాగంగానే రైతు రుణమాఫీ జాబితాను పట్టుకొని అధికారులు సర్వే చేస్తున్నారు. ప్రతి మండలంలో



100 లోపే రైతు రుణమాఫీ కానీ రైతులు ఉన్నారని అంచనా వేస్తున్నారు. నియోజకవర్గంలో సుమారు మరో మూడు వేల మంది రైతులు రుణమాఫీ కానీ వారు ఉండవచ్చు అని అధికార పార్టీ నాయకులు అంచనాకు వచ్చారు. అందుకోసమే వ్యవసాయ అధికారులు నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి తిరిగి రేషన్ కార్డులు ఆధార్ కార్డు పరిశీలన చేస్తున్నారు. మరో రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో నివేదిక వచ్చే అవకాశం ఉంది. రెండు లక్షల పైగా రుణం తీసుకున్న రైతులు సైతం నియోజకవర్గంలో చాలా వరకే ఉన్నట్లు వ్యవసాయ అధికారులు భావిస్తున్నారు. వీరి లెక్క కూడా త్వరలోనే తేల్చుతామని అంటున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి జోస్యం చెప్పారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత ఏడాది మీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజే డెత్ రోజు అయ్యేలా ఉందని తెలియజేశారు. ఇటీవల శ్రీలంక, బంగ్లాదేశ్‌లో ప్రజలు ఎలా తిరగబడ్డారో అలాగనే తెలంగాణ రాష్ట్రంలో కూడా మీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించే రోజులు వస్తున్నాయని సూచించారు. ఎందుకంటే మీరు ఇచ్చిన హామీలకు మీరే డేట్లు ఫిక్స్ చేసుకొని అమలు చేయడం లేదన్నారు. రైతుల రుణమాఫీ, రైతుభరోసా పై ఆంక్షలు విధించి నందుకు రైతులు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నిరుద్యోగులకు ఏడాది కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వనందుకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ పెంచి ఇస్తా అని ఇవ్వనందుకు, అంబేద్కర్ అభయహస్తం క్రింద రూ.12 లక్షలు ఇవ్వనందుకు, విద్యార్థిని, విద్యార్థులకు పది, డిగ్రీ పాస్ అయితే నగదు, స్కూటీలు ఇవ్వనందుకు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కళ్యాణ లక్ష్మి పథకం క్రింద లక్షతోపాటు తులం బంగారం ఇస్తామని మోసం చేసిందన్నారు. అన్ని రకాల ప్రజలు ప్రభుత్వాన్ని దించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

వార్డుల్లో కమిషనర్ విస్తృత పర్యటన

- సీజనన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో పారిశుద్ధ్యంపై పరి శీలనకు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య గత వారం రోజులుగా అన్ని వార్డుల్లో ఉదయమే చెత్త సేకరణ, మురికి కాలువ పారిశుద్ధం పనితీరును సిబ్బందితో వెళ్లి పరిశీలన చేస్తున్నారు. వర్షాకాలం అయినందున మున్సిపల్ పరిధిలోని వార్డులో పారిశుధ్యం లోపిస్తే విష జ్వరాలు, డెంగ్యూ తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కమిషనర్ ముందస్తు చర్యలకు విస్తృత పర్యటనలు చేస్తూ మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇస్తూ అక్కడే ఉండి పనులను చేయిస్తున్నారు. ప్రతి వార్డులో రోజు తిరుగుతూ వార్డులో ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకుని మున్సిపల్ సిబ్బందికి అప్రమత్తం చేసి చెత్తాచెదారాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకుం టున్నారు. పైప్ లీకేజీలు అయితే మట్టి నీళ్ల ఇతరుల నీళ్ల కలుషితమై తాగునీరులో కలుస్తాయని పలు జాగ్రత్తలు ముందే తీసుకోవాలని వాటర్ లైన్మెన్‌లకు సూచనలు ఇస్తున్నారు. స్వచ్ఛ ఆటో పనితీరును, చెత్త సేకరణ వెళ్లినప్పుడు బస్తీలో ఉన్న ప్రజలు కూడా సహకరించాలని, ప్రజలకు కమిషనర్ అవగాహన కల్పిస్తున్నారు. మురికి కాల్వలో మురికి నీరు చెత్త ఎక్కడ నిలవకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి జవాన్లకు ఎప్పటి కప్పుడు సూచనలు సలహాలు ఇస్తున్నారు. మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళితో కమిషనర్ గోల్కొండ నరసయ్యతో పాటు వైస్ చైర్మెన్ జకీర్, ఆయా వార్డుల కౌన్సిల్ సభ్యులు సైతం వార్డులో పారిశు ద్యంపై దృష్టి పెడుతున్నారు. శుక్రవారం డే డ్రై కార్యక్రమంలో పాల్గొనే విజయవంతం చేస్తున్నారు. వర్షాకాలం అయినందున కూలి పోయే ఇండ్లలో నివాసం





ఉండవద్దని ఇంటి యజమానులకు సూచిస్తు న్నారు. నిత్యం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చర్యలు తీసుకుంటున్నారు.

వర్షాలకు...

ఇటీవల మున్సిపల్ పరిధిలోని కోట మైసమ్మ రోడ్‌లో రోడ్డు విస్తరణలో సగం ఇల్లు కోల్పోయిన నారాయణ అందులోనే జీవిస్తున్న తరుణంలో తక్షణ చర్యలు తీసుకున్నారు. భారీ వర్షంలో సైతం మున్సిపల్ సిబ్బందిని అక్కడ నుంచి నారాయణకు అన్ని వసతులు కల్పించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మొక్కల పంపిణీలో అన్ని వార్డులో వాహనాలు ద్వారా మొక్కల పంపిణీ ఎలా జరిగిందని పరిశీలన చేశారు. మొక్కలు తీసుకున్న ఇంటి యజమానులు వాటిని రక్షించ బాధ్యత తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఆ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగింది.

శునకాల విషయంలో చర్యలు

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న శునకాల విషయంలో కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని టీకాలు వేయిస్తున్నారు. మున్సిపల్ చైర్మెన్‌తో పాటు కౌన్సిల్ సభ్యులను ఇందులో భాగస్వామ్యం చేశారు. శునకాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులతో పాటు పెద్దలు, పిల్లలపై కుక్కలు దాడులు చేస్తున్నాయి. కుక్కల నుంచి ప్రజలను రక్షించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు.

టెన్నికాయిట్ రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపిక



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సబ్ జూనియర్ అండర్ 14 బాలబాలికల జిల్లాస్థాయి ఎంపికలను నిర్వహించినట్లు అధ్యక్షులు కాటం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి క్యాతం రాజ్ కుమార్‌లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి హాజరై క్రీడలు ప్రారంభించారని తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.


ఎంపికైన క్రీడాకారుల వివరాలు

బాలికల విభాగంలో తన్విక (బెజ్జంకి), లక్ష్మీ వైష్ణవి (సిద్దిపేట), నివేదిత (బెజ్జంకి), అర్చన (సిద్దిపేట),కీర్తి (కుకునూరు పల్లి), బాలుర విభాగంలో దినేష్ (సిద్దిపేట), చందు (సిద్దిపేట), చరణ్ (సిద్దిపేట), రక్షిత్ ప్రభ (హుస్నాబాద్), శ్రీనాథ్(హుస్నాబాద్). ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ కోచ్ తుమ్మల కనకయ్య, వెయిట్ లిఫ్టింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమోహన్ గౌడ్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, సీనియర్ క్రీడాకారులు మహేష్, ఆకాష్, ప్రకాష్, ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల విద్యార్థినుల ఎంపిక....

సెప్టెంబర్ 2వ ,3వ, 4వ తేదీల్లో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు, ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థినిలు టీ.లక్ష్మీ వైష్ణవి , జే.అర్చనలు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు కే. విజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు, సిద్దిపేట జిల్లాకు పేరు తేవాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎం. గీతాదేవి, జీ తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, శ్రీదేవి ,రాజకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజ్ మోహన్ గౌడ్, జ్యోత్స్న , బాలవాని తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికలో రైతు కుటుంబ నిర్ధారణ



నవతెలంగాణ-మిరుదొడ్డి

రైతు కుటుంబ నిర్ధారణ కార్యక్రమం కొనసాగుతుందని , రైతులు నిర్ధారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని వ్యవసాయ అధికారి మల్లేశం సూచించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రూ.2 లక్షల లోపు రైతులకు రుణాలు ఇప్పటికే మూడు విడతల్లో మాఫీ కావడం జరిగిందన్నారు. అనివార్య కారణాల ద్వారా కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆ కుటుంబాల నిర్ధారణ ప్రతి గ్రామంలో చేస్తున్నామని వెల్లడించారు. రైతు కుటుంబ నిర్ధారణ అనంతరం రెండు లక్షల లోపు రుణమాఫీ అర్హులైన రైతులకు రుణమాఫీ ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు. రెండు లక్షల పైన రుణాలు తీసుకున్న రైతులకు ప్రభుత్వ నుంచి ఎలాంటి గైడ్లెన్స్ రాలేవని తెలిపారు. ప్రభుత్వం నుంచి సమాచారం అందిన వెంటనే రైతులకు తెలియజేస్తామని వెల్లడించారు.

తిమ్మాయిపల్లి మహంకాళి దేవాలయంలో కుంకుమార్చనలు



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలోని మహంకాళి దేవాలయంలో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా గ్రామంలోని మహిళలందరి సమక్షంలో వరలక్ష్మీ వ్రతం, సామూహిక కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుచుతూ కుంకుమ అర్చన, వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్నారు. రెడ్డి సంఘం అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు చల్లారం రాజశేఖర్ రెడ్డి, చల్లారం దామోదర్ రెడ్డిలు మాట్లాడుతూ ఈ ఏడాదిలోనే 8 నెలలో దాతల సహకారంతో మహంకాళి అమ్మ గుడి నిర్మించుకున్నామన్నారు.అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అమ్మవారి దయతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో, ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పురోహితుడు బ్రహ్మాచారి, గ్రామ మహిళలు, చిన్నారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో హెల్త్ క్యాంపులతో సీజనల్ వ్యాధులను అరికట్టాలి

- సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులను అరికట్టాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి శంకర్నన్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సీజనల్ వ్యాధులతోటి గ్రామాలలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో కుటుంబాలకు కుటుంబాలే అనారోగ్య బారిన పడి అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి రక్త నమూనా పరీక్షలు చేసి సరిపడ మందులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, రాంసాగర్ మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, అత్తిని శారద, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య



నవతెలంగాణ-చేర్యాల

ఎలాంటి షరతులు లేకుండా రైతంగానికి రూ.2లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో భూమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు లక్షల రుణమాఫీని అమలు చేయడం సంతోషకరమైనప్పటికీ, కొన్ని షరతులు విధించి డేట్ లైన్, రేషన్ కార్డు లింకులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. రైతులు తీసుకున్న రుణాలు, మొండి బకాయిలు, ప్రస్తుత బకాయిలకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీని అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రైతులను ఏకం చేసి ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం జనగామ జిల్లా నాయకులు బుట్టెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల నాయకులు ఎగుర్ల ఎల్లయ్య, మల్లేశం, రాములు, శ్రీధర్, శంకరయ్య పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుపై అవగాహన



నవతెలంగాణ-అక్కన్నపేట

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని మండల సభ్యత్వ నమోదు ఇంచార్జ్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం అక్కన్నపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామంలో సభ్యత్వాలు చేయాలని అన్నారు. 8800002024 అనే నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వడం వల్ల ఒక లింకు వస్తుందని, ఆ లింక్ ద్వారా మీ డీటెయిల్స్ ఎంటర్ చేసి సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 5 నుంచి 25 వరకు కొనసాగుతుందని తెలియజేశారు. కాబట్టి ప్రతి ఒక్క బూతులో ఈ నమోదు కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, మడక రవికుమార్, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బానోత్ రవీందర్ నాయక్, మండల కార్యదర్శులు బసిరెడ్డి రాకేష్ రెడ్డి, కాశబోయిన సుమన్, మండల కోశాధికారి చింతల లింగారెడ్డి, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు లావుడియా రైనా నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మిట్టపల్లి కుమార్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వరచారి, తదితరులు పాల్గొన్నారు

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వాసవీ మాతకు లక్ష పుష్పార్చన



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ సీతారామ ఉమా మహేశ్వర ఆలయంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపూజ, అమ్మవారికి లక్ష పుష్పార్చన, సామూహిక వాసవి పారాయణం, నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అంద జేశారు. మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, కౌన్సిలర్ ఉప్పల మెట్ట య్య, సిద్ది బిక్షపతి, నంగునూరి సత్యనారాయణ, జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం వాసవి



కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళా మణుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాల అనిత, ఆర్యవైశ్య నాయకులు అత్తెల్లి లక్ష్మయ్య, ఆర్యవైశ్య నాయకులు, మహిళలు, చిన్నారులు, పాల్గొన్నారు.

ఉద్యోగానికి విరమణ, కానీ ప్రజాసేవకు కాదు

- డీఈఓ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అయినప్పటికీ ఉద్యోగానికే విరమణ కానీ ప్రజాసేవ చేయడానికి విరమణ ఉండదని ఎల్లప్పుడూ సేవ కార్యక్రమాలు చేయవచ్చని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోలు మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు పి. శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ పదవీ విరమణ అభినందన సభను ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎనలేనిదని ప్రభుత్వ ఉద్యోగుల్లో అందరికంటే ఉపాధ్యాయ వృత్తికే ప్రత్యేక గౌరవం ఉంటుందన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో కత్తిపోటు తప్పిన కలంపోటు తప్పదన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు జన్మనిస్తే విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ వినయం జీవితంలో ఉన్నతంగా బతికే స్థాయి విలువలు అన్నీ కూడా ఉపాధ్యాయుల నేర్పిస్తారు. అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో పి. శ్రీనివాస్ రెడ్డి ఎంతో అన్యోన్యతగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో స్నేహశీలిగా ఉంటూ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారు. ఉద్యోగులకు బదిలీలు, పదవి విరమణలు తప్పనిసరిగా ఉంటాయని వారి శేషా జీవితాన్ని సమాజ నిర్మాణం కోసం సమయానికి వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన సేవలను గత సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను కలిసిన నిరుద్యోగ ఉద్యమ కళాకారులు



నవతెలంగాణ-కొమురవెల్లి

తెలంగాణ నిరుద్యోగ ఉద్యమ కళాకారులు శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను హైదరాబాదులో కలిశారు. తెలంగాణ ఉద్యమ కళాకారులకు సారథిలో ఉద్యోగా అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని నిరుద్యోగుల కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు. అనువోజు వెంకన్న, సిద్దిపేట జిల్లా కన్వీనర్ పిన్నింటి దాసు ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్నకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాల అవకాశాలు కల్పించాలని తమ పక్షాన ఇటీవల శాసన మండలిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడారని గుర్తు చేశారు. త్వరలోనే నిరుద్యోగ కళాకారులకు మంచి రోజులు వస్తాయని ఎవరు అధైర్యపడవద్దని కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు కొండ్ర కుమార్, హైమత్ , లత, బాబు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వద్దు ..సత్వర సేవల్ని అందించాలి



నవతెలంగాణ-దుబ్బాక

రోగులకు అందించే సేవల్లో నిర్లక్ష్యం వహించద్దని.. సత్వరమే స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిద్దిపేట జిల్లా హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ సాయికిరణ్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిని సాధారణ తనిఖీలో భాగంగా శుక్రవారం ఆయన సందర్శించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్‌తో కలిసి ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి కావలసిన పరికరాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆరా తీశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆయన వెంట వైద్య బృందం, సిబ్బంది ఉన్నారు.

నిజాలను నిర్భయంగా చెప్పడంలో నవతెలంగాణ ముందంజ

- పాతూరి వెంకటస్వామి గౌడ్ దుబ్బాక నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ప్రజా సమస్యలను వెలికి తీసి రాయడంలో నవతెలంగాణ ముందు ఉంటుంది.అధికారులు కదిలికలు, అవినీతి, అక్రమాలపై నిత్యం నవతెలంగాణ నిఘా పెడుతుంది. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తూ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు నిరంతరం వాస్తవాలను వెలికి తీసేం దుకు కృషి చేస్తుంది. ప్రజల మన్ననలు పొందిన ఈ పత్రిక 9వ వార్షికోత్సవం పూర్తి చేసుకొని 10 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా యాజమాన్యం, జర్నలిస్టులు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు

జేపీ తండా గ్రామానికి రేషన్ షాపు కేటాయించాలి



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం జేపీ తండా గ్రామ పంచాయతీ ప్రజల సౌకర్యార్థం రేషన్ షాపు కేటాయించాలని తాజా, మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారంహైదరాబాద్ ఎర్రమంజిల్ సివిల్ సప్లైస్ కమిషనర్ కార్యాలయంలో కకమిషనర్ డీఎస్. చౌహాన్‌కు వినతి పత్రం అందజేశారు. జేపీ తండా గ్రామపంచాయతీకి రేషన్ డీలర్ షాప్ మంజూరు చేసి నియామకం చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామంలో రేషన్ షాపు లేక రేషన్ కార్డుదారులందరూ చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. దాదాపు 6 కిలోమీటర్ల దూరం వెళ్లి బియ్యం తీసుకుంటున్నారని తెలిపారు. గ్రామానికి రేషన్ షాపు మంజూరు చేయాలని కోరారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాల పట్టివేత

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వింజపల్లి గ్రామ సమీపంలోని వాగులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనాలను శుక్రవారం ఎస్ఐ అభిలాష్ నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే బస్వాపూర్ గ్రామంలోని మోయతుమ్మెదవాగు సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చెస్తే చట్టరీత్య తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుల్ బాబు, తదితరులు ఉన్నారు.

పర్యావరణం పై ఉపన్యాస పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం సేవ్ ఎర్త్ సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన,ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పర్యావరణం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ ప్రియదర్శిని, సిబ్బంది మమత, ఆహార యోగ ఫౌండర్ సునీత రెడ్డి, యాదగిరి, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-బెజ్జంకి

డీటీఎఫ్ నూతన మండల కార్యవర్గ ఎన్నికల జిల్లా ఆడిట్ కన్వీనర్ బోనాల రాజేందర్ పర్యవేక్షణలో నిర్వహించినట్టు రాష్ట్ర కౌన్సిలర్ బీవీ ప్రవీన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన డీటీఎఫ్ మండలాధ్యక్షుడిగా పుల్లూరీ ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా ఐలేని రవీందర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలిగా వెంకట లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా తప్పెట ఓదయ్య, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రవీన్ తెలిపారు.

గజ్వేల్‌లో డ్రై డే నిర్వహించిన అధికారులు



నవతెలంగాణ-గజ్వేల్

శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించినట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థల్లో పారిశుద్ధ పనులు బుషెస్ క్లీనింగ్ చేసినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా పట్టణంలో రోడ్లను డ్రైనేజీలను క్లీన్ చేయించినట్లు అని చెప్పారు. నీటి నిల్వ ఉన్న పరిశీలించి వాటిని తొలగించి విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటర్ ఇన్స్పెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడు తున్నారని దుబ్బాక పట్టణంతోపాటు మండలంలోని పలు ప్రయివేట్ పాఠశాలల్లో క్రీడా స్థలాలు లేవని, వెంటనే జిల్లా ఉన్నతాధికారులు ప్రైవేట్ పాఠశాలలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి దుబ్బాక మండల నాయకులు కీసర స్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందికి తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టి నిబంధనలు పాటించకుండా నడుపుతున్న ప్రయివేటు విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు అమోస్ ఉన్నారు.

స్థానిక పోరు పై యువత ఆసక్తి



- కాంగ్రెస్ యువ సీనియర్ నాయకులు చింతకింది రాజు
- సర్పంచ్‌గా పోటీ చేసేందుకు యువకులు ఆసక్తి

నవతెలంగాణ -ములుగు

స్థానిక సంస్థల ఎన్నికల బరిలో దిగేందుకు యువత ఆసక్తి చూపుతున్నారు. పోటీ కోసం యువ నాయకత్వం రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఒకవైపు ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి యువ నాయకులు చొరవ చూపుతు న్నారు. యువత డబ్బు, మందు ప్రలోభలకు లొంగకుండా స్థానిక సత్తా చాటాలి. గ్రామంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీకి కష్టప ̋డిన వారికి పెద్దలు గుర్తించి టికెట్లు కేటాయించాలని చింతకింది రాజు అన్నారు.

గొంతు కోసుకొని వ్యక్తి ఆత్మహత్యయత్నం



నవతెలంగాణ-కొండపాక

కత్తితో గొంతు కోసుకొని ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడకండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. కుకునూరుపల్లి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎరుకల రాజయ్య100 నంబర్‌కు ఫోన్ చేసి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్టు తెలిపారు. కుకునూరుపల్లి పోలీస్‌లు అక్కడికి వెళ్లేసరికి కత్తితో గొంతులో పొడుచుకొని రక్తపు మడుగులో పడి ఉన్నాడు. పోలీసులు ఆయనను 108 అంబులెన్స్ సహాయంతో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్య ప్రయత్నంకు గల కారణాలను తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కుక్కునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు

- నిధులు దుర్వినియోగం కాకూడదు
- కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి
- వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

తెలంగాణ భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డులో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను టెండర్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలని సిద్దిపేట జిల్లా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజున జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ. 25 లక్షల మందికి పైగా భవన, ఇతర నిర్మాణ కార్మికులు 54 వృత్తుల్లో పనులు చేస్తున్నారు. వీరంతా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన అట్టడుగు వర్గాలకు చెందిన పేదలు. రాష్ట్రంలో 2007లో వెల్ఫేర్ బోర్డును ప్రకటించి 2009 నుంచి భవన నిర్మాణ కార్మికులకు 11 రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.6.3లక్షలు, సహజ మరణం చెందిన కార్మికులకు రూ.1.3లక్షలు, వివాహ, ప్రసూతి కానుకగా రూ.30వేలు చొప్పున, గాయాలపాలైన సందర్భంలో నష్టపరిహారాలు అందజే స్తున్నారు. రాష్ట్రంలో వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసిన నాటి పథకాలే నేటికీ కొనసాగుతున్నాయి. వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మిక సంక్షేమం కోసం ఖర్చు పెట్టకుండా, నిబంధనలకు విరుద్ధంగా దారి మళ్లించి వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించకుండా ఇష్టారాజ్యంగా దుబారా చేసిందన్నారు. ప్రస్తుతం ఇస్తున్న సంక్షేమ పథకాలు కూడా కార్మికులకు అందకుండా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చి బాధ్యత నుంచి తప్పుకోవాలని చూస్తున్నది. రాష్ట్రంలో 25 లక్షల మందిలో 15.9 లక్షల మందిని రెన్యువల్ చేసి మిగతా 10 లక్షల మందికి సంక్షేమ పథకాలు వర్తించకుండా చేస్తున్నది. ఇలాంటి కొత్త ప్రతిపాదనలు తీసుకువచ్చే ముందు కార్మిక సంఘాల నాయకులతో, మేధావులతో అనుభవం కలిగిన నిపుణులతో చర్చించి మాత్రమే అమల్లోకి తీసుకురావాలి అన్నారు.1996 చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు ద్వారానే నిధులను కార్మికులకు అందించాలని కోరుతున్నాం. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేష్, అంతయ్య, బాబు, రామచంద్రం, రాము లు, నారాయణ, రాజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు గరీమా అగర్వాల్ మాట్లాడుతూ వర్షాకాలంలో పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, వివిధ సంక్షేమ వసతి గృహాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకుంటున్న చర్యలను పర్యవేక్షించే ందుకు 3 మెంబర్స్ అనగా తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో,మున్సిపల్ కమిషనర్, మెడికల్ ఆఫీసర్లతో వేసిన కమిటీలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేయడం జరిగింది. తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు ప్రతి రెసిడెన్షియల్ స్కూల్, స్కూళ్లలోని ఆవరణలో ఎలాంటి పిచ్చి మొక్కలు గడ్డి ఉండకుండా తీసివేయవ లసిందిగా, ఇంకుడు గుంతలు నిర్మించేలా చూడాలి అన్నారు. రెసిడెన్షియల్ వివిధ సంక్షేమ హాస్టల్లోని కిచెన్ పరిశీలించి అందులోనే వివిధ రకాల కూరగాయలు, పళ్ళు, బియ్యం, పప్పు దినుసులు వాటి యొక్క నాణ్యతను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలను పాటించాల్సిందిగా సూచించారు. అదేవిధంగా మెడికల్ ఆఫీసర్లు స్కూల్లను సందర్శించి డ్రైడే నిర్వహించి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వైరల్ ఫీవర్‌లు, డెంగ్యూ మలేరియా లాంటివి రాకుండా నివారించాలని, అవసరమైతే మెడికల్ క్యాంపు నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో డీఆర్డీఓ, డీపీఓ, డీ ఎస్సీసీఓ, డీబీసీఓ, ఆర్సీఓలు, జిల్లాలోని అందరూ తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొనడం జరిగింది.

రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి

- గణేష్ మండపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి
- సిద్దిపేట సీపీ.డాక్టర్ బి.అనురాధ



నవతెలంగాణ- సిద్దిపేట అర్బన్

రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట సీపీ డాక్టర్ బి.అనురాధ అన్నారు. శుక్రవారం సీపీఆఫీసులో పెండింగ్ ఉన్న కేసులపై సీపీ సమీక్ష సమావేశం నిర్వహించి, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల్లో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం ఎన్ఫోర్స్మెంట్ వర్క్, వాహనాల తనిఖీ నిర్వహించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని, బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా సైనింగ్ బోర్డ్స్, స్టెడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా గణేష్ మండపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, పీస్ కమిటీ మీటింగులు ఏర్పాటు చేయాలని, వినాయక మండపాల ఆర్గనైజర్లతో సంబంధిత ఎస్ఐలు సమావేశాలు నిర్వహించాలని అన్నారు. గంజాయి కేసుల్లో ఉన్న నిందితులపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయాలని సూచించారు. డ్రగ్, ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, సామాజిక రుక్మతల గురించి కాలేజీల్లో స్కూల్లల్లో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలని, విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిద్దిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవీందర్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

- మండల విద్యాశాఖ అధికారి నర్సమ్మ




నవతెలంగాణ- రాయపోల్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తే జీవితంలో అనతి కాలంలోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని మండల విద్యాశాఖ అధికారి బండి నర్సమ్మ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే వారి జీవితంలో నాయకత్వ లక్షణాలతో పాటు అనతికాలంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఆస్కారం ఉంటుందన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు మొదటి రోజు ఖో- ఖో క్రీడా పోటీలు, నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో అండర్-14 బాలికల విభాగంలో ప్రథమ స్థానం తెలంగాణ ఆదర్శ పాఠశాల దౌల్తాబాద్, ద్వితీయ స్థానం సెయింట్ అనూస్ పాఠశాల ముబారస్ పూర్, అండర్ -14 బాలుర విభాగంలో ప్రథమ స్థానం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాల దౌల్తాబాద్, ద్వితీయ స్థానం తెలంగాణ ఆదర్శ పాఠశాల దౌల్తాబాద్. అండర్- 17 బాలికల విభాగంలో ప్రథమ స్థానం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాల శేరిపల్లి, ద్వితీయ స్థానం తెలంగాణ ఆదర్శ పాఠశాల దౌల్తాబాద్. అలాగే అండర్ - 17 బాలుర విభాగంలో ప్రథమ స్థానం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాల దౌల్తాబాద్, ద్వితీయ స్థానం తెలంగాణ ఆదర్శ పాఠశాల దౌలతాబాద్ నిలిచాయి. శనివారం వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించబడతాయి. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న, వ్యాయామ ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ పాఠశాలకు సహకారం అందించిన డాక్టర్

- ఎంత ఎదిగిన ఉన్న ఊరును కన్న తల్లిని మరువకూడదు.
- లోహిత్ సాయి డాక్టర్ ఏ. భాస్కర్.



నవతెలంగాణ-తొగుట

విద్యార్థులు మరింత ఉన్నత విద్యను అభ్యసించాలని లోహిత్ సాయి డాక్టర్ ఏ. భాస్కర్ అన్నారు. గతంలో మల్లన్న సాగర్ ముంపు గ్రామం వేముల ఘట్ ఉన్నత పాఠశాలలో విద్యాను ఆభ్యసించారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల గ్రామం ముంపులో ఉండటం విషయం తెలిసిందే. తాను విద్యను అభ్యసించిన పాఠశాలకు సహకరించాలనే ఉద్దేశంతో జడ్పిహెచ్ఎస్ ఆర్అండ్ఆర్ కాలనీ పాఠశాలను శుక్రవారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగిన ఉన్న ఊరు ను కన్నతల్లిని మరవకూడదని గుర్తు చేశారు. పూర్వ పాఠశాల ఏదైనా సహకారం అందించాలనే ఆశయంతో విద్యార్థులు మరింత ఉన్నత విద్యను అభ్యసించడానికి గ్రంథాలయ పాఠ్యపుస్తకాలు, కంప్యూటర్, డెస్క్ టేబుల్స్ బహుకరించామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తు లో రేపటి సమాజానికి సేవ చేస్తూ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీముద్దీన్, ఉపాధ్యాయ బృందం డాక్టర్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు చిన్నపాటి సత్కారం చేసారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొనాలి



నవతెలంగాణ- రాయపోల్

రాయపోల్ మండలంలో అధికంగా పార్టీ సభ్యత్వ నమోదు చేయాలని జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ బిక్షపతి, రాయపోల్ మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో రైతులకు, పేద మధ్యతరగతి వర్గాల వారికి పలు రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సభ్యత్వం నమోదు చేయాలన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మాదాస్ వెంకట్ గౌడ్, మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్ మంకిడి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, మండల ఉపాధ్యక్షులు నరేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు నామసాని స్వామి, బీజేవైఎం అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు స్వామి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు నర్సింలు, ఓబీసీ మండల ఉపాధ్యక్షులు ఎక్కాల మల్లేశం, బీజేవైఎం ఉపాధ్యక్షులు వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


పతి అక్షరం ప్రజల కోసమే



నవతెలంగాణ- గజ్వేల్

దశాబ్దాలుగా ప్రతి అక్షరం ప్రజల పక్షాన ఉంటుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ నేత దుర్గాప్రసాద్ అన్నారు. మున్సిపల్ పరిధిలో 16వ వార్డులో అభివృద్ధి, సమస్యలను ఎప్పటి కప్పుడు మున్సిపల్ చైర్మెన్, కమిషనర్, కౌన్సిలర్ దృష్టికి తీసుకొచ్చిందన్నారు. నవతెలంగాణ గజ్వేల్ ప్రాంతంలో పత్రికకు మంచి ఆదరణ ఉందని ఆయన అన్నారు. స్థానిక సమస్యలపై తక్షణమే స్పందిస్తూ వెలుగులోకి తెస్తున్నారని పేర్కొన్నారు. మీడియా రంగంలో నవతెలంగాణకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన అంశాలను జోడిస్తూ పత్రిక ద్వారా రోజు ఉదయమే అందిస్తున్నారు. మునుముందు పత్రిక మరింత ప్రజా ఆదరణ పొందాలని ఆశిస్తున్నాను.


ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-నంగునూరు

మండల కేం ద్రమైన నంగు నూరులో శుక్రవారం హనుమాన్ ఆలయ పునర్ని ర్మాణం కోసం భూమి పూజ చేశారు. హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. త్వరగా పనులు చేపట్టి వినియోగంలోకి తేవాలని సూచించారు. వివిధ పార్టీల నాయ కులు, గ్రామస్తులు, హనుమాన్ భక్త బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సిద్దిపేట

శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా సంతోషిమాత అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు, అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూర్వ పాలక మండలి సభ్యులు, కార్యనిర్వహణ అధికారి, శ్రీ సంతోషి మాత సేవా సమితి సభ్యులు, సంతోషిమాత మాతృ మండలి సభ్యులు, సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే నవతెలంగాణ


- గజ్వేల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్.



నవతెలంగాణ-గజ్వేల్

పత్రిక రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తుపెట్టుకున్న నవతెలంగాణ దినపత్రిక తొమ్మిదేళ్లుగా ప్రజల జీవన ప్రమాణాలను పరిశీలించి మంచి కథనాలు అందిస్తుంది. నవతెలంగాణ దినపత్రిక బడుగు బలహీన అట్టడుగు వర్గాల గొంతుకగా గత కొన్నేళ్లుగా అనేక ప్రజా సమస్యలను తెలుగులో రానున్న కాలంలో పత్రిక మరింత అభివృద్ధి చెంది ప్రజల పక్షాన నిలవాలని అభిప్రాయపడ్డారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన పత్రిక యజమాన్యానికి, పాఠకులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. నిబద్ధతతో పత్రిక ప్రజల పక్షాన నిలుస్తుందని అన్నారు. గతంలో పాఠకుల, ప్రజల మన్నలు అందుకున్న ప్రజాశక్తి స్థాయిలో నవతెలంగాణ పత్రికగా ముందుకు వెళుతుంది. కొన్ని విలువలకు కట్టుబడి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి పరిష్కారం కు బాటలు వేస్తుంది. నవతెలంగాణ దినపత్రిక మరింత విస్తరించి అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను.

జనం గుండె సప్పుడే 'నవతెలంగాణ'



నవతెలంగాణ -గజ్వేల్

జనం గుండె సప్పుడు నవతెలంగాణ దినపత్రిక అని గజ్వేల్ మండలం బీఆర్ఎస్ పార్టీ, నేత మాజీ సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గజ్వేల్ మండలంలో ఏ మూలకు ఏ సమస్య ఉన్నా ముందుగా నవతెలంగాణ దినపత్రికల్లో ప్రచురణ అవుతున్నది. ప్రజా ఆదరణ పొందుతుంది. అధికారులు సైతం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తున్నారు అంటే నవతెలంగాణ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుందని చెప్పాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడుతుంది. మునుముందు మరింత ఆదరణ పొందాలని ఆశిస్తున్నాను.


ప్రేదల పత్రిక నవతెలంగాణ



నవతెలంగాణ-గజ్వేల్

గత తొమ్మిదేళ్లుగా పేదల పత్రికగా నవతెలంగాణ ముద్రపడ్డదని గజ్వేల్ మండలం బీజేపీ ఉపాధ్యక్షులు బారు అరవింద్ అన్నారు. నవతె లంగాణతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మంచి గుర్తింపు పొందిన పత్రికగా ముందుకు వెళుతుందన్నారు. క్షణాల్లో ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టి ముందు పెడుతుందన్నారు. వాటిని పరిష్కరించే వరకు నవతెలంగాణ తన కర్తవ్యంతో ముందుకు వెళుతుందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా సామాజిక అంశాలతో మంచి కథనాలు అందిస్తుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేలా కృషి చేస్తుందన్నారు. కొన్ని విలువలతో కూడిన పత్రికగా ముందుకు వెళుతుందన్నారు. నవతెలంగాణ దినపత్రిక అభివృద్ధిలో పాత్రికేయులు తమ పాత్రను పరిపుష్టిగా పోషిస్తున్నారన్నారు. దినపత్రిక మునుముందు మరింత ఎదగాలని ఆకాంక్షించారు.

ప్రజా గొంతుక 'నవతెలంగాణ'



నవతెలంగాణ- గజ్వేల్

ప్రజా గొంతుకగా తొమ్మిదేళ్లుగా నవతెలంగాణ దినపత్రిక పనిచేస్తుందని సాయి జీడీఆర్ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ సోమేశ్వర్ రెడ్డి అన్నారు. గజ్వేల్ ప్రాంతంలో ఉన్న విద్యాసంస్థల విషయంలో ముఖ్యంగా పరీక్షల ముందు పరీక్షల తర్వాత మంచి సూచనలు, సలహాలతో విద్యాసంస్థలపై నవతెలంగాణ ప్రత్యేక కథనాలు అందిస్తుంది. పాఠశాల యజమాన్యంకు కొన్ని సూచనలు, సలహాలు ఇస్తూ ముందుకు సాగిస్తుంది. గతంలో ప్రజాశక్తిగా కూడా ఈ ప్రాంతంలో ప్రజా సమస్యలు, విద్యా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వపరంగా పరిష్కారం దిశగా కృషి నవతెలంగాణ చేసిందని ఆయన అన్నారు. నవతెలంగాణ సిబ్బంది రెక్కలపై ఆధారపడి ఈ పత్రిక రోజురోజుకు ప్రజా ఆదరణ పొందుతుందన్నారు.

బీజేపీ పటిష్టతకు సభ్యత్వ నమోదు అత్యంత కీలకం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు సత్తా చాటాలి
- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సభ్యత్వ నమోదు పరిశీలకులు ఎల్లు రాంరెడ్డి



నవతెలంగాణ-వర్గల్

దేశంలో బీజేపీ బలోపేతానికి సభ్యత్వ నమోదు అత్యంత కీలకమని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సభ్యత్వ నమోదు పరిశీలకులు ఎల్లు రాంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్‌లో మండల పార్టీ అధ్యక్షులు టేకులపల్లి బాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా అధికార ప్రతినిధి నందన్ గౌడ్, సభ్యత్వ నమోదు కన్వీనర్ తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయవాదాన్ని సిద్ధాంతంగా, దేశ రక్షణ లక్ష్యంగా భావించి ముందడుగు వేస్తున్న బీజేపీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్న సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. దేశ, రాష్ట్ర భవిష్యత్తు బీజేపీపైనే ఆధారపడి ఉందని అన్నారు. బీజేపీ శ్రేణులు సంఘటితంగా ముందుకు సాగుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చట్టాలని ఆకాంక్షించారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు బీజేపీలో చక్కటి భవిష్యత్తు ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సభ్యత్వ నమోదులో వర్గల్ మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు పార్టీ బలోపేతం కోసం 8800002024 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీరాం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేష్ గౌడ్, సభ్యత్వ నమోదు కో కన్వీనర్ దిండి నాగరాజు, బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ మధు గౌడ్, నేతలు పాల్గొన్నారు.